ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సంచిక

REGD. NO. 40 A | విడిప్రతి 0-2-0 | 1-11-56 గురువారం

# జమీన్ రైతు

సంపుటి 28 ❖ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❖ సంచిక 44

## ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి



శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ అవతరణ శుభసమయంలో

★ ★ ★ ★

—— వి. యస్. ఫిలిమ్సువారి ——

# భక్త రామదాసు

చిత్రంలో తెలుగు తెరమీద తొలిగా పరిచయం కానున్న

శాసనసభ్యులు — మాజీ ఆంధ్ర శాసనసభ ఉపసభాపతి





శ్రీ శీర్ల బ్రహ్మయ్య. — శ్రీ వసల సూర్యచంద్రరావు.

* * * *

—— తారాగణం ——

## నాగయ్య - కన్నాంబ

లింగమూర్తి - సూర్యకుమారి - ఏ. వి. సుబ్బారావు - గౌరీనాధశాస్త్రి - సి. యస్. ఆర్ - రామన్నపంతులు - చదలవాడ - పేకేటి - రమణా రెడ్డి - రామశర్మ - డాక్టర్ శివరామకృష్ణయ్య - బుష్యేంద్రమణి - జయలక్ష్మి - సీత - దేశిరాజు రామారావు - నాగభూషణం - టి. ఏ. రామారావు - కుసుమ - రత్నపాప - మాస్టర్ నాగరాజ్ - సురేష్ కుమార్.

★ ★ ★ ★

యావదాంధ్రులకు తమ హృదయపూర్వక శుభకాంక్ష లందిస్తున్నారు

వి. యస్. ఫిలిమ్సు, 3/4, ఎల్డామ్సురోడ్డు - మద్రాసు 18.

సీడెడ్ డిస్ట్రిబ్యూటర్లు : వసంతా అండ్ మహాల్మా పిక్చర్సు, గుంటకల్.


# ఆంధ్రప్రదేశ్ అవతరణ పరిపాలకవర్గ పదవీస్వీకరణ సమయ విచారణ

***************

1—11—56 తేది ఉదయం 9-30 గంటలు

(నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి)

ఆశ్వయుజ బహుళ చతుర్థీ బృ తిథి శుక్రవారము శుభస్కారమునకు నిందమ్యము గురువారము వారేశ గురు అతిచారము స్థిమిత ము లేదు. చిత్రానక్షత్రము ఉత్తమము దశావాధీశ నిజ స్థిరరాశి నవీన రాష్ట్రోదయము చాలవరకు స్థిరము. లగ్న నవాంశలు ద్విస్వభావచరరాశులు రాజ్యస్థానము ద్విస్వభావ రాశి లగ్నేశ గురు ద్విస్వభావరాశి భాగ్య రాజ్యేశులు రవి బుధులు చరరాశి శుభాల్ప పాపాధికతవలన—

శాసనసభాధ్యక్షుడు మంత్రి పాలక పక్ష వర్గములు పరస్పర వైషమ్య అన్యోన్యవిరుద్ధ ప్రవృత్తి అహంకృతి పై ఉదహరించిన రిక్తపక్షభద్ర తిథివలన వైకల్యములు కలిగి కొన్ని మాసములకు పునఃపరిపాలనావర్గము కలుగవచ్చునని తిథి వారరాశి గ్రహశీలములకు చెప్పతగియున్నది.

చిత్త శిష్య నక్షత్ర మైనందున (సంయుక్త సర్వాంధ్రరాష్ట్రము) శుభాభ్యుదయములను ప్రోత్సాహమివ్వగలదు.

| | | | |
|---|---|---|---|
| | | శ్రీ | |
| కు | కుండలి | | |
| | | | |
| ల | శ రా | రి చ బు | గు శు |

# శివారెడ్డి పద్యాలు

## మన నాయకులు

గోపాలయ్య

మాజి ముఖ్యమంత్రి మర్యాదగలవ్యక్తి,
యంత కపటగాడు, యందగాడు
చదువరైతె వట్టి సందేహములపుట్ట
కొలికరానికొయ్య గోపలయ్య.

సంజీవరెడ్డి

రాజకియ నాట్య రంగంలో గట్టోడు,
పుడుకు పాయసమ్ము పుక్కిపిడుగు,
సవ్యసాచి, యాంధ్రసామ్రాజ్య యధినేత
నీలమయ్య బట్టనెత్తిదేంది?

లత్చా

అంతురానిమాసి యపరచాణక్యుండు
శుద్ధవైదికుండు చూడబోతె,
చస్తె పుట్టదింక, సాటిత్రు గోపన్న
మనలొ కళకుసాటి మంత్రిలేదు.

రంగా

వక్రజాతకుండు, వాదంలొ మొనగాడు
రైతు పక్షపాతి, రంది జాస్తి
అందజరిగినేడె ఆచార్య రంగన్న
మాటబిరుసు, వాని మతము వేరు.

ఆంధ్రకేసరి

కొడెనాగుబాము, కొండంత ధైర్యమ్ము,
చెవమ్రానుపెద్దచిన్న యనడు,
కల్లబొల్లి లేదు భల్లూక పట్టండి
ఆంధ్రకేసరంటె హడలుజగము.

ఎ. సి. రెడ్డి

మాపొ, రెపొ తాను మంత్రిగాబోతాడు
మనసు వెన్నముద్ద, మాటకటుకు,
నిక్కి చూడరాదు నెల్లూరు పులిపిల్ల
మగలమగడు యుక్కుమాని, ఏ. సి.

బూర్గుల

ఒప్పు, తప్పులేదు గొప్పవిద్యాంసుండు
హైకమెండు మెప్పు నందుకొన్న
రాజకియవేత్త, రాంకృష్ణరావంటె
పెద్దపేరు, కాని కొద్దిమనిషి.

చంద్రమౌళి

కమ్మప్రభువు, దేశకాలాల గుర్తించి
ముందుకొచ్చు, కాస్త సందుజూచి
పెట్టెదించు, మొన్న ఫెయిలైతి కానిండి
సైర యైంద్రజాలి చంద్రమౌళి.

కాను

ధైర్యశాలి, దేహదార్ఢ్యమ్ముగల న్యాయ
వాది, యంతపెద్ద వక్తగాడు,
కాను యాంధ్రరాష్ట్ర కాంగ్రెసుసెక్రటరి
గట్టివాడు వింత గారడీడు.

అల్లూరి

రంగగారిశిష్య సంఘంలొ మొదటోడు,
వర్కరులలోన యంతవాడులేడు,
తాటికాయరంగు, తలకాయ బిగ్‌సైజు
దిట్ట, గౌతుయేని దీనిపోడు.


# ఆంధ్రప్రదేశ్ అవతరణ తరుణంలో

****** మా ఖాతాదారులకు శుభాభినందనలు ******

*

టెలిగ్రాములు: 'ఎంపరర్'

*

టెలిఫోన్: 119

*



# జమీన్ రైతు

1—11—56 తేది గురువారము

శ్రీ దుర్ముఖి, ఆశ్వయుజ, బహుళ చతుర్దశి


## ఆంధ్రప్రదేశ్

తెలుగువారెక్కడున్నా ఆనందంతో హృదయం పుప్పొంగిపోయే చారిత్రక దినం యిది.

కాకతీయుల తర్వాత ఛిన్నాభిన్నమైన ఆంధ్ర ప్రజలు, దాదాపు ఏడుశతాబ్దాల అనంతరం, యీనాడు – నవంబరు 1 తేది – ఏకమవుతున్నారు.

శాతవాహనులు తెలుగు రాజులైనా, వారి సామ్రాజ్యం ఆంధ్రప్రదేశాలతో పరిమితం కాలేదు; విజయనగర సామ్రాజ్యమూ దక్షిణాదికి విస్తరించింది. కాని కాకతీయుల రాజ్యం పూర్తి తెలుగు మాగాణితోనూడి, కేవలం ఆంధ్రసామ్రాజ్యంగా వెలుగొందింది. ఆ పతనమైన తర్వాత తెలుగునేల వివిధ ఖండాలైనది; తెలుగుప్రజలు చీలిపోయారు. తిరుగా యీనాడు తెలుగు సోదరులందరూ ఏకకుటుంబీకులౌతున్నారు. అందువల్లనే తెలుగువారు గర్వించదగిన శుభ సమయమిది.

కాకతీయుల కాలములో తెలుగుజాతికీర్తి ఖండఖండాంతరాలలో వ్యాపించింది. ఆంధ్రప్రదేశం సర్వతోముఖ వికాసాన్నం దినది. పరిపాలన, వ్యాపారము, కళలు, సాహిత్యమూ మున్నగు అన్నిరంగాలలో ఆనాటి తెలుగు రాజ్యం మణిపూసలాగా ప్రకాశించింది. ఆ తర్వాత తెలుగుప్రశస్తి కుంటు బడిందనే చెప్పవచ్చు.

గర్వించదగిన చరిత్రగల వారికాలుబట్టే, ఛిన్నాభిన్నమైన తెలుగురాజ్యం ఏకంగావాలని అర్ధ శతాబ్దంపాటు అవిరామంగా కృషి సల్పారు ఆంధ్రులు. భాషారాష్ట్రోద్యమ విశిష్టతను చాటి చెప్పింది ఆంధ్రులంటే అత్యుక్తి కాదు. ఈనాడు భారతదేశ రాజకీయపటం భాషారాష్ట్ర సూత్రాను గుణంగా - పునర్లిఖింప బడుతున్నదంటే, ఆ ఘనత ఆంధ్రులదే.

1953 అక్టోబరు 1 తేదీన ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. కాని అది కేవలం ఆందోళనలవల్ల లభ్యంకాలేదు. ఒక మహనీయుని ఆత్మత్యాగంవల్ల అది సిద్ధించింది. శ్రీ పొట్టి శ్రీరాములు గారు గావించిన మహోన్నత త్యాగం ఒక్క ఆంధ్రరాష్ట్రావతరణకేగాక, అన్ని భాషారాష్ట్రాల నిర్మాణానికి దోహదమిచ్చింది. స్వతంత్రభారత పిత బాపూజీ అయితే, భాషారాష్ట్ర పిత శ్రీరాములని సగర్వంగా చెప్పుకోడంలో అతిశయోక్తి లేదు.

ఆంధ్రరాష్ట్రం సాధించుకున్న మూడుయేండ్ల మాసాలకే విశాలాంధ్రను పొందుతున్నాము. ఇంతవరకు – భాషా సాంప్రదాయం, సంస్కృతి, చరిత్ర ఒకటేఅయినా, వేరే రాష్ట్రంలో వున్న తెలంగాణావారు యీనాడు మనతో చేరుతున్నారు. మన నాయకులు చేసిన తపస్సు; మన కవులు, గాయకులు చేసిన గానం, కవికలలు నిజమైనవి. ఆ అమర మూర్తులందరికి ముక్కోటి ఆంధ్రులు అంజలి ఘటించవలసివున్నది.

ఆంధ్రులందరం ఏకమైనామనే సంబరం చాల కాలం నిలువదు. వీరు ఏ ఆశయంతో ఏకం కావాలని వాంఛించారో, ఆ ఆశయసిద్ధికి నిరంతరం కృషిజరుగవలసివున్నది. చరిత్ర ద్వారా తెలుసుకుంటున్న ఆంధ్రప్రశస్తి, ప్రత్యక్షంగా చూచేభాగ్యం ఆంధ్రప్రజలకు, భారతీయులకు కల్గించవలసిన బాధ్యత రాబోవు పాలకులపైవున్నది.

ఇంకాగూడా సరిహద్దులవున్న సోదరులను దగ్గరకు తీసుకోవలసివున్నది. వివిధ రాష్ట్రాలతోవున్న సరిహద్దులసరుదుబాట్లను చూచుకోవలసివున్నది. పంచవర్ష ప్రణాళికల ద్వారా రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధిగావించవలసివున్నది. ఈ కార్యనిర్వహణకు అకుంఠితదీక్ష, సమైక్యకృషి, విశాల దృష్టి అవసరం. ఇవి ఆంధ్రనాయకులకు, ఆంధ్రప్రజలకు ప్రసాదించి, మహాంధ్ర మహోజ్వల చరిత్రను సృష్టించే అవకాశం కల్గించమని సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాము.

విశాలాంధ్ర మహోత్సవం జరుపుకొంటున్న ఈ సంతోష సమయంలో, హైదరాబాదు నవాబు నిరంకుశపాలనకు స్వస్తిచెప్పి, దానిని భారత భూభాగంగాచేసి, ఈనాడు విభాగమై తెలంగాణా ఆంధ్రాలో చేరే అవకాశాన్ని కల్గించిన స్వర్గవాసి సర్దారు వల్లభాయిపటేలు పవిత్రాత్మకు నమోవాకము లర్పించవలసి వున్నది.

ఆంధ్రరాజ్యం సకలసంపదలకు, విద్యలకు, కళలకు నిలయమై, పూర్వపు మహోన్నతస్థితిని తిరుగా అందుకొనుగాక!

---


**శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి**

51, ఆచారివీధి (మంటపాలు) నెల్లూరు.

ఈ సెప్టెంబరు మెట్రిక్ పరీక్షలో మా విద్యార్థులందరు ప్యాసైరి. ప్రతి సంవత్సరము మంచి ఫలితములు. I ఫారము చదివిన విద్యార్థులను కూడ 1 లేక 2 సంవత్సరములలో మెట్రిక ప్యాసగునట్లు చేయగలము ఇంగ్లీషు, లెక్కలు సులభపద్ధతులలో బోధించుట మా కాలేజియొక్క ప్రత్యేకత. కొత్తసిలబసు అనుసరించి మంచి శిక్షణ యివ్వబడును. S. S. L. C., ఆంధ్ర మెట్రిక్, శ్రీ వెంకటేశ్వరమెట్రిక్, తరగతులు, జరుగుచున్నవి. త్వరగాచేరండి అన్ని సబ్జక్టులు నేర్పబడును. — త్వరగాచేరండి.

Maderate fees — హాస్టల్ వసతిగలదు.

వివరాలకు:— డి. శ్రీనివాసరావు (ప్రిన్సిపాల్)




ఈనాడు తెలంగాణా ఆంధ్రలో విలీనమౌతున్నదంటే, హైదరాబాదును భారతదేశభాగంగా చేయడంలో సర్దారు పటేల్ చూపిన రాజనీతిజ్ఞతే కారణం.

## మహాంధ్రావతరణము

(బాలసరస్వతి శ్రీ ఉండేల మాలకొండారెడ్డి)

"శ్రీరాముల" పూర్ణాహుతి
ధీరాంధ్రుల కార్యదీక్ష తెలిసెను ఢిల్లీ
రారాజుల, కినాటికి
భారతమందార, మమృత ఫలములవెలసెగా.

ముప్పదియేండ్ల దీర్ఘ నిశిపోయె, జగాన, సవారుణద్యుతుల్
గప్పె, సువర్ణఘంటికలు ఘల్లనిమ్రోగె, వియత్పథంబునం
దొప్పులకుప్పయై కదలుచుండె మహాంధ్రరథమ్ము, రమ్ము, నీ
కప్పురపుం నివాళులను గైకొని ఆంధ్ర సువాసినీమణీ!

వీరుడు కృష్ణరాయ పృథివీపతి పూర్ణసభాముఖాసం జె
ల్వారి, శతఘ్ని వందనసహస్రములందెడు తెల్గుబాపుటా
సారతర ప్రతిష్ఠగనం జాలితిమిప్డు, నిజాముకోటలో,
భారతమంత్రిమౌళి ప్రియభాషణలో, జయశబ్దఘోషలో,

త్యాగయ్య మధుర సుధామయగీతికల్
దక్షిణోర్వికి గానభిక పెట్ట,
జీర్ణ హంపీకుడ్య శిల్పలావణ్యమ్ము
గతచరిత్రల జయాంకములుదెలుప,
గౌతమీ కృష్ణా మహాతరంగచ్ఛటల్
నవ్యాంధ్రయశము గానమ్ము సేయ,
రత్నగర్భిత సస్య రమ్య విశాలాంధ్ర
మమర ధేనువువలె నందనిలువ,

మూడు దెసలమన్న ముక్కోటి తెలుంగులు
కలసివచ్చి, క్రొత్త కడప ద్రొక్కి
కాపురమ్ము సేయం గడంగు నీశుభవేళ
చరితకొక్క స్వర్ణ శకముం గూర్చె.

మగధ రాజేంద్రుల సొగసుపైం గనుగీటు
శాతవాహనుని దర్పాతిశయము,
ఉదయాద్రి శిలదాకి, యోధ్రమ్ము పైదాకి,
పఱతెంచు రాయల మెఱపుదాడి,
సామ్రాజ్యసామ్రాజ్య నిర్మాణ దక్షుండైన
మంత్రి తిమ్మరుసు ధీ మహితశక్తి,
సంఘశార్దూల దంష్ట్రలతోడం జెలలాడు
"వీరేశలింగ" సంస్కారపటిమ,

చెదరనీయక, హృదిలోనం బదిలపఱచి
శాంతి సౌభాగ్యలక్ష్మి ప్రసన్నగతుల
నొడుదుడుకులేక రాజ్యమ్ము నడపుకొనుము
దేశదేశాలు వినుతింపం దెలుంగుందల్లి!

గోసాయి చెప్పింది నిజమైంది

# ఉస్మానల్లీఖాన్‌తో రాజ్యం కాలగర్భంలో కలిసిపోతున్నది

## భోగలాలసత్వం ఎరుగని ప్రపంచ భాగ్యవంతుడు

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణంతో, భారత దేశ పటముతో పాటు, రాజకీయ వ్యవస్థకూడ మారిపోతున్నది. కొన్నోనాళ్ళవున్న ఫ్యూడల్ శక్తులు అదృశ్యమై పోతున్నాయి. ప్రజాస్వామ్యం దృఢతరంగా పాదుకొంటున్నది. రాజ ప్రముఖుల నామాంతరంతో వెలసిన రాజరిక చిహ్నాలు నామరూపాలు లేకుండా, చరిత్రలో కలసిపోతున్నవి.

### అసఫ్జాహి వంశీయుడు

250 సంవత్సరాలు దిగ్విజయంగా కొనసాగిన అసఫ్ జాహీ వంశం, ఏడవ తరంలో, నవంబరు ఒకటో తేదీన అదృశ్యమై పోతున్నది. ప్రస్తుత నైజాం, హైదరాబాదు రాజప్రముఖ్, నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ అసఫ్‌జాహీ వంశీయులలో ఏడవతరం వాడే కాదు, కడపటివాడు గావడం గమనార్హం. హైదరాబాదు సంస్థానం ముక్కచెక్కలుగా మూడుభాగాలై, పరిసర భాషాప్రాంతాలైన బొంబయి, మైసూరు, ఆంధ్రప్రదేశ్ లలో కలసిపోతున్నవి.

ఏడవతరంలో నైజాంవంశ అదృశ్య సంఘటనను సంబంధించి ఒక యితిహాసం కలదంటారు. ప్రథమ నిజాముకు ఒకనాడు ఒక గోసాయి ఏడు రొట్టెముక్కలు తినుటకిచ్చాడనీ, ఎనిమిదవసారి మరలా రొట్టెముక్క యివ్వమని గోసాయిని నైజాము అడుగగా "రొట్టె యివ్వ"నని చెప్తూ, "నిన్ను నీ సంతతిని దేవుడు రక్షించుగాక! మీ వంశం ఏడు తరాలవరకు పాలించుగాక!" అని ఆ గోసాయి ఆశీర్వదించాడట. గోసాయి చెప్పింది నిజమైంది. చరిత్ర ప్రసిద్ధినొందిన అసఫ్ జాహీవంశ పరిపాలన అంతంగావలసినట్లు విధి కృతమే చెప్పినట్లున్నది!

అసఫ్‌జాహీ వంశంయొక్క పూర్తిచరిత్రను తెలియచేయడం యీ వ్యాసంయొక్క వుద్దేశ్యం కాదు. ప్రస్తుత నైజాము నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ గారి జీవిత విశేషాలను మాత్రమే యిక్కడ పొందుపరుస్తున్నాము.

### సద్గుణరాశి

నైజాము చిన్నవయస్కుడుగానున్నప్పుడే నైజాం సద్గుణరాసిని గురించి, ఆయన ట్యూటర్ సర్ బ్రైన్ ఎగర్టన్ యిలా వ్రాసియున్నాడు. "మూర్తీభవించిన పెద్దమనిషి. మంచి క్రమశిక్షణ, వినయం, నిష్కాపట్యం, ఆయనసొత్తు". నిజాము ఎంతో చొరవగల వ్యక్తి. చిన్న వయస్సులోనే పరిపాలనా యంత్రంలో చక్కని శిక్షణపొందాడు. తన 25వ ఏటనే సింహాసన మధిష్టించునప్పటికి ఎంతో పరిపాలనా నైపుణ్యమును గడించియుండెను. ఆయన చిన్ననాటి స్వయంకృషి, వైరాగ్యం—ఆయన నిష్కాపట్యమును, పిసినిగొట్టుతనమును ప్రతిబింబిస్తుంటుంది.



అసఫ్‌జాహీవంశం ఆఖరురాజు ఉస్మానల్లీఖాన్

### కష్టజీవి

ప్రపంచంలో పాలకులలో కెల్ల నైజామే భాగ్యవంతుడు అని పేరున్నప్పటికినీ, ఆయ నెప్పుడూ భోగలాలసుడుగాని, సోమరిగాని మాత్రంకాదు. కష్టించి పనిచేయడంలో ఆయన ఉత్సాహం, శక్తి అసాధారణమైనవని చెప్పుదురు. 1914 సం॥లో బ్రిటిష్ వైస్రాయి

—కొరవ 17 పేజీలో

## ******** క్రొత్త రాష్ట్రాలకు సంబంధించిన వివరాలు ********

| రాష్ట్రంపేరు | విస్తీర్ణం (చ. మై.) | జనాభా (లక్షలు) | ముఖ్యపట్టణం | ముఖ్యపట్టణ జనాభా | గవర్నరు | ముఖ్యమంత్రులు | మొత్తంస్థానాలు పార్లమెంటు | శాసనసభ |
|---|---|---|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 1,10,250 | 322 | హైదరాబాద్ | 10,86,000 | సి. యం. త్రివేది | నీలం సంజీవరెడ్డి | 43 | 301 |
| అస్సాం | 84,924 | 90 | షిల్లాంగ్ | 54,000 | యస్. ఫజులాలీ | విష్ణురాం మేధి | 12 | 108 |
| బీహార్ | 67,830 | 389 | పాట్నా | 2,83,000 | ఆర్. ఆర్. దివాకర్ | శ్రీకృష్ణసిన్హా | 55 | 330 |
| బొంబాయి | 1,88,240 | 478 | బొంబాయి | 28,40,000 | శ్రీప్రకాశ్ | వై. బి. చావన్ | 66 | 396 |
| కేరళ | 14,980 | 136 | త్రివేండ్రం | 1,87,000 | బూర్గుల రామకృష్ణరావు | (మంత్రివర్గం లేదు) | 18 | 126 |
| మధ్యప్రదేశ్ | 1,71,200 | 261 | భోపాల్ | 1,02,000 | బి. పట్టాభిసీతారామయ్య | రవిశంకర్ శుక్లా | 36 | 288 |
| మద్రాసు | 50,170 | 300 | మద్రాసు | 14,20,000 | (ఇంకా ఎవర్ని నియమించలేదు) | కామరాజ నాడార్ | 41 | 205 |
| మైసూర్ | 72,730 | 190 | బెంగుళూరు | 7,80,000 | మైసూరుమహారాజా | యస్. నిజలింగప్ప | 26 | 208 |
| ఒరిస్సా | 60,140 | 146 | భువనేశ్వరం | ... | భీమసేన్ సచార్ | హరేకృష్ణమెహతాబ్ | 20 | 140 |
| పంజాబు | 46,616 | 160 | చండీఘర్ | ... | సి. పి. యన్. సింగ్ | పి. యస్. కైరాన్ | 22 | 154 |
| రాజస్థాన్ | 1,32,300 | 160 | జైపూర్ | 2,91,000 | గురుముఖ్ నిహాల్ సింగ్ | యం. యల్. సుఖాదియా | 22 | 176 |
| ఉత్తరప్రదేశ్ | 1,13,410 | 632 | లక్నో | 5,00,000 | కె. యం. మున్షి | పి. సంపూర్ణానంద్ | 86 | 430 |
| పశ్చిమ బెంగాల్ | 33,279 | 262 | కలకత్తా | 45,80,000 | పద్మజనాయుడు | బి. సి. రాయ్ | 34 | 238 |
| జమ్ము, కాశ్మీర్ | 92,780 | 44 | శ్రీనగర్ | 1,10,000 | కరణ్‌సింగ్ | బక్షీగులాంమహమ్మద్ | 6 | ... |

కేంద్ర పరిపాలనక్రింద వుండు ప్రాంతాలు—

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 578 | 17,40,000 | ఢిల్లీ | 13,80,000 | 5 | ... |
| హిమాచలప్రదేశ్ | 10,451 | 9,80,000 | సిమ్లా | 46,000 | 4 | ... |
| మణిపూర్ | 8,658 | 5,80,000 | ఇంఫాల్ | 1,30,000 | 3 | ... |
| త్రిపుర | 4,032 | 6,40,000 | అగర్తల | 42,000 | 2 | ... |
| లక్కాదీవులు, అమిన్ దీవి | 1,900 | 20,000 | | | | |
| అండమాను, నికోబార్ | 3,215 | 30,000 | పోర్టుబ్లెయర్ | | | |

ఏడువందల సంవత్సరాలక్రితము పోగొట్టుకున్న
స్వరాష్ట్ర ఐక్యత, రాజ్యాంగాధికారము,
సంస్కృతి సంప్రాప్త మగుచున్నది

★

# ★★ ఆంధ్రప్రదేశ్ అవతరణముతో!

ఆంధ్రప్రదేశ్ అవతరణ యీ నవంబరు ఒకటవ తేదీన జరుగుచుండుట, ఆంధ్రులకే గాక, అఖిలభారతీయ ప్రజలందరికీ ఆనంద దాయకము.

ఏడువందల సంవత్సరాలక్రితము, స్థానిక ప్రజలు రాజ్యాధికారము పోగొట్టుకొనిరి. అంతఃకలహాల దౌర్బల్యమువలన, ఉత్తరాది నుండివచ్చిన మహమ్మదీయ ప్రభువుల దండయాత్రల అత్యధిక బలప్రయోగంవలన తిరిగి యీనాడు స్వతంత్రభారతీయొక్కుదయమువలన, ఆంధ్రుల పుణ్యఫలమువలన, స్థానిక పరిజానీకమునకు, స్వరాజ్యభారతీయ పౌరసత్వమే గాక, స్వరాష్ట్ర ఐక్యత, రాజ్యాంగాధికారము, సంస్కృతి సంప్రాప్తమగుచున్నవి. ఈ శుభసమయమున, భారతీయులంతా ఆంధ్రులనభినందిస్తున్నారు. మనవీర జవాన్లు సందేశముద్వారా ఆంధ్ర ప్రజలు తమ్ము తాము అభినందించుకొంటున్నాము. ఆనాడా గోదావరీవొడ్డున, పదేపదేవస్తున్న దండయాత్రలనడ్డుచూ, వెల్లువన్న, విజయదుందుభులతో దేశభక్తి ప్రకటించుచూ, లక్షలాదిగా తమప్రాణాల నర్పించుచుండిన ఆ యాంధ్ర వీరులు, భారతీయభక్తులు, రైతాంగపరిజనులు, యీనాడు నిండైన ఆత్మశాంతిని, వీర పూజను పొందగల్గుచున్నారు. వారందరి పవిత్రాత్మలకు జోహారులర్పించుదాము.

ఎప్పుడెప్పుడా, యీ విశాల తెలంగాణాను ఐక్యమొనర్చుకొనడమని యువ్విళ్ళూరుచుంటిమి. ఎన్నాళ్ళనుండో, తెలంగాణా వాసులతో భయభ్రాంతులైవుంటే, కలకాలమునుండి కోరుకుంటున్న యీ కలయిక గురించి; పోనీ, వారికికూడా భయముపోగొట్టి, హృదయపూర్వకంగా వారునూ మనతో చేరుటకైతృప్తికలిగించుదామా, ఐదువత్సరాలకైనా ఓర్పువహించుదామాయని, ఎంతో హృదయావేదనతో, ఆలోచించుకొంటూ యున్నవారు ప్రత్యేకంగా, అబాధ, ఆయాలస్యము ననుభవించనక్కరలేకయే, యీనాడు అఖిలభారతావనిలో, అన్ని రాష్ట్రాలనూ తిరిగి నిరూపణచేయుచున్న యీనాడే విశాల తెలంగాణా పొందగల్గుటకు ఆనందమొందుచున్నాము.

ఈనాడు ఆంధ్ర ప్రజలందరికీ రాజకీయ నాయకత్వము ప్రసాదించ బూనుకున్న అన్ని రాజకీయపార్టీలూ, బలగాలూ, అభినందనీయులే! ఎన్నడో వేదాంతం శంభుశాస్త్రి కొమరులు 'మహా తెలంగాణం' నినాదమును లేపిరి. రాష్ట్రకాంగ్రెసుద్వారా మేము, ఆ 1948–49 లోనే, విశాలాంధ్ర రాజకీయ నిర్మాణముకొరకై పాదుకలు నిర్మింపబూనుకొంటిమి. ఆనాడే శ్రీ రంగారెడ్డి అచ్చట, శ్రీ కాశీశ్వరరావు యిచ్చట తోడగుదు మనిరి. కమ్యూనిస్టులు ముమ్మందుకువస్తూ విశాలాంధ్ర నినాదాన్ని బలవత్తరమొనర్చిరి. ఇంకలా శ్రీ కాశీశ్వరరావు "విశాలాంధ్ర సభ"ను, కమ్యూనిస్టులు తమ "విశాలాంధ్ర"—దినపత్రికను ప్రారంభించిరి.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమీషన్ వారొచ్చే ఏటి ఎటులో, ఏ భయమువల్లనో తెలంగాణా కాంగ్రెసు కమిటీవారు ప్రత్యేకంగా "తెలంగాణా" కుండాలనే పట్టుదల చూప [illegible] వారి భయాలు [illegible]



గించుటకు, వారు కూడా విశాలాంధ్రలో ఉత్సాహులై చేరుటలో ఉత్సాహులగుటకు, ఎందరెమో ఓపికతో, సహృదయముతో, సోదర సహకార సంపదలతో కృషిచేస్తూ యుంటిమి. మరోవైపునుండి, కేంద్రప్రభుత్వపు కాంగ్రెసు నాయకులు విశాలాంధ్రను వెన్వెంటనే తెచ్చుటకేగాక, హైదరాబాదు రాజ్యాంగమునకు విడుదల కల్గించుటకు వ్యతిరేకులైయుండుట అందరెరిగినదే.

ఆ సమయంలో, కమీషన్ వారు, హైదరాబాదు రాజ్యాంగము వైదొలగవలసినదే, మరాట్వాడా బొంబాయిలో, కన్నడ ప్రాంతం మైసూరులో చేరిపోవలసిందే, తెలంగాణామాత్రం ఐదుసంవత్సరాలవరకూ

## —ఈ ఆంధ్రప్రదేశ్ సర్వజన శ్రేయోదాయిగా దీనజనరక్షణచేస్తూ, ఎల్లప్రజలకానందమూ, అభిమానము, విజ్ఞానము, నీతి, శాంతి సౌఖ్యముల, పంటలనిచ్చు భాగ్యనగరాల తల్లిగా; —భోగభాగ్యాల, గ్రామాల తల్లిగా వర్ధిల్లునట్లు కృషి చేయుటకు

# ప్రతిజ్ఞచేద్దాం!

వేరుగావుంటూ, ఆ పిమ్మట అప్పటి శాసనసభవారి అత్యధిక సమ్మతిపై విశాలాంధ్రలో చేరాలనిరి. వారితో తిరిగి తెలంగాణా కావాలనుకొనేవారు అచ్చట కాంగ్రెసులో అత్యధికులై, ప్రజల ఉద్రేకం, ఉత్సాహపరుచుకుంటూ — ఆపనే విశాలాంధ్ర వలదనడం ప్రారంభమయ్యెను. తుదకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసునాయకులు, విశాలాంధ్ర సభానాయకులు, కేంద్ర జాతీయ నాయకులూ —, తెలంగాణా వాదులకు సన్నిహితులమయ్యి, విశాలాంధ్రనే హృదయపూర్వకంగాకోరుకున్న వారిమందరం పరస్పర అభిమానంతో, విశ్వాసము, సౌహార్ద్రత, దేశాభిమానంతో ఒకేమార్గాన, ఒకే తీర్మానానికి రాగోరితిమి. దాని ఫలితమే యీనాటి "ఆంధ్రప్రదేశ్", యిదే మనందరి తపఃఫలం. ఆంధ్రకవులు, గాయకులు, రచయితలు, తదితర కళాభిజ్ఞులందరూ ఐక్యకంఠులై యీ సుదినపు, సుఖసంపదల, విజ్ఞాన, ప్రజాహృదయాలలో చెలరేగుచున్న ఆనందవెన్నెకల, ఆశాపరంపరలగురించి అల్లి

## ఆచార్య రంగా

మరుగాక! తమ ఆశీర్వాద గీతికల, విజయ నినాదముల, భవిష్యత్ కోర్కెల, శుభాలను!!

ఆరేళ్ల ప్రజానీకమునకు నాయకత్వము వహించి, నలభై సంవత్సరాలు విదేశీయ రాజనీతిజ్ఞుల మెప్పులుపొందుచూ, వర్తక, వాణిజ్యముల పెంపొందించుచూ, రైతాంగము నంతటా, ఐక్యపరచి అభివృద్ధి పొందించుచూ ప్రజాసామాన్యములో వీరత్వమునూ, దేశభక్తిని ప్రబోధిస్తూ భారతీయ నాగరికతకే అపురూపమగు శోభాకీర్తి ప్రసాదించిన ఆ రుద్రమదేవి, ఆరుగో! మనల నాశీర్వదిస్తున్నారు. తనచక్రవర్తిత్వము యీనాటి ముక్కోటి ఆంధ్ర ప్రజలందరికీ అందినదని, తన సర్వాధిపత్యము ఓటరులందరిలో చేరిపోయినదని, తన సర్వ కులాల ఐక్యతా ప్రయత్నం యీనాటిజాతీయ తత్వమందు సంపూర్ణత పొందుచున్నదని, ఆశించుదాం. ఆ మహానాయకురాలికి మన జేజేలు! మన జోహారులు!!

నెహ్రూజీ నాయకత్వంక్రింద మనపార్లమెంటుయుగంలో ఎందరెందరో అలాంటి రుద్రమదేవులు, నాయకత్వాన్ని వహించుటకు వీలగుచున్నట్లు స్త్రీజనాల కందరికీ సమాన ఆస్తిహక్కులపై సంఘజీవితముపై హక్కుల నొసంగుచూ ఆ దేవి పుణ్యపాదాలపై మన శాసన పుష్పాలనర్పించుకొంటున్నాం. ఇందులకై మనంకూడా ఆమె ఆశీర్వాదాలకు అర్హులం.

అదుగదుగో! ఆ వీరప్రతాపుడు. ఆయన వెన్నంటియే యున్నారా లక్షలాది వీరాధివీరులు. మన ఆంధ్ర రైతాంగయోధులు. ఎన్నిమార్లో దండయాత్రల నిల్పివేసిరి. ఎంతటి దేశభక్తినో ప్రకటించిరి. అబ్బ! అంతటి త్యాగాలను, వారలు వారలుగా, ఆ గోదావరీమతల్లి చేరువను, విసరి విసరి పోసిరే! వారందరీనాడు తమ త్యాగాలు ధన్యమైనవనుకొందురు. వారిని తలచుకొంటూ ఆనాడు వారిలోలేని దేశీయ ఐక్యతను, రాజకీయ విజ్ఞత, పరస్పర సహనం, సహకార సంపదను మనము సంపాదించుకొని, పెంపొందించుకొని, వారికి అభయ ప్రదానం చేదాం. ఈ ఆంధ్రప్రదేశ్, సర్వజన శ్రేయోదాయిగా, దీన జన రక్షణచేస్తూ, ఎల్లప్రజల కానందమూ, అభిమానమూ, విజ్ఞానమూ, నీతి, శాంతి, సౌఖ్యముల, పంటలనిచ్చు భాగ్య నగరాల తల్లిగా, భోగ భాగ్యాల, గ్రామాల తల్లిగా, వర్ధిల్లునట్లు కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ చేద్దాం. ఇదే ప్రతిజ్ఞ నేనా 1916 లో తెలిసీ తెలియనట్లు చేసితిని. ఈనాడు తిరిగి అంతా తెలిసే, కంకణధారుడ నగుచున్నాను.

---

# నవంబరు 1 తేది

ఈ నవంబరు ఒకటో తేదీ భారత దేశ చరిత్రలో ప్రధానమగు దినాలలోనొక్కటి. ఈనాడే బొంబాయి, పంజాబు, మధ్యప్రదేశ్, మైసూరు, పశ్చిమ బంగాళం, కేరళం, ఆంధ్రప్రదేశ్, తమనూతనమగు విజృంభణా స్వరూపముల బొందుచున్నవి. భారతదేశపు రాష్ట్ర విభజనలో క్రొత్తశకం ప్రారంభమగుచున్నది.

ఒకేభాషచే ఐక్యతా భాగ్యమునుభవిస్తూవున్న గొప్ప గొప్ప ప్రజానీకంపు బలగాలు ఒకేరాజకీయంపు, రాజ్యాంగ రాష్ట్రములలో ప్రజారాజ్యం, స్వరాజ్యంపు ప్రజాస్వామ్యం, బాధ్యతాయుత రాజ్యాంగ విజయ సోపానం అవరోహణ ప్రారంభించు శుభదినమిది. బెంగాలీ, పంజాబీ, గుజరాతీ, మహారాష్ట్ర, కేరళ, కన్నడ, తెలుగు, తమిళ భాషలు తమ భాగ్యంగా, భూమజాలు నాగల్గిన ప్రజలలో అత్యధిక సంఖ్యాకులిదివరంగా,యీనాడు ఏదో ఒక్క రాష్ట్రమందు గుమిగూడగల్గు చున్నారు. ఇంతకుముందే యిట్టి భాగ్యం అనుభవిస్తున్న ఒరియావారు, అస్సాంపరిజనం, హిందీ భాషా బాధవులు, తదితరులు, [illegible] రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రములద్వారా, మిగతా భాషాప్రయుక్త రాష్ట్రభాగ్యమును ప్రప్రథమంగా పొందగల్గుచున్నవారిని తమ పంక్తిలో చేర్చుకోగల్గుచున్నారీ శుభదినాన!

ఈ సుదినాన మన మెందరినో జ్ఞప్తియందుంచుకోవాలి! మరెందరిగురించో అభిమానం పెంచుకోవాలి!! ఉదారులపై యీ అభివృద్ధిమార్గానికి, వేరువేరు చిల్లరమల్లర తోడు మార్గాలు వెదకుచూ, తుదకు మనందరితో సహృదయులై, సహకారభావులై, ప్రజాస్వామిక ధర్మపాలకులై, అత్యధిక సంఖ్యాకులైయుండి, యీ విభజనమార్గాన్నే అవలంబించాలని తీర్మానించిన మనందరితో కలసివచ్చుటకు యీ నూతన రాష్ట్రములనర్పించుచూ, మనతో కైకైయనుటకు పూనుకొనుచున్న వారందరికీ, మననమోవాకములు.

ఆ 1910 లోనే భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలనికోరిన, దేశభక్తుడు వెంకటప్పయ్య, దేశోద్ధారకుడు నాగేశ్వరరావు డాక్టర్ పట్టాభి, వున్నవ లక్ష్మీనారాయణ, 'హాస' [illegible], సంస్మరణీయులు; వారు ప్రారంభించిన ఆ యుద్యమమందే మాలాంటి వారెం

— [illegible] 15 పేజీలో

స్టాబీడి

వ్యాపార లెక్కల అనుభవము గల గుమాస్తాలు కావలెను.

వివరాలకు:-
మ. ము. హుసేన్,
స్టాబీడి — నెల్లూరు

# తెలంగాణా

## చారిత్ర్యక ప్రాముఖ్యతేగాక, ★ ఐతిహాస ప్రాశస్త్యం గలిగిన తెలుగు మాగాణము

ఆంధ్రరాజులేలిన దక్కను ప్రాంతమే తెలంగాణము. ఆంధ్రభూమిలో తెలంగాణము చేరిపోవుటతో నవంబరు ఒకటిన మహాంధ్రము వెలయుచున్నది. మహాంధ్రోదయం ముక్కోటి ఆంధ్రులకు శుభసమయం. ఈ శుభసమయాన తెలంగాణముయొక్క చారిత్రక విశేషాలను తెలిసికోవడం ప్రతి ఆంధ్రుని కర్తవ్యం.

ఆంధ్రులచరిత్ర అతి పురాతనమైనదనుట, నిర్వివాదాంశము. అందు తెలంగాణ చరిత్రము సుప్రసిద్ధము; అత్యంత ప్రాచీనము. చారిత్రక ప్రదేశమేకాదు, తెలంగాణమే ఒక ఇతిహాసం! రామాయణము, మహాభారతములకు, తెలంగాణమునకు సన్నిహితసంబంధం కలదు.

క్రీస్తుశకంపూర్వం 3000 సం॥ల చారిత్రిక సంఘటనలెన్నో తెలంగాణమున జరిగినవి. రోమను సామ్రాజ్యముతో తెలంగాణమునకు సంబంధముకలదు. జైన, బౌద్ధ, శాతవాహన శకములలోని ఆంధ్రుల సంస్కృతీ వైభవములు తెలంగాణమున నేటికీ కానవగును.

## చారిత్రిక ప్రాశస్త్యము

### ద్రావిడ సంస్కృతి

తెలంగాణమున ద్రావిడ సంస్కృతివుండుటనుబట్టి, దీని చరిత్ర ఎంతో పురాతనమైనదై యుండాలె. కాజీపేటకు దక్షిణమున మైలు దూరంలో ద్రావిడ శైలిగల శివాలయములు, విష్ణాలయములున్నవి. ఖాజీపేటలోని పర్వతములు అతి ప్రాచీనమైనవి. వాటి శిఖరాలపై ప్రాచీన హిందూసంస్కృతిశోభితమైన చిత్రములెన్నో చెక్కబడియున్నవి. అక్కడ పురాతన దేవాలయములెన్నో కలవు. పణిగిరి (నల్లగొండజిల్లా) లోనిది పర్వత శిఖరాగ్రముపై వామనుడు, కుబేరుడు చిత్రములతో అలరారు ద్రావిడసంస్కృతి కానవచ్చును.

### గ్రీకు సంస్కృతి

ఉత్తర హిందుస్థానమును గ్రీకులు, స్కూతియనులు పాలించుచుండిన కాలంలో, ఆంధ్రులు తెలంగాణమున స్వపరిపాలన నెరపుచుండినట్లు, వారు క్రీస్తుకుపూర్వం 3000 ఏండ్లనాడు రోమక సామ్రాజ్యంతో సముద్రయాన వాణిజ్యం నెరపుచుండిరని గ్రాంట్ అను చరిత్రకారుడు వ్రాసియున్నారు. కొండాపురంలో (మేదక్ జిల్లాలోనిది) ఆనాటి రోమను నాణెములను పురాతత్వశాఖవారు త్రవ్వి తీసియున్నారు. పణిగిరి పర్వత శిఖరాగ్రమునగల చిత్రములు, శిల్పములు గ్రీకు సంస్కృతితో అలరారుచున్నవి. అక్కడ నుమేరియన్, మొహెంజోదారో రకం శిల్పములుకూడకలవు.

### జైన బౌద్ధసంస్కృతులు

తెలంగాణములోని నల్లగొండ, మేదక్ జిల్లాలలో - పణిగిరి, కుల్పాక, గాజులబండ, పటంచేరువద్ద దొరకిన స్థూపములు విగ్రహములనుబట్టి జూడగా, జైన, బౌద్ధయుగము ... తెలంగాణం వైభవముతో అలరారుచుండినదని విశదమగుచున్నది. కరీంనగర్ జిల్లాలో నాగనూరు కోటలో అశోకుని కాలపు స్థూపములు దొరికినవి. నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకాలోని గాజులబండలో రెండు వేల ఏండ్లనాటి బౌద్ధస్థూపములు నాణెములు లభించి దొరికినవి. పణిగిరిలో 350 అడుగుల ఎత్తుగలపర్వత శిఖరాగ్రమున స్థూపములు, చైత్య మందిరములు, మఠములుగల బౌద్ధ కాలనీవుండె. భోనగిరికి 20 మైళ్ళ దూరాన కుల్పాకవద్ద జైన దేవాలయమొకటి కలదు. మేదక్ జిల్లాలోని పటంచేరువద్ద దొరకిన స్థూపములలో జైనగురువు వర్ధమాన మహావీరుని విగ్రహం దొరికింది. ఖమ్మంమెట్టులోకూడ ప్రాచీన బౌద్ధమహాయాన కాలము నాటి చిత్రములలో చెక్కబడిన రాతిశిల్పములెన్నో కలవు. బౌద్ధ శకమునకు పూర్వమే అనేకమంది రాజులు తెలంగాణమును పాలించియున్నారు. ఆప్రాంతమును విష్ణుకుండినులు పాలించిన చారిత్రికాంశములెన్నో కలవు. క్రీ. అనంతరం, 500 సం॥ నాడు విష్ణుకుండిన ఇంద్రవర్మ నిజామాబాద్ జిల్లాను పాలించిరని చెప్పబడుచున్నది.

### శాతవాహనులపాలన

సూర్యాపేట తాలూకాలో గాజులబండలో 50 అడుగుల ఎత్తుగల కొండపై దొరికిన నాణెములు, శిలలు, శాసనములు, స్థూపములలో శాతవాహనుల కాలంనాటివి కలవు. క్రీ. శ. రెండవ శతాబ్దంనాటి బ్రాహ్మీ రాజుల ఏనుగు, స్వస్తిక్ గుర్తులు కల శాసనములు కలవు. శాతవాహనులకు సంబంధించిన స్థూపములుకూడ కలవు. తుంగభద్రా నదీతీరమున ఆలంపురంలో శాతవాహనుల రాజ్యవైభవ చిహ్నములెన్నో నేటికీ వున్నవి.

శాతవాహనుల తదనంతరం, చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాలచూర్యులుకూడా తెలంగాణమును పాలించినట్లు ఆలంపురం రాతిశిల్పములు రుజువుచేస్తున్నవి. క్రీస్తుకు పూర్వం 73 సం॥ నుండి మేదక్ జిల్లాను శాతవాహనులు పాలించినట్లు అనేక చారిత్రిక నిదర్శనములు కలవు. మహబూబ్ నగర్ జిల్లాను, చోళులు పాలించారు.

### కాకతీయులు చాలాకాలమేలిరి

తెలంగాణమును కాకతీయరాజులు చాలాకాలము పాలించిరి. చాళుక్య విక్రమాదిత్యుని మరణానంతరం రెండవ ప్రోలుడు కాకతీయ వంశమును స్థాపించాడు. ప్రోలుని కుమారుడు రుద్రదేవుడు అనేకయుద్ధములుచేసి తెలంగాణలోని అత్యధిక భాగమును జయించెను. ఆయన వారసుడు గణపతి తెలంగాణతో పాటు కోస్తా ఆంధ్రదేశమునుకూడ పాలించెను. గణపతిరాజు 1199 సం॥లో సింహాసనమధిష్టించెను. మధ్యప్రదేశ్ లోని గోండ్వానంనుండి దక్షిణాదిన కంచి, తూర్పున బంగాళాఖాతంనుండి, పడమట హైదరాబాదులోని బీదరువరకు గణపతి విస్తారమైన రాజ్యాన్ని పాలించాడు. ఆయన రాజధాని, భాగవతం రచించిన పోతన జన్మస్థానమైన ఓరుగల్లు (ఏకశిలానగరం). వారివంశీయులు వీరరుద్రమదేవి, ప్రతాపరుద్రుడుకూడ తెలంగాణమును పాలించిరి.

కాకతీయుల పాలనలో వాణిజ్యం పెంపొంది, తెలంగాణంలో సౌభాగ్యం వెల్లివిరిసింది. సాహిత్యం, కళలు పరిఢ్విల్లినవి. ఎందరోకవులు, పండితులు వెలసి సంస్కృతిని, తెలుగువాఙ్మయమును వర్ధిల్లజేసిరి. ... రచించిన ... రామాయణం, ... రచించిన ... పురాణం, ... రామాయణం ఆనాటివే. ... పోషించారు.

### ఆంధ్ర సామ్రాజ్య పతనం

కాకతీయరాజుల అనంతరం, తెలంగాణము చేరిన ఆంధ్రసామ్రాజ్యం విచ్ఛిన్నమైపోయింది. అనేక చిన్న చిన్న రాజ్యములు వెలసినవి. ఓరుగల్లును ప్రోలయనాయకుడు పాలించెను. కొండవీడును రెడ్డిరాజులు పాలించిరి. రాజకొండ రాజధానిగా పద్మనాయకులు కొంత రాజ్యమును పాలించిరి. దేవరకొండను లింగ వెలమరాజు పాలించెను. తుంగభద్రాతటిని హరిహర, బుక్కరాయలు విజయనగర రాజ్యమును సంస్థాపించారు. షితాబ్ ఖాన్, కుతుబ్ షాహి గవర్నరుగా వరంగల్లును పాలించుతూ, ఖమ్మంమెట్టు, నల్లగొండ, వరంగల్లు ప్రాంతములనుజయించి, స్వరాజ్యమును ప్రకటించెను. పాపన్నపేట (మేదక్ జిల్లా)ను రెడ్డిరాజులు - సదాశివరెడ్డి రాణీశంకరమ్మ దేవిగారలు పాలించిరి. తరువాత నైజాముతో తగవు తెచ్చుకొని రాజ్యమును గోల్పోయిరి.

### ఓరుగల్లు వైభవం

నేటి వరంగల్లు - ప్రాచీన ఓరుగల్లు. దానికి ఏకశిలానగరమని, ఏకోపాల, ఏకశిల, ఏకోపాలపురియని పేర్లుగలవు. ఓరుగల్లు కోట ప్రఖ్యాతివహించినట్టిది. ఈ కోటనుఆనాడు, 25 మైళ్లపర్యంతం ఓరుగల్లునగరం వ్యాపించియుండెను. దాని వాణిజ్య పారిశ్రామిక వైభవం మార్కోపోలోకూడ వర్ణించియుండెను.

ఓరుగల్లు రాజ్య వైభవమునకు మణిపూసలు రామప్ప, లక్నవరం సరస్సులు. ఈ రెంటికీ రామలక్ష్మణుల పేర్లు పెట్టబడినవి. రామప్పసరస్సు గణపతి కాకతీయరాజుచే నిర్మించబడెను. దాని ఆయకట్టు 9000 ఎకరాలు. లక్నవరం సరస్సు ఆయకట్టు 13,000 ఎకరాలు. వరంగల్లు పట్టణానికి 32 మైళ్ళ దూరాన పాకాల్ సరస్సువుంది. ఇది 700 సం॥ నాడు నిర్మించబడింది. వీటినిబట్టి ఓరుగల్లు రాజ్యంలో పాడిపంటలతో ప్రజలు సుభిక్షమనుభవించుచుండిరని విశదమౌతున్నది.

### నల్లగొండ విశేషాలు

నల్లగొండజిల్లా తెలంగాణములో చరిత్ర ప్రసిద్ధమైన ప్రాంతము. దాని జనాభా 12 లక్షలు. ఆ జిల్లాలో అనేక చారిత్రక, పవిత్రస్థలములుకలవు. నీలగిరిఅనేదిమారిపోయి కొంతకాలానికి అది నల్లగొండ అయింది. ఈ జిల్లాగుండానే మూసీ, కృష్ణా, పెద్దవాగు నదులు ప్రవహిస్తాయి. యిక్కడనే, ఆంధ్రరాజులు పులకేసినుల దౌర్జన్యముల నెదిరించిరి. ఈ జిల్లాను కుదుంబ వంశీయులు కొంతకాలమేలిరి. తర్వాత యిది ఓరుగల్లు సామ్రాజ్యములో చేరిపోయింది. నల్లగొండను ఏలిన జలాల్ ఖాన్ అనేసార్లు బహమనీ రాజులతో పోరెను. తర్వాత గోలకొండనుండి దీనిని నిజాముల్ ముల్క్ ఆసిఫ్ జా హైదరాబాదునకు సంపాదించిపెట్టెను.

### కోటలు, దేవాలయములు

ఓరుగల్లు తర్వాత, కోటలు, దేవాలయములకు సంబంధించి నల్లగొండదే ఆధిక్యత. వరంగల్లులో రామప్పదేవాలయం ప్రశస్తమైనది. పానగల్లు తాలూకాలో 23 పురాతన దేవాలయములున్నవి. అవన్నీ శిల్పచాతుర్యమును వెల్లడిస్తూ, మధ్యభాగమున ప్రధాన దేవాలయం ఒకటికలదు. కట్టపురవద్ద చెల్లరాతి దేవాలయాలున్నవి. వీటిని కాకతీయులు నిర్మించారు. ... నిర్మించబడినవి. నల్లగొండజిల్లాలో భువనగిరికోట, పద్మనాయకుల దక్కను కోటలు ప్రశస్తమైనవి. పానగల్, కొల్లపాక, సూర్యాపేటలవద్ద నాగులపాడులోని దేవాల

—కొరకు 15 పేజీలో


కుష్ఠు - బొల్లి

సర్వ-మేహ-చెడ్డి-పొడల (చికిత్సానిపుణులు)

గ్యారంటీ చికిత్స (కేటలాగు - సలహా ఉచితం)

రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)

హెడ్డాఫీసు: గోపాలపురం - తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచి ఆఫీసులు: 1. నెల్లూరు (కాపువీధి) 2. బెజవాడ 3. సికింద్రాబాదు 4. వాల్తేరు 5. బరంపురం (ఒరిస్సా) 6. కటక్ (ఒరిస్సా) 7. ఫజిల్ నగర్ (యు. పి)

'మూడుకోటుల నొక్కటే ముడి బిగించి పాడినాడ మహాంధ్ర సౌభాగ్య గీతి'

# నేటితో శతాబ్దులుగా సామ్రాజ్యాధిపతులు, నిరంకుశపాలకులు ఏర్పరచిన కృత్రిమ సరిహద్దులు తుడిచిపెట్టబడ్డాయి!

## ——కాకతీయులతో అంతమైన విశాలాంధ్ర సామ్రాజ్య పునఃప్రతిష్ఠ——

శ్రీ
యం.యల్. నరసింహారావు

మూడుకోట్ల తెలుగు ప్రజలు చిరకాలం నుంచి వాంఛిస్తున్న ఆంధ్రరాష్ట్ర సమగ్ర స్వరూపం నవంబరు ఒకటివాడు వీర్పడుతున్నది. ఆంధ్రుల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖియించబడే ఈ శుభదినం ముందు తరాలవారికి ఒక పర్వదినం. ఓరుగల్లు అంటే ప్రస్తుత తెలంగాణాలో వరంగల్లు రాజధానిగా, బలవత్తరమైన ఆంధ్ర సామ్రాజ్యాన్ని నిర్మించి, ఆంధ్ర సంస్కృతీ వికాసానికి, ఆంధ్రభాష, ఆంధ్ర కళలను అభివృద్ధిపరచి, ఏకఛత్రాధిపత్యంతో చరిత్రలో ప్రశస్తిగాంచిన కాకతీయ మహారాజుల పరిపాలనా వైభవం మనం ఎరుగనిదికాదు. ఆతరువాత మళ్ళీ ఈ ప్రజాస్వామిక యుగంలో ఆంధ్రదేశం అంతా ఆంధ్రుల స్వపరిపాలన క్రిందికివస్తున్న ఈ శుభసమయం, తెలంగాణా ప్రజలకేకాక ఆంధ్రజాతి చరిత్రలో ఒక చారిత్రాత్మక దినం.

కాకతీయ సామ్రాజ్యాధినేతలలో ఆఖరు రాజు ప్రతాపరుద్రుడు. 1323 లో అప్పటి ఢిల్లీ మహమ్మదీయ రాజు మహమ్మద్ తుగ్లక్ పంపిన అపార సేనావాహినికి తట్టుకోలేక ఓడిపోయిన తరువాత సుమారు ఒక శతాబ్దంవరకు తెలంగాణాలో రెడ్డి, పద్మనాయకులచే చిన్న చిన్న ఆంధ్ర సామ్రాజ్యాలు నెలకొల్పబడి నప్పటికీ, అంత బలిష్ఠమైన విశాలాంధ్ర సామ్రాజ్యాలుగా యివి రూపొందలేదనే చెప్పవచ్చు. 1482 నుంచి 1512 ప్రాంతం వరకు బహమనీరాజుల పరిపాలన క్రిందఉన్న దక్కన్ సామ్రాజ్యం అంతమై బహమనీ రాజ్యం అయిదు చిన్న రాజ్యాలుగా చీలిపోయినప్పుడు తెలంగాణాకు సుబేదారుగా ఉన్న "ఖుతుబ్ షా" తెలంగాణాకు స్వతంత్రుడై 1512 లో గోలకొండ అనే రాజ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఖుతుబ్ షాహీ వంశంవారు పాలించినది అంతా దాదాపు ఆంధ్రప్రాంతమే. అందుకే వీరికి ఆంధ్రసుల్తానులు అనేపేరు చరిత్రలోఉన్నది. ఆరోజుల్లో ప్రస్తుతం ఉన్న హైదరాబాదు పట్టణం అప్పుడులేదు. ఈ ఖుతుబ్ షాహీ వంశం మొదటిరాజు ఖులీఖుతుబ్ షా గోలకొండ పట్టణాన్ని రాజధాని చేసుకొని, ఖంభంమెట్టు వరంగల్లు ప్రాంతానికి అధిపతిగా ఉన్న గజపతుల సామంతుడైన సీతాపతిని ఓడించి ఈ ప్రాంతాన్ని వశపరచుకొని తన రాజ్యంలో కలుపుకున్నట్లు చరిత్రకారులు చెప్తారు. అంతేకాక కొండపల్లి, పానగల్లు, మెతుకు (ప్రస్తుత మేదక్), కోయిలకొండ మొదలైన రాజ్యాలను కూడా జయించినట్లు అద్దంకి గంగాధర కవిరచనలు తెల్పుతున్నవి. ఈతని మరణానంతరంవరకూ ప్రస్తుత తెలంగాణా ప్రాంతం అంతా గోలకొండ సామ్రాజ్యం క్రిందికి వచ్చిందని చెప్పవచ్చు. ఈ ఖుతుబ్ షాహీ వంశంలో మూడవరాజు "ఇబ్రాహీం" గోలకొండ దుర్గంచుట్టూ [illegible] ప్రాకారబంధాలు, [illegible] బురుజులు నిర్మించి యున్నట్లు శిథిలావస్థలో మనకు కనపడుతున్న దుర్గాన్ని నిర్మించాడు. ఈరాజు గొప్ప విద్యాంసుడు, మేధావి. తెలుగుభాషలో ఈతనికి అసమాన పాండితీ ప్రతిభ వుండేదని ప్రతీతి. తెలుగుకవులు ఈతన్ని "మల్కిభరాం" అని ప్రశంసించారు. ఈ ఇబ్రాహీంరాజుకు ఆంధ్ర పండితుడు అద్దంకి గంగాధరకవి, తన "తపతీ సంవరణోపాఖ్యానా"న్ని, కందుకూరి రుద్రకవి "నిరంకుశోపాఖ్యానము" నే కావ్యాన్ని, 'సుగ్రీవ విజయము' నే యక్షగానం అంకితం యిచ్చినట్లు, ఈరాజు సేనాపతిగాఉన్న అమీన్ ఖాన్ కు పొన్నగంటి తెలగనార్య విరచితమైన 'యయాతి' చరిత్ర అంకితం యిచ్చినట్లు తెలుస్తున్నది. కూచిమంచి తిమ్మకవి, కందుకూరు వీరేశలింగకవి, సారంగ తిమ్మయ్య మొదలైన ప్రసిద్ధ కవులుకూడా ఈకాలంలోనే తమ అచ్చ తెనుగుకావ్యాలు వ్రాశారు. ఈతని కాలంలో గోలకొండ రాజ్యాన్ని "రెండవ ఈజిప్టు" అని అనేవారని కొందరు చెప్తారు. ఈ యిబ్రాహీం కాలంలోనే "యిబ్రాహీం బాగ్", "పూల్ బాగ్", హుసేన్ సాగర్ చెరువు, బడవల్ ఆనకట్ట మొదలైనవి నిర్మించబడినవి.

కుతుబ్ షా వంశంలో నాల్గవరాజు మహమ్మదుఖులీ ఖుతుబుషా కాలంలో గోలకొండకు ఏడుమైళ్ళదూరంలో ఇప్పుడు "హైదరాబాదు"గా వ్యవహరించబడే పట్టణానికి పునాదులు వేయబడ్డాయి. అంతకుముందు ఈ ప్రదేశంలో చిన్నగ్రామం "భాగ్యనగర్" ఉండేదట. నవాబు తన కుమారుడు హైదర్ పేరుతో హైదరాబాదు నిర్మించాడు. ఈతని కాలంలో మూసానదికి ఆనకట్టకట్టి గోలకొండకు మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు జరిగినవి. ప్రస్తుతం హైదరాబాదులో కనపడే ప్రసిద్ధ కట్టడాలు "చార్మినారు" "మక్కామసీదు" మొదలైనవి ఈ రాజుకాలంలో కట్టినవే. ఈ వంశంలో ఆఖరు రాజు తానీషా. తానీషా కొలువులో మంత్రులుగా ప్రసిద్ధికెక్కిన అక్కన్న, మాదన్నలు, వారి మేనల్లుడు గోపన్న భద్రాద్రిలో శ్రీరామ ఆలయాన్ని కట్టించిన చారిత్రక విషయం అందరికీ తెలిసిందే. తానీషా కాలంలో 1687 లో గోలకొండ ఢిల్లీ మొగలు చక్రవర్తి ఔరంగజేబు వశం అయినతరువాత ఔరంగజేబు దాదాపు యిరవై సంవత్సరాలవరకు బ్రతికివున్నా ఈ దక్షిణదేశం, దక్కన్‌లో సుస్థిరమైనశాంతిని నెలకొల్పలేక పోయినాడనే చెప్పవచ్చు. ఔరంగజేబు మరణానంతరం ఛిన్నాభిన్నమైపోయిన మొగల్ మహాసామ్రాజ్యంలో సామంతులంతా స్వతంత్రులైనారు. దక్షిణదేశంలో సుబేదారుగావున్న ప్రస్తుత నిజాం వంశీయుడు నిజాముల్‌ముల్కు ఆసిఫ్జాకూడా స్వాతంత్ర్యాన్ని ప్రకటించి 1017లో హైదరాబాదుకు రాజయ్యాడు. 1748 లో నిజాముల్‌ముల్కు మరణించిన తరువాత నిజామలీఖాన్, ఆతరువాత సికిందర్‌జాఆసిఫ్‌జా, ఆతని తరువాత 1857 లో "నాసిరుద్దౌలా" వరుసగా రాజ్యం చేశారు. 1857 సైనిక తిరుగుబాటు, బ్రిటిషుప్రభుత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన

—తరువాయి 16వ పేజీలో



# హైదరాబాద్‌లో అమలులోవున్న భూసంస్కరణాలు

## గరిష్ఠ పరిమితి నిర్ణయం - అదనపు భూమి, భూములులేని పేదలకు పంపకం- రక్షిత కౌలుదార్లకు భూమిపై హక్కు మున్నగు విప్లవకర చర్యలు

హైదరాబాద్ రాష్ట్రంలో భూసంస్కరణల కృషి కొనవేగంతో జరుగుతున్నది. దక్షిణ భారతదేశంలోవున్న రాష్ట్రాలలో, భూసంస్కరణల విషయంలో, ముందడుగు వేసిన రాష్ట్రం హైదరాబాదనే చెప్పవలసి వుంటుంది.

హైదరాబాద్ భూసంస్కరణలకు తలపెట్టబడిన కౌలుదారీ - వ్యవసాయభూముల (Tenancy and Agricultural Lands Act) చట్టంలోని ముఖ్యాంశాలివి. (1) భూసంస్కరణల అమలుకు ప్రమాణంగా కుటుంబ కమతాన్ని ప్రవేశపెట్టడం. (2) మక్తాలు తగ్గించి, శిస్తుకు కొన్ని రెట్లుగా మక్తాను నిర్ణయించుట. (3) స్వంత సేద్యానికి వుంచుకోదగిన భూపరిమితిని నిర్ణయించుట. (4) భూగరిష్ఠపరిమితిని నిర్ణయించి, మిగిలిన భూమిని, సక్రమంగా సేద్యంచేయబడని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుట.

స్వంతసేద్యానికి వుంచుకోదగిన భూమిని పరిమితం చేసినందువల్ల కౌలుదార్లకు ఎక్కువ రక్షణ కల్గుతుంది. మక్తాలు తగ్గించుటకు, సేద్యంచేయని భూస్వాముల పీడనుండి కౌలుదార్లకు రక్షణ కల్గించుటకు దీనివల్ల అవకాశం కల్గుతుంది. రక్షిత కౌలుదార్లు, మామూలు కౌలుదార్లు చెల్లించవలసిన మక్తాలు నిర్ణయించబడినవి. చెల్లించవలసిన మక్తా భూస్వామి - కౌలుదారు కలసి నిర్ణయించుకొన్నదిగా వుంటుంది. ఏదైనా వివాదం వచ్చినప్పుడు, మాగాణి, చాల్కా-భూముల శిస్తుకు నాలుగు రెట్లకు మించకుండాను, మెట్టయితే ఐదు రెట్లకు ఎక్కువగాకుండాను వుండాలి. మాగాణిభూముల పంటలో నాల్గవవంతుకు మించకుండాను, మెట్టలో అయిదవ భాగానికి మించకుండాను వుండాలి. దీనివల్ల భూస్వామి తనభూమిని స్వంతసేద్యానికి వుంచుకోవడమో లేక కౌలుదారుకు అమ్మివేయడమో చేయవలసి వుంటుంది. ఇదిగాక సులభమైన షరత్తులలో భూమిపై హక్కును సంపాదించే అవకాశంగూడా కౌలుదార్లకువుంది. ఈ చట్టం భూమిదున్నేవాడికి భూమిపై హక్కు కల్గించే ఆశయంతో చేయబడింది.

హైదరాబాద్ కౌలుదారీచట్టంవల్ల, తాము సాగుచేస్తున్న భూములను వారు కొనుక్కునే హక్కును రక్షితకౌలుదార్లకు కల్గుతున్నది. ప్రభుత్వ లెక్కలప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో 6,20,000 మంది రక్షిత కౌలుదార్లువున్నారు. ఇప్పటివరకు 13 వేలమంది రక్షితకౌలుదార్లు–1,41,000 ఎకరాలను కొనుక్కున్నారు. రక్షిత కౌలుదార్లకు భూమిని అమ్మేట్టు ప్రోత్సహించడమే ప్రభుత్వ వుద్దేశ్యం. పై అంకెలనుబట్టి రక్షిత కౌలుదార్లు భూమిని కొనుక్కునే కార్యక్రమం చాలమందకొడిగావున్నట్లు తెలుసుకోవచ్చు. దీనికి చాల కారణాలున్నాయి. అందువల్ల, రక్షితకౌలుదార్లస్థితి బాగుపరచడానికి, వారికి భూమి చెందేట్టు చూడడానికి ప్రభుత్వం కొన్నిచర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. అందువల్ల ప్రభుత్వం ఈ చట్టంలోని 38–E సెక్షన్ను కొన్ని పరిమిత ప్రాంతాలలో అమలు జరిపింది. ఈ సెక్షన్ అమలు జరిపినందువల్ల, రక్షితకౌలుదార్ల స్వాధీనంలో వుండి, వాటిని భూస్వాములనుండి కొనుటకు హక్కు కలిగిన భూములు రక్షితకౌలుదారుకు స్వాధీనమై, అతనికి వాటిమీద హక్కు ఏర్పడుతుంది. అభివృద్ధిదాయకమైన యీ సూత్రాలు ఖమ్మం, ఔరంగాబాద్ జిల్లాలలో, వరంగల్ జిల్లాలోని ములుగ్ తాలూకాలో, గుల్బర్గా జిల్లాలోని యాదగిరి డివిజనులో అమలు జరుపబడినవి. రక్షితకౌలుదార్లుగా వుండి, భూమికిస్వంతదార్లు అయ్యేవారు ఖమ్మం జిల్లాలో 6,000; ఔరంగాబాద్ జిల్లాలో 12,000; ములుగ్ తాలూకాలో 1,707 మంది వున్నారు. దాదాపు 1,30,000 ఎకరాల భూమి యీ విధంగా యీ రక్షితకౌలుదార్లకు చెందుతుంది.

తాముచేస్తున్న భూమిపై, కౌలుదారుకు హక్కు కల్గించడంలో వుద్దేశ్యం కేవలం సంవత్సర సంవత్సరం మక్తాచెల్లించే బరువును అతనికిలేకుండా చేయడమే గాదు. సమాజంలో అతనికొక గౌరవస్థానాన్ని కల్గించుటకు, భూమికి స్వంతదారనే ఆత్మాభిమానాన్ని కల్గించి, ప్రోత్సహించడంగూడా ప్రభుత్వ ఆశయమైవున్నది. తాముచేస్తున్న భూమి తమదికావాలనే వాంఛ వేళ్ళు పాతుకొనిపోయివున్నది. వీరి యీ వాంఛ నెరవేరడంవల్ల కౌలుదార్లకు సంతృప్తి కల్గుతుంది. కాని దీనికి కొన్ని పరిమితులున్నాయి. ఈ భూస్వామ్యాన్ని కల్గించడం, కౌలుదారీ విధానాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోవచ్చు. భూస్వామి, కౌలుదారు ఒకే సాంఘిక, ఆర్థికపరిస్థితుల్లోవుండి, భూమి మక్తాసంపాదించుకునే వుద్దేశ్యంతో గాక, తాత్కాలికంగా కౌలుకివ్వబడినపుడు, అలాంటి భూస్వాముల హక్కులను నమ్మకేయడంగాని, భూములు అమ్మివేయమని నిర్బంధించడంగాని సాధ్యపడదు. అందువల్ల యీలాంటివాటిని మినహాయించవలసివుంది.

కౌలుదార్ల అంతస్తు పెంచడంతోపాటు, ఈ ప్రాంతంలో భూగరిష్ఠ పరిమితులగూడా నిర్ణయించడం ఒకసారి అమలుజరుగుతున్నది. కేవలం భూస్వామ్యాన్ని గరిష్ఠ హద్దు తరగతులమధ్య ఎంత తారతమ్యం వుండేది బోధపడుతుంది. పై అంతస్తులో నూటికి ఒక్కరుగావున్న భూస్వాముల స్వాధీనంలో, మొత్తంభూమిలో నూటికి 11. 4 వంతుల భూమివున్నది. ఇక అడుగునవున్న రైతులలో నూటికి 59 మంది, ప్రామాణిక భూపరిమితి కూడా లేకుండావుండి, మొత్తంభూమిలో నూటికి 18 వంతులకంటే తక్కువ కలిగి వున్నారు. భూమిమీద స్వామ్యం కలిగిన వారి కలపటి సరాసరి భూపరిమితి 17 1/5 ఎకరాలు వుండగా, పెద్ద కమతాల సరాసరి పరిమితి 415 ఎకరాలు. వీరుగాక అసలు భూమంటూ లేని వ్యవసాయకూలీలు లక్షలమంది వున్నారు. అందువల్ల భూమికి గరిష్ఠపరిమితి నిర్ణయించి, మిగతే భూమిమీద పెత్తనాన్ని ప్రభుత్వం తీసుకోవడమో, లేక మిగిలివున్న భూమిని స్వాధీనంచేసుకొని చిన్నరైతులకు, భూములు లేనివారికి పంపకముద్వారా యీ తారతమ్యాలను తగ్గించవలసి వుంది.

## రైత్వారీ పద్ధతిలోని లోపాలు

- భూమి స్వాధీనం ఒకరిదైతే పట్టా వేరొకరిది!
- భూమి ఎవరిదైందీ, విస్తీర్ణం ఎంతైందీ, శిస్తు ఎంతైనదీ- గ్రామాధికార్లు చెప్పేదే వేదం!
- అబంధరగా వున్న రివిన్యూ లెక్కల సంస్కరణ

హైదరాబాద్ భూసంస్కరణలచట్టం ఇకముందు కొనేభూమికి పరిమితిని సూచించడమేగాక, ప్రస్తుతంవున్న భూగరిష్ఠ పరిమితిని కూడా నిర్ణయిస్తుంది. భూగరిష్ఠ పరిమితి కుటుంబ కమతానికి 4½ రెట్లుగా నిర్ణయించబడింది. కుటుంబ కమతమంటే ఏ స్థానిక ప్రాంతములోనైనా సంవత్సరానికి 1000 రూపాయల విలువగల ఆదాయమిచ్చే భూమిగా నిర్వచించబడింది. గరిష్ఠపరిమితి ఎకరాలలో నిర్ణయించబడింది. ఈ విధంగా కుటుంబ కమతాలను, వివిధప్రదేశాలలో భూస్వామి తనస్వాధీనంలో వుంచుకోదగిన భూపరిమితులను నిర్ణయించిన తరువాత, యీ భూస్వాముల స్వాధీనంలో ఎక్కడ ఎంత భూమివుండేది, దాని స్వభావం తెలుసుకోవలసిన అవసరం కలిగింది. భూమి సెన్సస్ సేకరించుటద్వారా, యీ పని పూర్తి చేయబడింది. ఇదిగాక 1954 హైదరాబాదు పెద్దకమతాల పరిశీలన రూల్సునుసరించిగూడా లెక్కలు సేకరించబడినవి. దీని ననుసరించి 18 వేల మంది పెద్ద భూస్వాములు తమకుంటే భూమి వుందని తెలియజేశారు. వీటినిబట్టి 75 లక్షల ఎకరాలు యీ పెద్దభూస్వాముల స్వాధీనంలో వున్నట్టుతేలింది. వీరిలో వారి స్వంత సేద్యానికి [illegible] లక్షల ఎకరాలు అనుమతించవచ్చు. [illegible] ప్రభుత్వం తీసుకొని భూమిలేనివారికి పంచవచ్చు. తక్కువ 40 లక్షల ఎకరాలు యీ

—[illegible] 13వ పేజీలో




Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies, P. B. No. 109, VIJAYAWADA-1.

# ఆశీర్వదించు ప్రభూ! ఆశీర్వదించు!

భగవాన్!

భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్క పోరాటంతోనే రాలేదు. అది మహాత్ముని అనుదిన ప్రార్థనలతో సహితం వచ్చింది.

అందుకే ఆనాడు...

అఖండ భరతఖండానికి అహింసా శక్తితో స్వాతంత్ర్యం సిద్ధించిన నాడు...

బాపూజీ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఆ స్వాతంత్ర్యాన్ని రక్షించమని నిన్ను అర్థించాడు.

భగవాన్!

దేశ స్వాతంత్ర్యం నిమిత్తమై సల్పినంత మహత్తరమైన పోరాటం కాకున్నా ఆంధ్ర ప్రదేశ్ అవతరణకై శాంతియుతమైన సమరం జరిగినదన్న సత్యాన్ని చరిత్రకారుడు ఒప్పుకొంటాడు.

ఆ మహా యజ్ఞంలో తన కవోష్ణ రక్తాన్ని ఆజ్యంగా పోసి తన ఆత్మనే సమర్పించుకొన్నాడు శ్రీరాముడు.

ఆ మహనీయుడు నేడు నీ సాన్నిధ్యంలో ఉన్నాడు.

అలాంటి మహానుభావుల త్యాగ సంపదతోనూ విశాలాంధ్ర ప్రజల ప్రత్యేక ప్రార్థనలతోను ఈ సుముహూర్తమున అవతరించినది ఆంధ్ర ప్రదేశము.

భగవాన్!

వసుధైక ప్రభుత్వ వాంఛితులకిది తొలి వరం. ఎన్నడో ఒకనాడు ఈ భూగోళం మీదనున్న సరిహద్దు గీతల ప్రాధాన్యం తగ్గిపోవచ్చు. ఆనాడు నిఖిల మానవాళికంతా ఒకే ప్రభుత్వం నిర్మింపబడవచ్చు. ఇది నాయిల్లు ఇది నాఊరు ఇది నారాష్ట్రం ఇది నాదేశం అనే సంకుచితమైన భావాలనుండి మానవుడు విముక్తి నంది... భూగోళం నాయిల్లు ఆకాశం నాగొడుగు సూర్యుడు నాదీపం అనే సువిశాలమైన దివ్య భావనా జగత్తులో విహరించవచ్చు.

భగవాన్!

అలాంటి మహోజ్జ్వలమైన భవిష్యత్తుకు విశాలాంధ్ర మహోదయం నాందీవాచకాన్ని పల్కేటవిధంగా ఆశీర్వదించవూ...

భగవాన్!

ధరణిదేవి ముద్దుబిడ్డలు వాగ్దేవతలు.

ఆమె పొత్తిళ్లలో పెరుగుతూ అనుదిన ప్రవర్ధమానమవడానికేర్పడినవే భాషా రాష్ట్రాలు కాని అలనాటి రాజరికాల పునరుద్ధరణకు మాత్రం కావుగదా!

భగవాన్!

ఆ పరమసత్యాన్నే గోదావరి ఘోషిస్తోంది. కృష్ణ పాడుతోంది. పినాకిని ఆలాపిస్తోంది.

భగవాన్!

ఈ విశాల విశ్వంలో ఒక్కొక్క భాష మాట్లాడేవారు ఒక్కొక్క కుటుంబం.

అలాంటి కుటుంబాలలో తెలుగువారిదొక కుటుంబం.

భగవాన్!

కుటుంబవిచ్ఛిన్నాలెంత బాధాకరాలు. నేటి సంక్రాంతినా నా కుటుంబంలో తగవులు సమసి [illegible], పెద్ద పెద్ద

భగవాన్!

నాలుగు కోట్ల జనాభాగల నా పెద్ద కుటుంబంలో [illegible]ంటి పెద్దలంతా ఎప్పుడూ కలహించుకోకుండుదురుగాక!

సేద్యం సాద్యం మానుకోవడంవదలి...

బిడ్డలకు చదువూ సంధ్యా గమనించడం మాని...

ఇంత జనానికీ వస్తులేకుండా కూడూగుడ్డా లభించేదెట్లాఅనే దిగులు లేకుండా...

ఎప్పుడూ ఏదో పేచీలుపడుతుంటే సంసారం ఎట్లా గట్టెక్కుతుంది భగవాన్!

భగవాన్!

తెలుగు బిడ్డలలోనున్న పోటరితనాన్ని తొలగించు.

ఆంధ్రులలోనున్న దారిద్ర్యాన్ని నిర్మూలించు.

స్వార్థంకోసం పరిశ్రమించకపోవడం ఎంత దారుణం.

భగవాన్!

నా తెలుగు కుటుంబంలో అలాంటివారి ఆటలను సాగనివ్వకు.

ఎప్పుడు? ఏనాటికి? భగవాన్ నా తెలుగు మాగాణమంతా ఒక్కటే కుటుంబమని ప్రతి మానవుడూ అనుకొంటాడు?

భగవాన్!

ఆ నాడుకదా ఆనందపడవలసిన ప్రమేయం ఉంటుంది.

భగవాన్!

నీ కరుణాపూరితమైన దృష్టిని నా తెలుగు నేలపై ప్రసరించు.

ఒక్కొక్కరి గుండెలను అమృత భాండాలతో నింపు.

భగవాన్!

ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకోవూ...

పోతన అందుకే నిన్ను ధ్యానంచేశాడు. వేమన ఆపరమోద్దేశంతోనే జీవించాడు. మొల్ల తదాశయసిద్ధికే కీర్తించింది. త్యాగయ్య కంఠంపై అదొక రతనాలదిన్నె.

నా ప్రాంగణంలోని ప్రతిపుష్పం వెలుగుల దివ్వె.

భగవాన్!

ఇక్కడి శిలాస్తంభం శాంతిగానం చేస్తోంది.

ఇక్కడి మహావృక్షం దివ్యవరాలను ప్రసాదిస్తోంది.

ఇక్కడి పిల్లవాగైనా గంగాతరంగమే.

భగవాన్!

ఈ శుభతరుణంలో నిన్ను ధ్యానిస్తున్నాను. భక్తితో అంజలిఘటించి కీర్తిస్తున్నాను.

నా ఆంధ్రజనని లక్ష్మినుండి నాగార్జును ప్రసాదించుగాక.

ఆంధ్రులు విజ్ఞాన వియత్తలంలో ధ్రువులగుగాక.

సాహిత్య ప్రపంచంలో అగ్రపీఠమలంకరించుగాక.

శాంతిపథంలో పురోగామియగుగాక!

తెలుగువాని ధాన్యాగారం తరగనిదై అక్షయమగుగాక!

భగవాన్!

ప్రసరించు తండ్రీ నీ కరుణాదృష్టులను.

అదో...ఆనంద నందన విశాలాంధ్ర మవతరించినది.

ఆశీర్వదించు ప్రభూ!

ఆశీర్వదించు!



## అమరజీవీ! జోహారు

అస్తమించినావా
అమరజీవి! శ్రీరామా!
తరుణదేహయష్టి వ్రేల్చి
నిరశనాగ్ని గుండంలో॥

కపురమైన నీ బ్రతుకుకు
కపురారతు లెత్తినారు
తెలుగుజాతి నీ పేరున
వెలిగించును తెలుగుజోతి॥

భరతజాతి నీ కోసం
పొరలి పొరలి శోకించెను
కరగిపోయె జవహరులాల్
పరమమూర్తి నీ మృతి విని॥

వెల్లివిరిసె నీ త్యాగం
తల్లడిల్లె ఢిల్లీపురి -
గాంధిగురువు వెల్గించిన
ఇంధనమా! జోహరు!

—పైడిపాటి సుబ్బరామశాస్త్రి

అజ్ఞానాన్ని పారద్రోలు.

భగవాన్!

నేటినుండీ ప్రతివానిలోనూ ఒక బ్రహ్మాండమైన దీక్షను ప్రసాదించు.

భగవాన్!

ఎందరో మహాత్ములు మరెందరో మహానుభావులు అవతరించిన ఈ దేశంలో స్వార్థాన్ని ఇంకా ఉంచుతున్నావెందుకూ?

తొలగించు భగవాన్! తొలగించు.

కోటానుకోట్లు ద్రవ్యాన్ని... లక్షలాది ఎకరాలను మానవులలో కొందరు తమ

ఆ మహోత్తరమైన వాంఛతోనే నిన్ను గానం చేశాడు.

పవిత్రత్రయం కోరిన కల్యాణమదే. అష్టదిగ్గజాల మహాప్రయత్నమదే;

భగవాన్!

"ఎందరో మహానుభావులు" అందుకే కీర్తించినారు.

మహాత్ములందుకే జీవించినారు. మహాకవులా ఫలాన్నే ఆశించినారు.

భగవాన్!


విశాలాంధ్రం త్యాగభూమి, ఈ భూగో


వీనస్ బుక్ హౌస్
బుక్ పబ్లిషర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు
(రాజవీధి టర్నింగ్)
* * * *
గ్రంథాలయాలకు కావలసిన సమస్త పుస్తకములు - కాలేజి - హైస్కూలు - ఎలిమెంటరీస్కూళ్ళ పుస్తకాలు స్టేషనరీ వస్తువులు అమ్మబడును.

పసిరికలు -
- కామెర్లు
భయపడ పనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

అందాన్ని - ఆనందాన్ని
రెంటినీ యివ్వగలరు

గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్న బజారు - నెల్లూరు.




# ఆంధ్రభావతరంగాలు

శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గం, 12 మంది సభ్యులతో, ప్రమాణస్వీకారం చేసింది. ఇందులో 7 మంది ఆంధ్రరాష్ట్రీయులూ, 5 మంది తెలంగాణావారు. తర్వాత మరి ముగ్గురు మంత్రులు చేర్చబడవచ్చునని తెలుస్తున్నది. డిప్యూటీమంత్రుల విషయం కూడా తర్వాత ఆలోచించబడుతుందట.

★

1 తేది హైదరాబాదులో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు వీరు. (1) నీలం సంజీవరెడ్డి (2) కళా వెంకటారావు (3) పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి (4) బులుసు ప్రభాకర పట్టాభిరామారావు (5) కాసు బ్రహ్మానందరెడ్డి (6) గ్రంధి వెంకటరెడ్డి నాయుడు (7) దామోదరం సంజీవయ్య (8) కొండా వెంకటరంగారెడ్డి (9) వల్లూరు బసవరాజు (10) జాస్తి వెంకటనరసింగరావు (11) మందుముల నరసింగరావు (12) నవాబ్ మెహిదీనవాజ్ జంగ్.

★

కులరీత్యా చూస్తే మంత్రివర్గ నిర్మాణం యీ విధంగా ప్రాతినిధ్యం వహిస్తుంది. రెడ్లు 4, బ్రాహ్మలు 3, కమ్మ 1, తెలగ 1, వెలమ 1, ముస్లిం 1, హరిజన 1. రాబోయే మంత్రులు ఏఏకులాలకు చెందుతారో తెలియదు.

★

ప్రస్తుతం ప్రమాణ స్వీకారం గావించిన పేర్లనుబట్టి, యిది ఏకముఖా మంత్రివర్గంగా భావించవచ్చు. గోపాలరెడ్డిగారిని బలపరచిన వారు ఒక్కరూ లేరు. గోపాలరెడ్డి వర్గంవారే గాక, ప్రజాపార్టీకికూడా మన్నా జట్టబడింది.

★

గోపాలరెడ్డిగారిని మంత్రివర్గంలోకి తీసుకొనుటకుకూడా బ్రహ్మాండమైన ప్రయత్నం జరిగింది. కాని వారు నిరాకరించుటద్వారా ఎంతో నీతిగా, నిజాయితీగా, ప్రవర్తించారు.

గోపాలరెడ్డిగారిని మంత్రివర్గంలో చేర్చుకోవడంలో సంజీవరెడ్డి వర్గంవారు బ్రహ్మాండమైన ఎత్తువేశారు. గోపాలరెడ్డిగారిని ఏలాగైనా లచ్చన్న, చంద్రమౌళి వర్గంనుండి చీల్చివేయాలనేది వారి వుద్దేశ్యం.

★

మంత్రిత్వాన్ని స్వీకరించకుండా గోపాలరెడ్డిగారు తనబలాన్ని, గౌరవాన్ని పెంచుకున్నారు; తన వర్గీయులలో ఆత్మవిశ్వాసం చెడకుండా, వారి అభిమానాన్ని పొందారు. ముందునుండి యింత గట్టితనముంటే, ఎన్నికలలో మరోవిధంగా జరిగేఅవకాశం వుండేది కాదుగదా!

★

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వం లేకుండడం పెక్కుమందికి ఆశాభంగం కల్గించింది. సుబ్బారెడ్డిగారికి యిది కొరత అని మేము భావించంగాని, వారి అనుచరులకు తీరని నిరుత్సాహాన్ని కల్గించింది. పలుకుబడి, పర్సనాలిటీ, గౌరవ, సామర్థ్యం కలిగి, పరిపాలనలో మంచిపేరు తెచ్చుకొన్న వ్యక్తి మంత్రివర్గంలోకి తీసుకోబడకుండా, అన్ని విషయాల్లో పెత్తనం చేసుండే బ్రహ్మానందరెడ్డిగారికి స్థానం కల్పించడం, ఘోరమనే చెప్పవలసివుంటుంది. మంత్రుల నిర్ణయమే యింత అపసవ్యంగావుంటే, యిక పాలన ఎంత బాగ వుండబోతుందో చూడండి!

—


## దేవాలయపనికి టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయడమేమనగా:- కొవ్వూరుతాలూకా గండేపల్లి గ్రామములో యుండే శ్రీ ఉదయుకశేశ్వరస్వామి వగైరా వార్ల దేవస్థానములలో యీ దిగువ కనుపరచిన కట్టడములకుగాను సీలువేసిన టెండర్లు ఈ ప్రకటన వెలువడినప్పటినుండి 12-11-56 తేది, పగలు 1 గంటవరకు దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకోబడును. టెండరు దాఖలుచేయువారు ప్రతి టెండరు దరఖాస్తుతోను రూ 500/-లు డిపాజిటు చెల్లించవలయును. లేనిచో అంగీకరింపబడదు. ఇతర విషయములు ఎస్టిమేట్లు వగైరా దేవస్థానముల ఆఫీసులో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారివల్ల తెలుసుకోవచ్చును.


1. శ్రీ ఉదయుకశేశ్వరస్వామివారి దేవస్థానం ప్రహరీ గోడలు ఎర్రని కెల్లా చేయుట. రూ 6125/-
2. కల్యాణమండపము కట్టుట రూ 5050/-
3. వాహనమండపము కట్టుట రూ 2500/-

—ఎ. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు - హైదరాబాద్

# కళాకాంతులను వెదజల్లే చరిత్రప్రసిద్ధమైన జంట నగరాలు — హైదరాబాద్, సికిందరాబాద్



ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు

ఒకేచోట జంటనగరాలుండడం గొప్ప విశేషమేకాక, చాల అరుదైన విషయంకూడ. చరిత్రప్రసిద్ధమైన, ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరం హైదరాబాదు, సికిందరాబాదులు జంటనగరాలుగా, మూసీనదిగట్టులకిరువైపుల వెలయుచూ, కళాకాంతులను వెదజల్లుతూ, సుందర మనోహర దృశ్యములతో అలరారు చున్నవి. ఇట్లనే ఒకేవదియొడ్డున నిర్మింపబడిన పట్టణాలు – రోమ్, పారిస్, లండన్ నగరాలు మాత్రమే. ఈ రెండు నగరాలమధ్య "హుస్సేన్‌సాగర్" వుంటూ, వాటిని రెండు ప్రత్యేక ప్రాంతాలుగా విభజించుచున్నది. ఇవి సముద్ర మట్టానికి 2000 అడుగుల ఎత్తున వున్నవి. 17.20 అక్షాంశ, 78.290 రేఖాంశ ములమీదనున్నవి. ఈ నగరముల శీతోష్ణస్థితి ఆహ్లాదకరముగానుండును. భూమధ్యరేఖకు సమీపముననుండుటచే వేడిగా నుండవలసినది. కాని సముద్రమట్టమునకు 2000 అడుగుల ఎత్తున వుండుటచే యీ నగరాల వుష్ణోగ్రత వేసవికాలమునందు 69.9° – 91.7° ల మధ్యనుండును. వీటి సరాసరి వర్షపాతము 20 – 30 అంగుళాల మధ్యనుండును. హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరములు దాదాపు 90 చదరపుమైళ్ళ స్థలమును ఆక్రమించుచున్నవి.

## హైదరాబాదు నగరం

ఆంధ్రప్రదేశ్ రాజధానియైన హైదరాబాదు నగరము, విస్తీర్ణతను, జనసంఖ్యనుబట్టి భారతదేశపు పెద్దనగరాలలో ఐదవ పెద్ద నగరంగా ఎంచబడుచున్నది. హైదరాబాదు వైశాల్యం - 60 చదరపుమైళ్లు, జనాభా - 10,85,772 మంది.

ఢిల్లీ, కాశీ, మధుర పట్టణాలవలె హైదరాబాదు బహుపురాతన మైందీకాదు, అట్లని కలకత్తా, బొంబాయి, మద్రాసులవలె ఆధునిక నగరమూ కాదు. మూసీనది దక్షిణపువైపున, గోలుకొండ పాలకులలో ఐదవ వంశీయుడు మహమ్మద్ కులీకుతుబ్‌షా క్రీ. శ. 1589 లో యీ నగరాన్ని నిర్మించెను. దీనికి మొదట, తన ప్రియురాలు భాగామతిపేర "భాగ్య నగరం" అని పేరుపెట్టబడెను. పట్టణం పెరిగినతర్వాత హైదరాబాదు అని పిలువబడు చున్నది. కుతుబ్‌షాహీరాజులు హైదరాబాదు నగరంలో గొప్పభవనముల నిర్మించుచు పోయిరి. రామణీయక దృశ్యములతో అలరారు, అసమాన శిలాసంపదతో నొప్పారు, కళాకాంతులీను కట్టడములు, ఉద్యానవనములు ఆనగరంలో సర్వత్రా వ్యాపించి యున్నవి.

పట్టణం ఉత్తరదిశగా పెరుగ నారంభించిన తరువాత మూసీనదిపై నాలుగు వంతెనలు కట్టబడినవి. 1591లో చార్మినార్, 1611 లో మక్కామసీదు, 1562లో హుస్సేన్ సాగర్, 1594లో బాద్షాహి అషర్‌ఖానా, మూర్తి దాబాదుమసీదు, 1593లో చార్‌కమానులువంటి ప్రసిద్ధకట్టడములు కుతుబ్‌షాహీవంశ సుల్తానులచే నిర్మించబడినవి. వీటితోడు, ఫతేమైదానము, ఫలక్‌నుమా, సాలార్‌జంగ్ మ్యూజియమ్, ఉస్మాన్‌సాగర్, హిమయత్ సాగర్, మీర్ ఆలమ్ చెరువుకూడ హైదరాబాదులో చారిత్రకప్రసిద్ధమైనవే. ప్రభువాస యోగ్యమగు మందిరములు, చార్‌మినార్‌కు తూర్పువైపు 'బంజారా' కొండల శిఖరాలపై నిర్మింపబడియున్నవి. నైజాము రాజభవనాలు 'పురానీహవేలీ', "చౌమహల్లా" కూడా పేన్నదగిన రాజప్రాసాదములు.

గంభీరమైన ప్రభుత్వ కార్యాలయముల తోడను, శిల్పకళానైపుణ్యములకు ప్రఖ్యాతి గాంచిన రాజప్రాసాదములతోడను, పెద్ద పెద్ద సరస్సులతోడను, వెడల్పయిన రోడ్ల తోడను, రమణీయమగు ఉద్యానవనముల తోడను హైదరాబాదునగరం చూపరులకు కన్నులపండువుగానుండును. ఇచ్చటి వివధవీధులయందు భారతదేశమునందలి వివిధ జాతులవారును, పాశ్చాత్యులును కానవస్తురు. దీనిని కాస్మోపాలిటన్ నగరమనవచ్చును.

మూసీనదికి కుడివైపున అనగా దక్షిణమున హైదరాబాదు ప్రాచీన పట్టణమును, ఎడమ వైపున అనగా ఉత్తరమున నవీన నగరము వున్నవి. కొత్తనగరంలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయములు, రాజభవనములు, పురోద్యానవనములు (పబ్లిక్ గార్డెన్సు) కలవు. "అడిక్‌మెట్టు" ప్రాంతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంవుంది. బంజారాహిల్సు, సోమాజీగూడా, సైఫాబాద్‌లు భాగ్యవంతులుండెడి ప్రాంతములు. ఖైరతాబాదు ప్రాంతమున పురాతన కట్టడములు, నవీనకట్టడాలు కలిసిమెలిసియుండి పల్లెటూరు – పట్నవాస సమ్మిళితవాతావరణంవుండును. ఫతేమైదాన్ నుండి అఫ్జల్‌గంజ్ వరకుపోవు బజారు కలకత్తాలోని క్లైవువీధిని పోలియుండును.

చాదర్‌ఘాట్ ప్రాంతంలో గన్‌ఫౌండరి, నైజామునివసించుచోటు కింగ్‌కోఠి, నైజాము కాలేజి, ఫతేమైదాన్ గలవు. మూసీనదిఒడ్డున హైకోర్టు, సిటీకాలేజి, ఉస్మానియా హాస్పిటల్, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ కలవు.

శాసనసభా భవనం, అజంతామండపం, హెల్త్ మ్యూజియం, పబ్లిక్ మ్యూజియం, సెంట్రల్ లెబొరేటరీ, సాలార్జంగ్ (నేటిరాజ భవనం) నగరంలోని ముఖ్య ఆకర్షణలై యున్నవి. హిమయత్‌నగర్, సైఫాబాద్ నాగరిక ప్రాంతాలు. నగర ఉత్తరభాగమున, దక్షిణాది రాష్ట్రపతినిలయం "బొలారాం" కలదు. ఎక్సిబిషన్ గ్రౌండ్సు, గాంధీభవన్‌లు కూడ దర్శనీయములే.

## సికింద్రాబాదు నగరం

ఇది మూడవ నైజాము సికిందర్‌షాచే నిర్మించబడెను. క్రీ. శ. 1806 లో సైన్యసహకార పద్ధతిప్రకారం బ్రిటిష్ సైన్యములిచ్చట విడసెను. సికింద్రాబాదులోని నేటి బజారులన్నీ బ్రిటిష్‌వారి సౌకర్యముల కేర్పరుపబడినవే. ఇదిగొప్పవ్యాపారకేంద్రము. సెంట్రల్ రైల్వేవారి డివిజనల్ హెడ్‌క్వార్టర్సు కార్యాలయము ఇక్కడగలవు. ఇచ్చట భారతసైన్యము, వైమానిక శాఖకు చెందిన శిక్షణకేంద్రములుకూడ కలవు. బేగంపేట విమానాశ్రయంకూడ సికింద్రాబాదులోనిదే. ఇక్కడనుండి హైదరాబాదుకు బస్సులు లోకల్ రైళ్లు కలవు. సికిందరాబాదుకు రు.18 లక్షల ఆదాయంకల కార్పొరేషన్ వుంది. అక్కడ ఒక అంటువ్యాధుల ఆసుపత్రికూడ కలదు.

ఈ జంటనగరములు మహాంధ్రలో ప్రముఖపాత్ర వహిస్తూ, చిరకాలం వర్ధిల్లి, చరిత్రప్రసిద్ధి నొందుగాక!



హైదరాబాద్‌లోని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యాలయం

QUICK & CLEAN
BLOCK MAKERS



NEWTON & CO.,
80 Wallajah Road
Mount Road - Madras-

అన్నిరకాల
ప్రింటింగు
పనులకు
జమీన్ రైతు ప్రెస్
నెల్లూరు

కావలెను
* * *
మంచి వంశమునకు చెందిన తరగి పొట్ట నము గలిగిన ఆల్ సీపర్ కన్య (మగది) కావలెను. వయస్సు, జాతి, ఫోటోగ్రాఫు, తో క్రింది అడ్రసుకు పంపవలెను.
బాక్సు నెం 109 c/o,
జమీన్ రైతు – నెల్లూరు

అపరేషను లేదు – భయంలేదు
పథ్యంలేదు – గ్యారంటీచికిత్స
రాయ్ ఎలెక్ట్రిక్ వైద్యచికిత్స
వరిబీజములు - బుడ్డలు - అండవాతము - మూలవ్యాధి - బూటీ - భగరంధ్రములకు
యస్. వి. రాయులు
(గోల్డ్‌మెడలిస్టు) హాస్పిటల్ రోడ్డు—నెల్లూరు

40 సంవత్సరముల అనుభవముగల
కుష్ఠు * బొల్లి
సమస్త చర్మవ్యాధులకు గ్యారంటీచికిత్స
క్యాన్సర్ మందులు - కేట్లాగు - సలహా - వుచితం
టి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)
H.O. గోపాలపురం - తూర్పుగోదావరిజిల్లా

నారసింహ లేహ్యం


బంగారుతో చేరినది. మేహము, నీర్కావి, నిస్సత్తువ, శుక్లనష్టం అతిమూత్రమును హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును.
20 తులా డబ్బీ రు. 3-4-0 లు, పోస్టేజి రు. 1-1-0 లు. మా క్యాటలాగు ఉచితం.
పి. ఇ. ఏ. అండ్ కో.,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా

పక్షవాతమునకు
PARALYSISCURE (Regd.,)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తి చేస్తుంది దిగులుపడవలదు. వారంమందు 8-12-0
బొమ్మా జితేంద్ర
(బొమ్మా శేషయ్య కుమారులు)
నెల్లూరు

చిత్తరంజన్
చర్మరోగములకు
చిత్తరంజన్ డిపో నెల్లూరు





# ఆంధ్రప్రదేశ్ అవతరణతో అన్నీ తీరినట్లుగాదు

## ప్రజల త్యాగాలు, పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానంతో ఏర్పడిన మన రాష్ట్రం అభ్యుదయ మార్గంలో నడిచినప్పుడే, వారి ఆత్మకి శాంతి!

**శ్రీ జి. సి. కొండయ్య**

నవంబరు 1. ఆంధ్రుల చరిత్రలోనే గాదు. భారతదేశ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టం. భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలకు పునాది పడింది ఆంధ్రుల రక్తతర్పణంతోనే. స్వర్గీయ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం నుండే భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణం ప్రారంభమైంది. ఆంధ్రుల చిరకాలవాంఛ సాధనలో ఒక విశిష్టవిప్లవాత్మకమైన చరిత్రలో పునాదులు పడ్డాయి. కేంద్ర ప్రభుత్వం విధిలేక లొంగి భాషాసూత్ర పరిశీలనకు ఒక కమిటీని వేసి - దేశ వ్యాపితంగా ఒక పద్ధతిని చేపట్టక తప్పలేదు. తర్వాత బహు భాషా వాదంతో పరస్పర విరుద్ధవర్గాలను గడంగినా - ఒక విధానమును సృష్టించిన ఆంధ్రుల చరిత్ర సువర్ణాక్షరాలతో భవిష్యత్తు లిఖిస్తుంది.

ముక్కోటి ఆంధ్రులవాంఛ అయిన ఆంధ్రప్రదేశ్ నేటికి వాస్తవమైంది. ఆంధ్రప్రదేశ్ వైశాల్యం 1,06,699 చదరపు మైళ్ళు. పెద్దరాష్ట్రాలలో మనది ఒకటి. భారతదేశ భూభాగంలో మన రాష్ట్రం 12 వ వంతు. జనాభా 3 కోట్లా 12 లక్షలా చిల్లర. జనాభాలో మనది నాలుగవరాష్ట్రం.

ఆంధ్రప్రదేశ్ భూమి 6,77,20,400 ఎకరాలు. ఇందులో సాగయ్యేది 2,90,16,100 ఎకరాలుమాత్రమే. ఇందులోనూ నీటిపాసు 62 లక్షల చిల్లరమాత్రమే. ఆంధ్రప్రదేశ్‌కు కావలసినంత అటవీసంపదవుంది. 1,47,54,500 ఎకరాల అడవి.

ఖనిజ సంపదలో మనరాష్ట్రం ప్రధానమయింది. కావలసినంత నదీజలాలు మనకు వున్నాయి. గోదావరి, కృష్ణ, పెన్న, తుంగభద్ర, వంశధారలే కాకుండా, అనేక వుపనదులు మనకున్నాయి. మనభూమిలో దాగిన ఖనిజసంపదను, నీటిలోవున్న వుత్పత్తి శక్తిని చక్కగా వుపయోగించుకొంటే – ఆంధ్రప్రదేశ్ ఒకసంపదనిలయం అవుతుంది. వున్న భూమిలో 100 కి 42 వంతులు మాత్రమే సాగులో వుంటే, అందులో 21 వంతు మాత్రమే నీటిసాగుక్రిందవుంది. దీనినిబట్టి మనకున్న సాగుకు లాయకైనభూమిలో సగం కూడా సాగుచేయటంలేదని, అందులో నాలుగవ వంతుకూడా నీటిక్రిందలేదన్న విషయం స్పష్టం. ప్రతి 1000 కి వ్యవసాయంపై 674 మంది ఆధారపడి బ్రతుకుతున్నా ఇందులో 100 కి 30 వంతుల జనాభాకు భూమిలేదు. మిగిలినవ్యవసాయకులకు తగినంత భూమిలేదు. అందువలన ప్రాజెక్టులు, పరిశ్రమల వుపయోగం జనాభాకంతా చెందాలంటే భూసంస్కరణలు అత్యవసరం. కనీసం భూపరిమితి ఏర్పరచి, మిగిలిన భాగమును ఇతరుల కప్పగించడం మినహా భూ విషయంలో మరో పరిష్కారంలేదు.

ఇక ఇనుము, మైకా, బొగ్గు మరెన్నో ఖనిజాలు మన భూగర్భంలో వున్నప్పటికి వాటిని తగినంతగా వినియోగించుకోవడంలేదు. ఇందుకు ప్రభుత్వం విశాల పథకాలు వేసి పని సాగించాలి. గ్రామసీమలలోని నిరక్షరాస్యులలో పెరుగుతున్న నిరుద్యోగం ఇట్లా కొంత తగ్గించుతూ, సంపదను పెంచవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లోవున్న పరిశ్రమలు విదేశీ పెట్టుబడితో నడుస్తున్నాయి. అందువలన లాభాలు విదేశాలకు చేరుతున్నాయి. ఈ పరిశ్రమలపైవచ్చే లాభం రాష్ట్రాభివృద్ధికి చేకూరాలంటే, వాటిని జాతీయం చెయ్యటమే గాక, అత్యవసరమైన అనేక పరిశ్రమలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహము ఇవ్వాలి.

విద్య ఆరోగ్యంలో మన రాష్ట్రం వెనుక పడివుంది. ఆంధ్రప్రదేశ్‌లో 643 మాత్రమే వైద్యశాలలు వున్నాయి. ఇందులో కనీసం సగం పేరుకుమాత్రమే హాస్పిటల్సు. మూడు కోట్లపై చిలుకున్న మన జనాభాకు డాక్టర్లు 1196 మంది మాత్రమే. ఇట్లా మన వైద్య సౌకర్యం ఎంత అధ్వాన్న స్థితిలోవుందో విదితం. విద్యలోకూడా మన రాష్ట్రం ముందుకు సాగలేదు. వున్న స్కూళ్ళు ధనలోపంతో కొన్ని మూతపడటం, వుపాధ్యాయులు తక్కువ జీతంతో అసంతృప్తి చెందడం అందరమూ ఎరిగినదే.

రహదారులలోకూడా మనది వెనుకంజే. ఇంతకీ మనకు 2000 మైళ్ళు మాత్రం రైల్వే లైనుంటే, అందులోకూడా మీటర్ గేజ 12 వందల మైళ్ళు. రోడ్ల సౌకర్యం ఎంతో కావాలి. అనేక వంకలు–వాగులపై వంతెనలు లేవు. మనకు 600 మైళ్ళ సముద్రతీరమున్నా ఒక్క విశాఖపట్టణమే కొస్త పెద్ద రేవు. అందువలన సముద్రంవుండీ మన సరుకు రవాణా మద్రాసు రేవునుండే సాగడం ఒక లోపంగా నిలచిపోయింది. విద్యుచ్ఛక్తి మన దేశంలో మనిషి 1.కి సగటున 14 యూనిట్లు వాడితే, ఆంధ్ర ప్రదేశ్‌లో మనం తల 1.కి 4 యూనిట్లు మాత్రమే వాడుతున్నాం. విద్యుచ్ఛక్తిలో మన దేశమే వెనుక పడిందనుకొంటే–అందులో మన రాష్ట్రం ఎంత వెనుక వుందో చూడండి!!

ఇట్లా వరుసన మన ఆంధ్రప్రదేశ్ సిరి సంపదల వివరాలలోకెళ్ళితే కడుపుచించి కాళ్ళమీద వేసుకొన్నట్లుండడమే గాక, ఈ వ్యాసం పెద్దదవుతుందనే సంగ్రహంగా ముఖ్యమైనవి మాత్రమే వుదహరించాను. ఆంధ్రప్రదేశ్ సాధించాము. అందుకొరకు సర్వత్యాగాలనూ వడ్డి పనిచేశాము. ఒక భూభాగం సిరిసంపదల నిలయం అని కవులు వర్ణించ వీలయ్యే అన్ని ప్రకృతి భాగ్యాలూ మనకున్నాయి. మనం వుపయోగించుకొంటున్న భూమి, నీరు, ఖనిజాలు చాలా స్వల్పమని చూచాము. దీనికితోడు హైదరాబాదు నగరం చుట్టు ప్రక్కల మినహా, మిగిలిన తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం. దీనితో మన రాయలసీమ, సర్కారు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలు, నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖల విశాలమైన మెట్టప్రాంతములు కలిసినే మనరాష్ట్రం వెనుకబడ్డ ప్రాంతమని [illegible] తప్పదు. చిన్న పెద్ద పరిశ్రమలు కలిసి [illegible] మాత్రమే ఫ్యాక్టరీ [illegible] 18 లక్షల చిల్లర [illegible] మాత్రమేనంటే [illegible] కొంత [illegible] ఎంత [illegible] వుందో తెలుస్తుంది. దీనితో చదువుకొని, వుద్యోగాలు లేక తిరుగుతున్న లక్షలాది మందిని కలిపితే సమస్య అతి పరితాపకరంగా కనుపిస్తుంది.

ఇట్టి మన ఆంధ్రప్రదేశ్‌ను చక్కగా అభివృద్ధి చేసుకొనను మనకొక అవకాశం లభించింది. ప్రధానమైన విషయాలపై ప్రజల సమీకరించి, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడను అనువైన ప్రజాస్వామ్య వ్యవస్థను మనం నెలకొల్పను పునాదులువేశాము. పరిశ్రమలు, ప్రాజెక్టులు, రవాణా, రహదారి, విద్య, వైద్య సౌకర్యాల పెంచడంద్వారా సంపదను పెంపొందించడమేగాక, నిరుద్యోగనివారణను దారిచూపవచ్చు. ఇవి జయప్రదంగా సాగాలంటే భూసంస్కరణలు – సత్తావ్యాపారుల లాభాలపై పరిమితిని పెట్టవలసివుంది. అప్పుడే ప్రభుత్వానికి తగినపెట్టుబడిలభిస్తుంది.

ఇట్టి రాష్ట్రవ్యాపిత చర్యలకు మన ప్రభుత్వం పూనుకొంటుందా? అన్నదే ఇప్పుడు ఆలోచించాలి. గత ఎనిమిదేండ్ల పరిపాలన సంగతటుంచి, ఈ మధ్యన మన పరిపాలక వర్గం పాలసీలపైన, కార్యక్రమంపైనకాక, తమ బలా బలాలసాధించను అనవసరమైన గ్రూపు, కులతత్వాలపై ఆధారపడి, పైనుండి క్రిందికి కులతత్వాల చిచ్చుగొట్టడం ఒకపనిగా పెట్టుకొనడంతో – రాజకీయ జీవితం కలుషితమయ్యే ప్రమాదం ఏర్పడింది. వుద్యోగ నియామకం, పనిపంపకం, గ్రాంటుల విభజన మంచి చెడ్డలు అవసర అనవసరములపైకాక ముఠా వత్తిడితో చేయడంలో డిపార్టుమెంటులలో సహితం కమ్యూనలిజం వ్యాపించింది. ఇక ఏ ప్రధాన సమస్యనూ ఆలోచించక సరిగా – చేసినచట్టాలు – వేసినపన్నులు వరుసన సామాన్యమానవుని చితకగొట్టేవిగా తయారై, స్వరాజ్యం వచ్చినా, స్వరాష్ట్రం వచ్చినా మనగతి ఇంతేనేమో అనిపించింది. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ అవతరిస్తున్నది. దీని మరొకసారి ఆశాభంగం కలుగవలసిందేనా? లేక ఆశలు ఫలించుతాయా? అనేది చూడవలసివుంది.

---


ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(స్థాపితం ::: 1923)
హెడ్డాఫీసు - మచిలీపట్టణము
ఆంధ్రప్రదేశ్ అంతటా, మద్రాసులోను, బళ్లారిలోను - మా బ్రాంచీలు, పే ఆఫీసులు కలవు.
సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు
(1) రూ. 10/- లు ఆపై మొత్తములతో సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు ప్రారంభించవచ్చును.
(2) వారమునకు రూ. 1000/- వరకు సొమ్ము ఎక్కౌంటులో నుండి తీసుకొనవచ్చును. చెక్కు ద్వారా సొమ్ము తీసుకొనుట ఒక ప్రత్యేక సౌకర్యము.
(3) సంll ఒకటి రూ. 100.కి రూ. 2½ చొప్పున [illegible] రూ. 25,000/- వరకు వడ్డీ ఇవ్వబడును.
విశ్వేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., బి. ఏ. [illegible],
జనరల్ మేనేజరు.

# హైదరాబాద్ భూసంస్కరణాలు

[ 8 వ పేజీతరువాయి ]

భూస్వాములక్రిందవున్న కౌలుదార్ల స్వాధీనంలోవుంది. ఒక్క ఖమ్మంజిల్లాలోనే యీ పద్ధతివల్ల 515 మంది భూస్వాములకు దెబ్బ తగులుతుంది. వీరినుండి 92 వేల ఎకరాల అదనపుభూమి లభ్యమౌతుంది. ఔరంగాబాదు జిల్లాలో 1,164 మంది పెద్దభూస్వాములున్నారు. వీరివల్లమిగిలే అదనపుభూమి 60 వేల ఎకరాలు.

ఈ కౌలుదారీ సంస్కరణ తీవ్రంగా అమలుజరిగేలోపల్లే, భూస్వాములు రక్షితకౌలుదార్లను, సాధారణంగా చట్టబద్ధంగాని చర్యల ద్వారా, తొలగించడం మొదలుపెట్టారు. ఈ విధంగా భూములను స్వాధీనపెట్టుకున్న తర్వాత, భూస్వాములు, ఆ భూములను యితర కౌలుదార్లకివ్వడమో, లేక తమ స్వంతసేద్యానికి వుంచుకోవడమో, లేక అమ్మివేయడమో చేశారు. ఈ విధంగా భూములను అన్యాక్రాంతంచేసే కార్యక్రమం, యీచట్టం ప్రకారం, ముందు ప్రభుత్వానుమతినిపొంది జరిగినవి. స్వంతసేద్యానికి వుంచుకున్న భూముల విషయంలో వాటికి గరిష్ఠపరిమితి నిబంధనలు వర్తించి, మిగతాభూమిని భూస్వాములనుండి స్వాధీనంచేసుకోడమో, లేక ప్రభుత్వ అధిపత్యంక్రిందకు తీసుకోవడమో జరుగవచ్చు. కౌలుదార్లక్రిందవున్న భూములు సాధ్యమైనంత ఎక్కువనే చెప్పవచ్చు. అది సుమారు 23 లక్షల ఎకరాలు. ఈ కౌలుదార్లకు తగినరక్షణ కల్గించుటకు, మూడు కుటుంబ కమతాలకంటే ఎక్కువ భూమి కలిగి సేద్యంచేస్తున్న కౌలుదార్లు, రక్షిత కౌలుదార్లుగా మారుతారు. ఈ చట్టం 1956 మార్చిలో చేయబడి రాష్ట్రమంతటా అమలుజరుప బడుతున్నది.

ప్లానింగు కమిషన్ సూచించినవిధంగా, భూమిసెన్సస్ తయారుచేసిన రాష్ట్రం యిండియాలో ఒక్క హైదరాబాదుమాత్రమే. ఈ కార్యక్రమం యిప్పుడు పూర్తిఅయి, నివేదిక తుదిస్వరూపం తయారు చేయబడుతున్నది. ఈ లెక్కలు సేకరించడంలో ప్రభుత్వ వుద్దేశ్యమిది:— ఎవరి స్వాధీనంలో ఎంతభూమివున్నది; ఆ భూములమీద యాజమాన్యపంపకం ఎట్లావున్నది; స్వంతసేద్యం క్రింద ఎంతభూమివున్నది; కౌలుకివ్వబడిన భూపరిమితి; సాగువిధానాలు; భూఖండాల వివరం; పెద్దభూస్వాములవద్ద అదనంగా వుండుభూమి, అది ఎచ్చటుండేది — యీ వివరాలన్నీ యీ లెక్కలవల్ల లభ్యమయ్యాయి.

ఈ భూసెన్సస్‌కు అనుబంధంగా భూమి హక్కుల వివరంకూడా రాష్ట్రవ్యాపితంగా సేకరించబడ్డాయి. ఇదివరకు భూహక్కు, నమూదు, భూమిస్వాధీనం కలిగివున్నందుకు దాఖలా చేయబడే రిజిష్టర్డు టైటిల్‌మీద ఆధారపడివుండేది. ఈ విధంగా రిజిష్టరు కాబడినవారు పట్టాదార్లుగా వ్యవహరించబడుతూ, యదార్థంలో భూములు వారి స్వాధీనంలో లేకపోయినా, రికార్డులలో మాత్రం వారిపేర్లే వుంటున్నవి.

గ్రామలెక్కలలో ప్రతిపట్టాదారు ప్రత్యేక ఖాతేదార్‌గా వున్నాడు. వారసత్వ చట్టాల అమలువల్ల, విభాగాలు, స్వేచ్ఛగా జరిగిన మార్పులు—యీ అన్ని కారణాలవల్ల భూమి హక్కు విషయంలో అనేక చిక్కులేర్పడ్డాయి. ఎక్కువమంది విషయంలో పట్టాదారుగా వుండేవారి స్వాధీనంలో భూమి లేదు. కాని అతని పేరుమాత్రం రివిన్యూరికార్డులలో కొనసాగుతూ, ఆ భూమిపై హక్కుకలిగిన తక్కువవారు వారిపేరు, భాగము రికార్డులలో నమోదుచేయించుకోడంతో సంతృప్తిపడవలసి వచ్చింది. కొందరి విషయంలో, ఎవరైతే భూమి స్వాధీనం కల్గివున్నారో, వారిపేరే రికార్డులలో చూపబడలేదు. ల్యాండు రివిన్యూ చట్టాన్ననుసరించి, పట్టాదారు చెల్లించవప్పుడు మాత్రమే, భూమి స్వాధీనం కల్గినవానికి శిస్తు చెల్లించవలసిన బాధ్యత కల్గుతుంది. భూములమీద ఎలాంటి స్వప్రయోజనం లేకపోయినప్పటికీ, పాతపట్టాదారు లే ఖాతేదారులుగానే వ్యవహరింప బడుతున్నారు. పట్టాదారుకు భూమిపై నామకార్థపు హక్కు వున్నా, భూమి శిస్తు చెల్లింపు బాధ్యత అతనిదే అయివున్నది. అతను చెల్లించనప్పుడు, రివిన్యూ అధికారుల దృష్టి భూమి స్వాధీనం కలిగినవానిపైబడుతుంది. అయితే విచిత్రమైన విషయం — యీ భూమి అనుభవంగలవ్యక్తియెవరైంది గుర్తింపు, వారి స్వాధీనంలో వున్న భూమి విస్తీర్ణం, వారి భాగానికి చెల్లించవలసిన శిస్తు—యివంతా గ్రామాధికార్లు చెప్పిందే వేదం! శిస్తువసూళ్లు గ్రామ రికార్డులనుబట్టిగాక, కేవలం గ్రామాధికార్ల జ్ఞాపకాలకు సంబంధించి వున్నందున, వీరు అవినీతికరంగా వ్యవహరించుటకు ఎక్కువ అవకాశమున్నది. రికార్డులను ఆధునికంగా తయారుచేయాలనే ప్రయత్నమే లేదు. ఖాతేదార్ పదవికి ఒక గౌరవ ప్రతిపత్తి కూర్చబడివున్నది. అందువల్ల నామకార్థపు ఖాతేదార్లుగూడా, ఆ పదవిని పట్టుకొని వ్రేలాడేవారు తక్కువ సంఖ్యలో వుండరు.

భూకమతాల లెక్కలతోపాటు భూహక్కులు, సాంవత్సరిక రివిన్యూ లెక్కలనుగూడా ఆతపరచి నిర్వహించుటకు నిర్ణయించబడింది. ఈ మార్పులవల్ల భూమి స్వాధీనం కలిగిన రైతులు స్వాధీనదార్లుగా రికార్డులలో నమోదుచేయబడుతూ, రివిన్యూ లెక్కలకు సంబంధించి శిస్తు వసూలుకు యీ అనుభవందారు గుర్తింపబడుచున్నాడు. భూస్వామ్య హక్కుల నమోదు విధానంలో యీ అభివృద్ధికర కార్యక్రమంవల్ల సామాన్యంగా దళారీలుగా వుంటున్న, నామకార్థపు పట్టాదారులు అదృశ్యమైపోతారు. యీ సంస్కరణలవల్ల 12 లక్షలమంది రైతులు లాభపడ్డారు. యీ లెక్కలను ఆధునికంగా వుంచుటకు అవసరమైన నిబంధనలు చేయబడి, కృషి జరుగుతున్నది.

ఈ సంస్కరణలవల్ల కల్గిన మహత్తర విషయం, రైత్వారీపద్ధతిలో పాతుకొనిపోయిన లోపాలను తొలగించడం. రివిన్యూలెక్కల నుండి నామకార్థపు పట్టాదార్లు, ఖాతేదార్లు అదృశ్యమై పోయారు. ప్రభుత్వం నేరుగా భూమి ఎవరిస్వాధీనంలో వున్నదో వారితోనే వ్యవహరిస్తున్నది. ఇదివరలో హిస్సాదారులుగాగూడా నమోదుకాబడని వేలసంఖ్యలో వున్న యీ భూఖామందులు, యిప్పుడు భూస్వాధీనదార్లుగా నమోదు చేయబడుతున్నారు. అలాంటి గుర్తింపు, హక్కువిషయంలో నిస్సందేహత, సామాజికంగా వారి గౌరవాన్ని పెంచాయి. తామ భూఖామందులమనే సంతృప్తి వారికి కల్గుతుంది. కోర్టు వ్యాజ్యాలు సాధ్యమైనంతవరకు తగ్గించబడుతాయి. ఒకవేళ వ్యాజ్యాలు కల్గినా అవి తక్కువ వ్యయంతో సూడిచమిగాను, క్లిష్టం కానివిగాను వుంటాయి. ఈ హక్కుల రికార్డు, గ్రామీణులకు లాభదాయకమైన, బహిరంగమార్పుల పద్ధతిని ఆశిస్తున్నది. అవసరమైనపుడు విచారణకు పూనుకొనకుండా, కౌలుదార్ల రిజిస్ట్రేషను, పెద్దభూస్వాములు కౌలుకిచ్చిన భూమివివరం మున్నగు వివరాలు తయారుగా వున్నందువల్ల ప్రభుత్వవిధానాలు నిర్ణయించుకొనుటకు ఎంతో వుపయోగకరంగా వుంటుంది. భూసంస్కరణలు ప్రవేశపెట్టడం, కౌలుదారీచట్టాన్ని అమలుజరపడంతో, ఆయాచోట్లవున్న యదార్థపరిస్థితులను తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికున్నది. ఈ అవసరాన్ని యీ హక్కుల రికార్డు (The Record of Rights) తీర్చుతూ భూసంస్కరణలో ఒక ముఖ్యాంగంగా పరిణమించింది.

హక్కుల రికార్డు ప్రవేశపెట్టడం, దీనిని సాంవత్సరిక రివిన్యూ లెక్కలతో కలపడంవల్ల, గ్రామఫారాలు (లెక్కలు వ్రాసుకునే కాగితాలు)ను గూడా పూర్తిగా సంస్కరించవలసిన అవసరం కలిగింది. మారిన విధానానికి తగినట్లు పాతఫారాలన్నీ మార్పుచేయబడ్డాయి. యీ ఫారాలన్నీ స్టాండర్డయిజ్ చేయబడి, 39 ఫారములనుండి 23 కు తగ్గించబడినవి. ఇప్పటికి మూడు ఫారాలు ప్రవేశపెట్టబడినవి. తక్కినవిగూడా అంచెలు అంచెలుగా ప్రవేశపెట్టబడుతాయి.

ఇజారా గ్రామాలురాష్ట్రంలో390వున్నాయి. వీటిలో ఎంతో కాలంనుండి భూములస్వాధీనం కలిగివున్నా, కౌలుదారుస్థితి నిర్వచింపబడలేదు. ల్యాండు రివిన్యూ చట్టానికి సవరణ తెచ్చుటద్వారా, ఈ యిజారా గ్రామాలలో 12 సంవత్సరాలుగా స్వాధీనం కలిగిన కౌలుదారు సిక్మీదార్లుగా ప్రకటింపబడ్డారు. సిక్మీదారుగా మారినందువల్ల కలిగే లాభమేమిటంటే, భూమికి సంబంధించి మక్తాశిస్తుకు మధ్య వున్న తేడాకు పదిరెట్లకు మించకుండా ధర చెల్లించి, సులభమైన షరతులలో, భూమిని కొనుక్కోవచ్చు. అన్ని ఇజారా గ్రామాలలోని సిక్మీదార్ల రికార్డు తయారు చేయబడి, 23,194 మందికి సిక్మీదారీ సర్టిఫికేట్లు పంచబడినవి. రాష్ట్రమంతటా యీ పని పూర్తయిపోయింది.

తెలంగాణాలో భూదానోద్యమం 1951లో ప్రారంభించబడింది. దీనికిచేకూరే విరాళాలను క్రమబద్ధంచేయుటకు, 1957 ఆగష్టు వరకు అమలులోవుండునట్లు, కొన్నిప్రత్యేక నిబంధనలను ప్రభుత్వం ఏర్పరచింది. విరాళంగా యిచ్చేభూమి ముందు హక్కువిడుదల కావలెను. ఆ తర్వాత దానిని తాసిల్దారు ధృవపరచవలెను. విరాళంగా చేకూరినభూమి, పంపకం, అనేక స్థానికసంఘాల సహకారంతో కేంద్రసంఘంచే జరుపబడింది. భూదానసమితికి యిప్పటివరకు 4,010 మందిదాతలు, 1,06,898 ఎకరాలు దానమిచ్చారు. అందులో ఇప్పటివరకు 6,862 మంది భూములులేని పేదలకు 32,019 ఎకరాలు పంచబడినవి.

కమతాల ఏకీకరణ కార్యక్రమం రాష్ట్రంలోని 100 గ్రామాలలో ప్రారంభమైంది. నిర్ణీతకార్యక్రమం ప్రకారం, అంచలవారీగా, యిది రాష్ట్రమంతటా వ్యాపింపజేయబడుతుంది. హైదరాబాదు కౌలుదారీ, వ్యవసాయభూముల చట్టంలో చిన్నచిన్న భూఖండాలను నిరోధించి, కమతాల ఏకీకరణ గావించుటకు అవకాశమున్నది. హైదరాబాదు ల్యాండుకమిషన్ సూచించిన విధంగా, దీనికి ప్రత్యేకశాసనం తీసుకరాబడుతున్నది. ఈ లోగా యీ కార్యక్రమం అమలు జరుపబడుతూ, చిత్తుప్రణాళికలు తయారుచేయబడుచున్నాయి.

భూసంస్కరణల కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరొక అడుగు ముందుకువేసింది. ఈ సంస్కరణలు అమలు జరుపడంలో, ప్రభుత్వానికి ప్రజాప్రతినిధుల సహకారాన్ని సమకూర్చుతున్నది. హైదరాబాద్ ల్యాండు కమిషన్ 1954లో ఏర్పాటుచబడింది. ఇందులో ముగ్గురు ఎన్నుకోబడినవారు, ముగ్గురు నామినేట్ చేయబడినవారు, ఒక అధికారసభ్యుడు ప్రతినిధులు. ఈ కమిషన్ నిర్వర్తించవలసిన కార్యక్రమం, భూసంస్కరణలకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వానికి సలహాయివ్వడం. 'కుటుంబకమతాలు', 'స్థానికప్రాంతాలు' అనుపదాలు నిర్ణయించుటలో ప్రభుత్వానికి సలహాయివ్వవలసిందిగా కమిషన్ కోరబడింది. ఈ కమిషన్ రాష్ట్రమంతటా సంచరించి, స్థానికప్రాంతాలు, కుటుంబకమతాలను నిర్ణయించి, తన సిఫారసులను నివేదికద్వారా అందజేసింది. ప్రభుత్వం యీ నివేదికను ఆమోదించింది. ఈ కమిషన్ పంజాబు, మధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలలో పర్యటించి, కమతాల ఏకీకరణకు సంబంధించి తన నివేదికను అందజేసింది. దీనివల్ల ఏకీకరణ స్కీములు ఆమోదించబడి, పని ప్రారంభించబడింది. సమష్టిసీయమైన వ్యవసాయము, నిర్వహణ విషయంలోగూడా తమఅభిప్రాయాలు నివేదించవలసిందిగా యీ ల్యాండు కమిషన్ కోరబడింది. ఈ విషయంలోగూడా యీ కమిటీ తన సిఫారసులు అందజేసి, ప్రభుత్వ పరిశీలనలోవున్నది. ప్రస్తుతం సహకార వ్యవసాయంపై, యీ కమిషన్ తన నివేదికకు తుదిరూపమిస్తున్నది.

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 56 of 54. E. P. 234 of 56.

విడుపులపాటి శ్రీనివాసులు —వాది.

(1) వి. పి. సరస్వతిభాయివగైరా—ప్రతివాదు

యీనంబరు డిక్రీవారంటు అమలులో యీ క్రింది షెడ్యూలు దాఖలాఆస్తిని పై కోర్టువద్ద 22—11—1956 తేది సా॥ 5 గం॥కు బహిరంగముగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు మన్సూరుపేట పాత వార్డు నె 8 రు, కొత్త వార్డు నె 9 రు. పాత డోర్ నె 101 రు, కొత్తడోర్ నె 67 రు మిద్దె—కాళీ స్థలమునకు హద్దులు:-[తూ] రామిరెడ్డిగోడ్డు [ద] విలియం రుల్లా గారి కాళీస్థలం తాలూకు ఇల్లున్నూ, కాళీస్థలం కొంతవరకున్నూ, అహమ్మద్ గారి కాళీస్థలం కొంతవరకు [ప] యీ యింటి దొడ్డిప్రహరిగోడ [ఉ] యీ యింటిగోడ కొంతవరకు - కాంపౌండుగోడ కొంతవరకు. యీచతుశ్శీమ హద్దులలోని మిద్దెయిల్లు కట్టుబడి సుమారు 14 అంకణములున్నూ వంటచేసుకొనే పెంకుటిల్లు సుమారు 1½ అంకణములున్నూ, సదరు యింటికి అమర్చియుండే తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అరమరలు వైకప్పుసామాన్లు, అడుగుస్థలం. యీయింటికి సంబంధించి [తూ—ద—ప] దిశలలో నుండు కాళీస్థలం సుమారు 26½ అంకణములున్నూ, యిందులోని నానాజాతి వృక్షములున్నూ.

యీ ఆస్తిపై 16—4—49 తేదిన మన్సూర్ శ్రీ రామిరెడ్డిగారికి రూ. 3500/. లకు వడ్డి నెల 1.కి 100.కి రు. 0—12—0 లు లెఖను వుంచిన మాఫుకు అడుమానమునకు లోబడి క్రియం రూ. 2000—0—0 లు.

—డి. సి. రాఘవయ్య - వాదిఅడ్వకేటు.

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 155 of 1956.

షేక్ ఖాదర్ మొహిద్దీన్ సాహెబు —వాది.

పటాన్ మీరాఖాన్ సాహెబు —ప్రతివాది.

వాది, ప్రతివాదిమీద లావాదేవిబాకీ రా॥ మొత్తమును రాబట్టుకొనుటకు దావా వేసినందున ప్రతివాదికి అభ్యంతరములు వున్నయెడల 9—11—56 తేదిన ఉదయం 10 గం॥కు పై కోర్టు వారియెదుట హాజరై తెలుపుకోవలయును.

—పుదారి వామదేవయ్య - వాదిప్లీడరు.

భాషారాష్ట్రాలు : ఒక పరిశీలన

# ప్రజాస్వామ్య విజయానికి ఇవి చక్కని మార్గాలు!

## 25 ఏండ్లక్రితం నాగపూరు కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన భాషారాష్ట్ర సిద్ధాంతానికి క్రియా రూపం కల్గించిన శూరుడు పొట్టి శ్రీరాములు

శ్రీ గండికోట వెంకటేశ్వర్లు

భాషారాష్ట్రాలు మన దేశానికి క్రొత్తకాదు. మన పురాణాలలో సయితం 'అంగ, వంగ, కళింగ, నేపాళ, ఘూర్జర......' మొదలగు భాషారాష్ట్రములు పేర్కొనబడివున్నవి. కాగా ఆనాటి భాషాప్రయుక్త రాష్ట్రములకు నేటి దేశములకు, నేటి భాషారాష్ట్ర వాదనకు గొప్ప తేడావున్నది. ఆనాటి దేశములన్నీ కొంచెంయించుమించుగా స్వతంత్రదేశములు. ఇతర రాష్ట్రములతో సామరస్యంగా వ్యవహరించడం ఆ కాలంలో అరుదుగా వుండేది. యుద్ధాలద్వారా బలహీనమైన రాజ్యాలను జయించి తమ దేశ ఎల్లలు విస్తరింపజేసి, సామ్రాజ్యాలు నిర్మించడమే ఆనాటి రాజుల ముఖ్యోద్దేశములలో ప్రధానమైన అంశం.

నేటి భాషారాష్ట్ర వాదం యిందుకు సంపూర్ణంగా భిన్నమైనది. సామాన్య ప్రజలుకూడా తమను పాలించే ప్రభుత్వ వ్యవహారములను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఆవిధమైన పరిజ్ఞానం సంపాదించుటకు ఆయా ప్రజల మాతృభాషలలో పరిపాలనా వ్యవహారములు జరుగవలెనను ప్రాతిపదికపై నేటి భాషారాష్ట్రవాదం ఉత్పన్నమైనది. ఇది గొంతెమ్మ కోర్కెకాదు; జాతీయ ఐక్యతకు భంగకరమూ కాదు. నేడు ప్రజలు వాంఛించే భాషారాష్ట్రాలు సహజమైనవి. బ్రిటిష్‌వారి హయాంలో దొరికినపుడు దొరికినంత కొల్లగొట్టి తీరూ, తెన్నూ లేకుండా నెలకొల్పిన కృత్రిమ రాష్ట్రాలు యీ యిరవైయ్యో శతాబ్దపు ఉత్తరభాగంలోని ప్రజాస్వామ్యవాదుల ఆశయాలకు పూర్తిగా భిన్నమైనవి. అట్టి రాష్ట్రాలు భాషాప్రయుక్తంగా పునర్విభజన చేయుటలో యేర్పడు కొత్తరాష్ట్రాలకు, పాత రాష్ట్రాలకు రాజ్యాంగ రీత్యా ఎట్టి భేదములేదు. జరిగే మార్పు అంతా సరిహద్దుల్లోనే. పాతవాటిలాగే క్రొత్తవి కూడా ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగముగా కేంద్రప్రభుత్వం అధికారానికి లోబడివుంటాయి. ఇవి స్వతంత్ర రాజ్యాలై దేశ ఐక్యతకు భంగం కలిగించవనుట కేవలం పగటికల. ఏలననగా భాషారాష్ట్రములకు సొంత సైన్యాలు, రక్షణదళాలు ఉండవు; విదేశాలతో రహస్యంగా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు అవకాశంలేదు. కాబట్టి యేవిధముగా చూచినా రాజ్యాంగరీత్యా భాషా ప్రయుక్త రాష్ట్రవాదము ప్రమాదకరమైనది కాదు.

ఔత్తరాహులకు యిట్టి సమస్య లేదు. ఇందుకు కారణం అచ్చటి రాష్ట్రాలన్నీ స్థూలంగా భాషాప్రయుక్తంగా ఏర్పడి ఉన్నవి. అదీగాక అచ్చటి భాషల్లో చాలవరకూ ఒకదానితో మరొకటి పోలివున్నవి. కాబట్టి వింధ్యపర్వతాలకు దక్షిణంగా ఉన్న భారతదేశానికి సంబంధించిన భాషారాష్ట్ర సమస్యను వారు భయాందోళనలతో పరిశీలించడం, వారు అట్టి ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించుటకు అవకాశం లేకపోవడమే.

ఇక దక్షిణాత్యులలో ప్రముఖ మేధావి, రాజకీయనాయకుడు అయిన శ్రీమాన్ రాజగోపాలాచారిగారు భాషారాష్ట్ర వాదము 'ఆటవిక జాతి మనస్తత్వము' అని వర్ణించారు. ఇది హేతువాదము కాదు. కేవలం ఒక అభిప్రాయం. ప్రజాస్వామ్యంలో బహువిధములైన అభిప్రాయాలు వెలిబుచ్చుటకు అవకాశం కలదు. కాబట్టి దీనినిగూర్చి అంతగా పట్టించుకో నక్కర్లేదు. కాని అదే రాజగోపాలాచారిగారు దక్షిణప్రదేశ్‌ను సృష్టించాలని తాపత్రయ పడుతున్నారు. వారు యిందుకు చెప్పిన కారణాల్లో ఔత్తరాహుల హిందీభాషా ఆధిపత్యమునుండి దక్షిణ భారతదేశమును రక్షించుట ఒకటి. ఇదికూడా ఒక విధమైన విస్తృత ఆటవిక మనస్తత్వం కాదా? ఉత్తర భారతీయుల బారినుండి దక్షిణాపథమును రక్షించవలెనను తాపత్రయము కల్గిన శ్రీమాన్ రాజగోపాలాచారిగారు బహుసంఖ్యాకులైన ఆంధ్రేతరుల ఆధిపత్యమునుండి వేరుపడుటకు ప్రయత్నించిన ఆంధ్రులది ఆటవిక జాతిమనస్తత్వమని అవహేళన చేయుటలో అర్థంలేదు.

ఆ విధంగానే అమృతసర్ కాంగ్రెసులో చేయబడిన బహుభాషారాష్ట్రముల తీర్మానం కూడా పూర్తిగా హేతుబద్ధమైనది కాదు. బహుభాషారాష్ట్రములు వాంఛనీయం అని పేర్కొనడంకూడా ఒక అభిప్రాయంగా పరిగణించవచ్చును కాని, ఆచరణ సాధ్యమైనది కాదు. 1947 లో బ్రిటిషువారు మనకు అధికారం అప్పగించి వెళ్ళిపోయిన తర్వాత దేశంలో చెలరేగిన మతసంబంధమైన కల్లోలములను పురస్కరించుకొని బ్రిటిషు పాలకులు తాము ఆమోదించిన భారతస్వాతంత్ర్య చట్టమును రద్దుచేసి, భారతదేశం ప్రస్తుతానికి స్వాతంత్ర్యంపొందే అర్హత లేదనివుంటే యెంత సబబుగా, సహజంగా, న్యాయంగా వుండేదో, అమృతసర్ కాంగ్రెస్ బహుభాషా రాష్ట్ర తీర్మానంకూడా అంత న్యాయంగా, సహజంగావున్నది. కాంగ్రెస్ వారు యిట్టితీర్మానం చేయుటకు ముఖ్యకారణం మహారాష్ట్రం విషయంలో కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయం, దానిపై బొంబాయిలో చెలరేగిన కల్లోలం. ఈ కల్లోలం మూలసిద్ధాంతానికి సంబంధించినది కాదు. ఆ సిద్ధాంతమును అమలుజరుపుటలో తలయెత్తిన ఇబ్బంది ఫలితం అది. కాబట్టి బహుభాషారాష్ట్ర తీర్మానం అసలు సమస్యకు పరిష్కారం కాదని తర్వాత ఋజువైంది. లోగడ చెప్పినట్లు బ్రిటిష్‌వారు తిరిగి ఇండియాలో పెత్తనం వహించుటకు పూనుకొని ఉండినట్లయితే దేశంలో ఎంత తీవ్ర ప్రతిఘటన బయలుదేరేదో, అదేవిధంగా బొంబాయికొరకు మహారాష్ట్ర, గుజరాత్‌లను కలిపి ఒకేరాష్ట్రం నిర్మించాలని చేసిన తీర్మానంవల్లకూడా అంత దారుణమైన ప్రతిఘటన బయలుదేరింది. మహారాష్ట్ర పేరిట కొన్నివందలమంది, గుజరాత్ పేరిట మరికొంతమంది ప్రాణాలుకోల్పోయారు. ఇది పరిపాలకుల బలహీనతకు నిదర్శనం. ఏలననగా ప్రజలు తమకు యిష్టంలేని యే నిర్ణయంవచ్చినా తిరుగుబాటుచేస్తారు. అట్టి నిరసన ప్రదర్శనం భాషారాష్ట్రాలకు పరిమితమై వుండలేదు. లోగడ దేశంలో అనేక దఫాలు అనేక సమస్యల సందర్భమున యిట్టి అల్లర్లు జరిగివున్నవి. కాబట్టి బొంబాయి, అహ్మదాబాద్ మొదలగుచోట్ల జరిగిన అల్లరులు భాషారాష్ట్ర సిద్ధాంతము తప్పని ఋజువు చేసినట్లు భావించుట పూర్తిగా పొరపాటు. మిడుమిక్కిలి అట్టిదృష్టితో చేసిన అమృతసరం కాంగ్రెస్ తీర్మానం సమగ్ర పరిశీలనకు నిలబడదు కాబట్టి దానికి ప్రాముఖ్యతలేదు.

ఈవిధంగా, బొంబాయి, అహ్మదాబాద్ విషాద సంఘటనల స్మృతులతో నవంబరు 1 తేదీనుండి భారతదేశంలోని రాష్ట్రాలు భాషలవారీగా పునర్నిర్మాణం చేయబడుచున్నవి. ఒక్క బొంబాయిమాత్రం ద్విభాషా రాష్ట్రంగా మిగిలిపోతున్నది. త్వరలో మహారాష్ట్ర, గుజరాత్ ప్రజలు, కేంద్రప్రభుత్వము యితోధికం సామరస్యంతో నిష్పాక్షిక దృష్టితో యీ సమస్యను పరిష్కరించుకొనగలరనే ఆశలేకపోలేదు. ఈ పునర్నిర్మాణం స్వతంత్ర భారతదేశ చరిత్రలో ముఖ్యఘట్టం; చరిత్రాత్మక నిర్ణయం. ఈవ్యాసం మొదట్లో పేర్కొన్నట్లు యీ యేర్పాటు ప్రజాస్వామ్యమును బలపరుచుటకు ఉపకరించి తీరుతుంది. సామాన్య ప్రజలు తమ ప్రభుత్వ వ్యవహారములలో శ్రద్ధ, ఆసక్తి చూపగలుగుతారు. కాబట్టి యిదొక నిశ్శబ్ద విప్లవం (Silent Revolution) అని పేర్కొనడంలో అతిశయోక్తిలేదు.

ఈ చరిత్రాత్మక సమయంలో యిట్టివిప్లవానికి మూలపురుషుడైన పొట్టిశ్రీరాములుగారిని స్మరించి, వారికి జోహార్లు అర్పించడం మనవిధి. వారు 58 రోజులు కఠోర తపశ్చర్య సాగించి ఆత్మార్పణ చేసిన ఫలితమే మూడేండ్ల క్రిందట ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం యేర్పడడం. నేడు ఆ ఆంధ్రరాష్ట్రమే యితర భాషారాష్ట్రములకు త్రోవచూపింది. కాబట్టి అమరజీవి శ్రీరాములు త్యాగం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికే గాకుండా భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకు బాట యేర్పరచింది. అందువల్ల శ్రీరాములుగారు దాదాపు 25 ఏండ్ల క్రిందట నాగపూరు కాంగ్రెస్ మహాసభలో ఆమోదించబడిన భాషారాష్ట్ర సిద్ధాంతమునకు క్రియారూపం కల్పించిన అద్వితీయ కార్యశూరుడుగా, యావద్భారతీయుల హృదయములలో స్థిరనివాసమేర్పరచుకున్నారు. వారి పేరు, ప్రఖ్యాతి, యశస్సులు నవంబరు 1 తేదీతో ఆంధ్రదేశ సరిహద్దులు దాటి విస్తృతమై వివిధ భాషారాష్ట్రములచే ఆరాధ్యపురుషుడుగా పూజింపబడగలరు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ
ఆంధ్రులకు ఆహ్లాదకరమైన పండుగ
అందము - ఆహ్లాదము యిచ్చు
'కోప్ - ఫాబ్రిక్స్'
వస్త్రాలను ధరించండి.
* * * * * *
ఆంధ్రదేశమంతటా మా విక్రయ శాలలు గలవు
* * * * * *
రూపాయికి రూ. 0—1—6 లు రిబేటు యివ్వబడును.
* * * * * *
ఆంధ్రదేశ చేనేత సహకారసంఘము
గాంధినగరం .:. విజయవాడ

★★★ నపుంసక తైలం ★★★
అంగనరములు బలహీనతకెంది - చిన్నతనంలో తెలిసి దురభ్యాసకారము అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగలది. 1 సీసా రూ. 10/- లు వి. పి. రూ. 1-4-0 లు. కావలసినవారు రూ. 1-4-0 లు పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25/- లు.
**** డాక్టరు రత్నం సన్సు (Z. S.) ****
మలకపేట బిల్డింగ్సు - హైదరాబాదు-2.

ఏజంటు కావాలి
గుంటూరులో మా పత్రికలు విరివిగా అమ్ముటకు ఏజంటు కావాలి.
— మేనేజరు - జమీన్ రైతు.

# నవంబరు 1 తేది

( 3 పేజీ తరువ )

దరమో తెలిరిమి. ఈ మధ్య వీర శ్రీరాములు, స్వామి సీతారాం మార్గాన నడుస్తూ స్వీయ దీక్షతో, త్యాగశక్తి విమానంపై స్వర్గానో పోవ మొదర్చి, అఖిలభారతావనికి శుభదినం నవంబరు 1 వ తేది, రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞఫలముల నొసంగుచున్నారు. వారిత్యాగ శక్తి ఎంతటిదో వేరే చెప్పవలెనా?

విశాలాంధ్ర కావాలను కొంటున్నాం ఎన్నాళ్లనుండో! ఆవైపునుండి శ్రీ మాడపాటి, శ్రీ బూర్గుల, శ్రీ రంగారెడ్డి ప్రభృతులు తోడనునుండిరి. యీ వైపునుండి మానాటి రాష్ట్ర కాంగ్రెసు, యీనాటి విశాలాంధ్ర పక్ష, మధ్యలేరుచున్న వివిధ రాజకీయపార్టీల వారందరూ ఐక్య కంఠులై విశాలాంధ్రను కోరుచున్నాము. అభిప్రాయ భేదాలు విశాలాంధ్రావతరణ తేదీ గురించి ఫజల్ ఆలీ కమీషన్ వారి సలహాను పురస్కరించుకొని తెలంగాణాలో ప్రబలంగా బయలుదేరింది. వారిని తృప్తిపరచుటకు రాష్ట్ర కాంగ్రెసు వారొకదారి; మరికొందరం మరొక దారి నూచిస్తూ వుండటం తటస్థించింది. అందరికీ అంగీకృతమగు విధానాన్ని ఢిల్లీ నాయకత్వం నూచిస్తూవుంటే అందరం హృదయ పూర్వకంగా అంగీకరించుచుంటిమి. చిల్లర రాజకీయ అవుపరాలను ఆసరాగా తీసుకొని, చిన్న పిల్లలవలె నీవుముందు - నేను ముందు కాదా అడుగుపేస్తున్నదని, హిమవత్పర్వతా - ఎవ రెక్కి ఆరోహణ మొనర్చినవారు, వివాద పడినా, అది తగదనుకుంటూ, ఎటుల టాక్ సింగ్, హిల్లరీ, హట్సనులు పరస్పరంగా అభినందించుకొనిరో, ప్రపంచమంతా వారం దరినీ అభిమానిస్తున్నదో; అటులే యీనాడు తెలంగాణమే కావాలి, మరలినా లేదన్న వారు, యీనాడు మనతో అడుగుల్లో అడుగులుకల్పి, అందరమూ అంగీకరించుకున్న ప్రత్యేకరక్షణ మార్గములయందు విశ్వాస ముంచుకొని వస్తున్నారు, కావడి కుండల లాగా; యీ తెలంగాణావారు లేకపోతే మాత్రమేమీ అని, వినుగుకున్న వారుకూడా అలాగే యీ తెలంగాణా వారితో టే మాకంతా కలదు 'అని' అనుకుంటూ సంతోషులై రాజకీయ విందులారగిస్తున్నారు. అయ్యో! తెలంగాణావారికి నిండైన తృప్తి కల్గించకుండా, బలవంతపరచుటవల్ల ఏకష్టాలు కల్గునో అని భయపడినవారునూ, భయ విహ్వలులై, విశాలాంధ్ర విజయోత్సవాలలో, విజయతాండవం చేస్తున్నారు. ఇది ఆంధ్ర ప్రజాస్వామిక ప్రథమ విజయం, భారతీయ రాజ్యాంగ విజ్ఞతా ప్రకటనోత్సవం. మాబోంట్ల మా 40 సంవత్సరాల పర్యంతం, పెరుగుతూ వస్తూన్న ఆశ, ఆశయాలతో, పుష్ప గుంభముల పండిక్కై పండుగని ఆనందమొందుచున్నాము. ఈ ఆనందమే యీ శుభదినాన ముక్కోటి ఆంధ్రులీలా తమ ప్రజాస్వామికమందు, సర్వసౌభ్రమిక రాజ్యావతరణ, కలుగ వలెనని నూతన ఆశలకు, ఏరువాక పనులు చేయుదురుగాక! ఆనాటి పల్నాటి యుద్ధ అగ్ని జ్వాలలు, త్యాగంపు శిఖలద్వారా బయలుదేరినవి. రైతుకూలీ, ఆశేష గ్రామీణ, సాధారణ ప్రజారాజ్యాధికార ప్రకటన విజయ దుందుభిలు, నాటి సత్ఫలితమే. మూడు శతాబ్దాల తరబడి, కాకతీయ రాజ్యలక్ష్మికి అంకిత సైనులు - కూలీలు, రాష్ట్ర కందని కులాలు, మగాలకుమించిన బహు జనాలు, పురోహితుల సాదాం మంత్రిలు, రాచ ... హాలు, కాకతీయ రాజ్యలక్ష్మికి, అంతటి బలం, శక్తి, రాజకీయాధికారం, ఐక్యత, కళా, కాంతులు ప్రసాదించగల్గినవి. తిరిగి 600 సంవత్సరాలపిమ్మట, ఈ నాటినుండి, నిరంకుశ రాజ్యాంగముద్వారా గాక, రాజులు, రాణుల భోరణిలో గాక, కులాల కల్లోలములలో గాక, మత, మంత్రి పీఠాదముల తోడ్పాటుతో గాక, ప్రజాస్వామ్యం, బాధ్యతాయుత ప్రభుత్వం, రైతుకూలీ ప్రజారాజ్యముద్వారా, సర్వజనాల రక్షణ, అభివృద్ధి, ఆనందం, సాధించుటకొరకై, ఈ ఆంధ్రప్రదేశ్ అవతరిస్తున్నది - ఈ ధర్మ రాజ్య స్థాపనకై దండధారుల మగుదాం.

---

# తెలంగాణా

[ 6వ పేజీ తరువ ]

యాలసౌందర్యంవర్ణనాతీతం. యాదగిరికొండ మీద నృసింహస్వామి ఆలయం, మునికృష్ణా నదుల సంగంవద్ద దేవాలయములు పురాతనమైనవి. ప్రతాపరుద్రుని కోటలోను, కృష్ణా, మునీనదుల సంగమంవద్ద నృసింహస్వామి, అగస్త్యేశ్వర దేవాలయాలుకలవు. నదిగట్టున 400 అడుగుల ఎత్తుగల శివలింగమొకటికలదు. దానిపై పాతాళగంగాతీర్థము – అను సహజ జలపాతం నిరంతరం పడుతూ నేవుంటుంది. దేవరకొండకోట చరిత్రప్రసిద్ధమైనది. సోమేశ్వర, సీతారామేశ్వర, వెంకటేశ్వర దేవాలయముల శిల్పనైపుణ్యము శిల్పసంపదలు, అపమానములు. వాటిలోసోమేశ్వర దేవాలయం బ్రహ్మాండమైనది. అందు రామాయణ భారత యితిహాసములలో చెక్కబడిన అరువది ఆరు స్తంభములుకలవు. భోనగిరికి 20 మైళ్ళ దూరాన కుల్పకవద్ద జైనదేవాలయంకలదు. మెదక్ జిల్లాలోని ముబారక్ మహల్ రాజ నగరు చూడతగినది. అందుపౌరాణిక విశేషాలెన్నోకలవు. మహబూబ్ నగర్ జిల్లాలో ఒకటిన్నర మైలు పొడవుగల కోట వుంది. 1786లో రెండవ నైజాము ఆ కోటలో నివసించెను. అమ్రాబాదు తాలూకాలో 900 మెట్లుగల మహేశ్వర ఆలయమొకటికలదు. కరీంనగర్ జిల్లా నాగనూరుకోటలో ఒకానొకప్పుడు 400 దేవాలయాలుండినవట.

## వజ్రాలకు పుట్టిల్లు

కృష్ణానది తెలంగాణములోని మహబూబ్ నగర్ జిల్లాలో ప్రవేశించు ప్రదేశము - వజ్రాలకు పుట్టినిల్లు. "బృహత్ సంహితం" లో క్రీ.శ. తర్వాత 550 సం.నాడు వజ్రాలు నొరికే ప్రదేశములలో యిదొకటని చెప్పబడినది. క్రీ.పూర్వం 500సం॥కాలంలో ఇండియా వజ్రాలు విదేశాలకెగుమతియైనట్లు, గోల్కొండ వజ్రాల మార్కెట్టుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచినట్లు నిదర్శనములు కలవు. కొల్లూరు వజ్రాల గనుల్లో 60 వేలమంది కార్మికులు పనిచేస్తుండినట్లు 1645 లో ఫ్రెంచి నగల వర్తకుడు టావెర్నియర్ వ్రాసియున్నాడు. కోహినూరు వజ్రం (787½ క్యారెట్లు తూకంగలది) 1656–57 లో కొల్లూరులో దొరికినదేనట. మీర్జుమల ఆ వజ్రమును షాజహాన్‌కు బహూకరించగా,అది ఎందరోచేతులు మారి, నేడు బ్రిటిష్ కిరీటమును అధిష్ఠించియున్నది. 67 క్యారెట్ల తూకంగల "హోప్ వజ్రం"కూడా కొల్లూరులో దొరికినదే. దీనిని టావెర్నియర్ 1642 లో ఫ్రెంచి చక్రవర్తి లూయిస్ XI V కు విక్రయించినా... 277 క్యారట్ల నైజాం వజ్రముగూడ కొల్లూరులో దొరికినదేనట. ఇది మొదట 440 క్యారట్ల వజ్రంలో పగులగొట్టబడిన భాగమేనట.

## తెలంగాణ ఇతిహాసం

తెలంగాణమున సుప్రసిద్ధ చారిత్రిక విశేషాలేగాక, ఐతిహాసిక అంశములుకూడగలవు. అందులో నల్లగొండజిల్లా జనగామకు 18 మైళ్ళ దూరంలో మాయలేడి (బంగారులేడి) రూపమున మారీచునిచే సీతాపహరణం జరిగిన సంఘటనయొకటికలదు. అదొక కొండప్రాంతమున జరిగినది. ఆ కొండపై నృసింహ దేవాలయం కూడవుంది.

తెలంగాణలో ఉత్తరప్రాంతజిల్లా ఆదిలాబాదుజిల్లాలోని మహూర్‌లో రేణుకా దేవాలయంకలదు. దానికి సంబంధించి ఒక ఇతిహాస కథకలదు. జమదగ్ని భార్య, పరశురాముని తల్లి రేణుకాదేవి ఒకనాడు నదీ స్నానమున కేగి యచ్చట స్నానమొనరించుచుండిన రాజునుచూచి మనస్సులో ప్రేమించిన విషయమును, భర్త జమదగ్ని దివ్య దృష్టితోచూచి కోపించి రేణుక తలనరుకవలసినదిగాపుత్రుడు పరశురామునియాజ్ఞాపింపగా, తండ్రి యాజ్ఞను పాటించి యట్లే పరశురాముడు మొదట తల్లి తలనునరికి,పిమ్మట తల్లిని బ్రతికించమని తండ్రిని వరము వేడుకొనగా, ఆయనట్లే వరమివ్వగా,రేణుకాదేవి పునర్జన్మ బొందిన యితిహాసగాథయే యీ దేవాలయ చరితము.

బీదరు జిల్లానుండి ఆంధ్రప్రదేశ్‌కు చెంద వలసిన నారాయణ ఖేడ్, జహీరాబాదు ప్రాంతమునకు సంబంధించి మరొక యితిహాసముకలదు. మహాభారత గాథకు సంబంధించిన విదర్భ యీ ప్రాంతములోనిదైయున్నది. విదర్భ రాజకూతురు దమయంతి స్వయంవర ఇతిహాసము యిక్కడ జరిగినదని చరిత్రకారులంటున్నారు. అట్లనే విదర్భరాజు రుక్మి చెల్లెలు, రుక్మిణీదేవి (కృష్ణునిభార్య)కూడ యీ ప్రాంతమునకుచెందినదని చెప్పుదురు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందవలసిన 2 లక్షల జనాభాగల గద్వాల్ ఆలంపురం ప్రాంతమే ఆనాటి కిష్కింధయని, వాలి సుగ్రీవుల రాజ్యమిదేనని, పంపాతీర్థం కూడా అక్కడిదేనని, సీతాదేవికోసం నిరీక్షించుచూ శ్రీరాముడు మకాంచేసిన మాతంగ పర్వతం, మాల్యవంత కొండలు ఆ పరిసర ప్రాంతములోనివేనని– యీ ప్రాంతం రామాయణ ఇతిహాసమునకు సంబంధించినదని చరిత్రకారుల చెదరు,ఇలాంటి వెన్నో యితిహాస గాథలుకలవు.

ఆలంపురమునకు "దక్షిణ కాశి"యని పేరు కలదు. అక్కడ నేక పవిత్ర దేవాలయములు కలవు.దీనినే బాలబ్రహ్మేశ్వరమని పిలిచెదరు కూడా. యీ ప్రాంతంలో, చరిత్ర ఇతిహాసం రెండూ సమ్మిళితమైయున్నవని, ఆలంపురం యొక్క వేల సం॥ నాటి శిల్పముల చరిత్రయే చెప్పుచున్నది.

ఇంతేల, తెలంగాణము ఒక సుప్రసిద్ధ చారిత్రక ప్రదేశమేకాదు, ఇతిహాసంకూడ!

---

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారణిపిడిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కు గల ఔషధము మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు – యింతకుమించినది ప్రపంచంలో లేదు.
ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేద కేసరి' – 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు . 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ల్పీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోను నెం 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును



## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 160 of 53. E. P. 90 of 56.

సుమన్తూరి సుబ్రహ్మణ్యంశెట్టి —వాది.
రామిశెట్టి చినవెంకటయ్య —ప్రతివాది.

పై నెంబరున యీ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది తా॥ స్థిరాస్తిని నెల్లూరు జిల్లాకోర్టువద్ద 28-11-1956 తేదిన సాయంత్రము 5 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

### షెడ్యూలు:-

(1) నెల్లూరు రిజిస్ట్రేషన్ డి॥ ఇలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన నెల్లూరు తాలూకా పుష్పటూరు గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవం గల కోరుమాగాణి నెం 82 కు పట్టా దాఖలా సర్వే నెం. 43 కు యం 2-2 సెంట్లుకు హద్దులు:- [తూ] ప్రతివాది తా॥ తీర్వజాస్తి మాగాణి [ద] కొండేరు రామానాయుడు - పాపానాయుడు భూమి [ప] సోమరిపు వెంకురెడ్డి భూమి [ఉ] రావూరు అంకయ్య భూమి. యీ హద్దులలోని యం 2-2 సెంట్లలో ప్రతివాదికి సగభాగం సమిష్టిన యం 1-1 సెంటు. సర్కారుపాట రూ. 400/- లు.

(2) డిటో గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవం గలిగి పై నెంబరుభూమిని అనుకొని తూర్పు పార్శ్వం క్రొత్తగా తీర్చుకొన్న తీర్వజాస్తి భూమికి హద్దులు:- [తూ] మోపూరు చెరువుకు పోవు పరవ కాలవ [ద] కొండేరు రామానాయుడు తోట [ప] ప్రతివాది తా॥ పై నెంబరుభూమి [ఉ] కలిచేటి దశరథరామిరెడ్డి భూమి. యీ హద్దులలోని యం 2 లలో సమిష్టిన ప్రతివాదికి గల సగం 1 ఎకరా. సర్కారుపాట రూ. 200/- లు.

—సి. రాఘవయ్య - వాది వకీలు.

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 534 of 51. E. P. 113 of 56.

నాగారెడ్డి కోదండరామిరెడ్డి—డిక్రీహోల్డరు
(1) పన్నూరు సుబ్బరామిరెడ్డి వగైరాలు ... —ప్రతివాదులు.

వేలంప్రకటన:- యీ నెంబరును యీక్రింద వివరించిన బి-షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈ నెంబరు డిక్రీ బాకీకిగాను నెల్లూరు జిల్లాకోర్టు వద్ద బహిరంగముగా 10-12-1956 తేదిన యీలము వేయుదురు.

### ఆస్తి వివరం.

(1) నెల్లూరు తా॥ ముత్తుకూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన వరిగొండ గ్రామంలో 1.వ ప్రతివాదికి సమిష్టిన హక్కు అనుభవంగల స్థిరాస్తి మాగాణి కాకరతోటలో యం 0-65 ట్లున్నా
(2) డిటో నెమలిపల్లాం యం 0-36 ట్లున్నా
(3) డిటో చెరువుతోట్లలో యం 2-37 ట్లున్నా
(4) డిటో కాకరతోటలో యం 0-14 ట్లున్నా
యీలము వేయుదురు.

| | | |
|---|---|---|
| 1.వ అయిటం | సర్కారుపాట | రూ. 400 /- |
| 2.వ డిటో | డిటో | రూ. 200 /- |
| 3.వ డిటో | డిటో | రూ. 2000/- |
| 4.వ డిటో | డిటో | రూ. 200 /- |

—కె. వి. సుబ్రహ్మణ్యం,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

# హైదరాబాద్ చరిత్ర సమీక్ష

[ 7వ పేజీ తరువాయి ]

స్వాతంత్ర్యపోరాటంలో ఈరాజా బ్రిటిషు వారికి ఎంతో సహాయపడి, భారతీయులకు ద్రోహం చేశాడు. అతనిసహాయంతో బ్రిటిషు ప్రభుత్వం ప్రథమ భారతీయస్వాతంత్ర్యపోరాటాన్ని అణచివేయగలిగింది. ఈనాసిర్ తనమరణ సమయంలో తన కుమారుడు అఫ్జల్ ఉద్దౌలాను పిలిచి "మనం ఎప్పుడూ బ్రిటిషువారికి విధేయులంగా వున్నాం. అందులోనే మన క్షేమం వున్నది. కాబట్టి నీవూ నమ్మకంగా అనుసరించవలెను" అని ఉపదేశించాడట. అందుకే పాపం ఈ మహారాజా బ్రిటిషువారి అడుగుజాడల్లో మెలగుతూ అనేకమంది దేశభక్తులను, బ్రిటిషు ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన అనేకమంది యోధులను పట్టుకొని, వారిని శిక్షించాడు. ఔరంగాబాదు బ్రిటిషు కంటోన్మెంటులో తిరుగుబాటు చేసిన కొందరు సర్దార్లను, "రాజాహోరా" అనే బ్రిటిషువారి శత్రువు, దేశభక్తుణ్ణి పట్టుకోవటంలోనూ అనేక మోసాలు చేసి ఈ రాజా వారిని అరెస్టు చేయించటంలో కృతకృత్యుడైనాడని చరిత్రకారులు చెపుతారు. ఈ మహాశయుడి విద్రోహచర్యలకు మెచ్చి బ్రిటిషువారీయనకు రాయచూరుజిల్లా యిచ్చివేశారు. జి. సి. యస్. ఐ. బిరుదు ప్రసాదించారు. ఈయన కాలంలోనే "హాలిసిక్కా" అమల్లోకి వచ్చింది. ఈరాజా హైదరాబాదురాష్ట్రాన్ని నాలుగు సూబాలుగా 14 జిల్లాలు 73 తాలూకాలుగా విభజించి పరిపాలనను పటిష్టం చేశాడు. ఈయన కుమారుడు మహబూబలీ ఖాన్, తరువాత 1911లో ఉస్మానలీఖాన్, ప్రస్తుత నవాబు, పట్టాభిషిక్తుడైనాడు.

మీర్ ఉస్మానలీ కాలంలో రాష్ట్రంలో అనేక చరిత్రాత్మకమైనమార్పులు జరిగినవి. ఈ మహాశయుడుకూడా తనతాత, ముత్తాతలకు తీసిపోకుండా బ్రిటిషు ప్రభుత్వానికి విధేయుడై బ్రిటిషువారి 'విశ్వాసపాత్రుడ'నే బిరుదు పొందెను. 1914 ప్రపంచయుద్ధంలో ఇంగ్లండుకు అమితంగా ధనసహాయంచేసి, బ్రిటిషువారి నమ్మినబంటుగా మెలిగాడు. డబ్బుకూడబెట్టడంలో ఘనుడు అనిపించుకొన్న ఈ నవాబు ప్రపంచంలో ధనవంతులైన వ్యక్తులలో ఒకడుగాపరిగణింపబడ్డాడు.

భారతదేశంలో బ్రిటిషు రాచరికానికి వ్యతిరేకంగా బయలుదేరిన జాతీయ ఉద్యమాలు, రాజకీయ మహాసభలు, కాంగ్రెసుచేత నడిపించబడిన పోరాటాల ప్రభావం హైదరాబాదు ప్రజలపై పడకపోలేదు. సంస్థానం అవతల బయలుదేరిన జాతీయ ఉద్యమ ప్రభావంవల్ల అనేకమంది మేధావంతులు, విద్యావంతులునైన అనేకమంది యువకులు నైజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ శాంతి, అహింసాఉద్యమం ఈ రాష్ట్రంలోకూడా వ్యాపించింది. శ్రీ గోవిందరావువానల్ అనే దేశభక్తుడు ప్రప్రథమంలో స్టేటు కాంగ్రెసును నెలకొల్పాడు. ఆకేసమయంలోకూడా ఆంధ్రులు ఆంధ్రమహాసభను నెలకొల్పారు. 1930 లో ప్రప్రథమంగా నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ స్థాపించబడి "మెదక్" జిల్లా కీర్తిశేషులైన సూరవరం ప్రతాపరెడ్డిగారి అధ్యక్షతన ప్రథమ మహాసభ జరుపబడింది. చాలాకాలం వరకు ఈ ఆంధ్రమహాసభ రాష్ట్రంలో ఆంధ్రులసాంస్కృతిక, సామాజిక, సాంఘిక వికాసానికిమాత్రమే పాటుపడుతూ, రాజకీయేతర సంస్థగా ఉంటూవచ్చింది. అప్పుడు ఈమహాసభలో ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణరావు, కె. వెంకటరంగారెడ్డి, పులిజాల రంగారావు, కీర్తిశేషులైన భాగ్యరెడ్డివర్మ, ప్రతాపరెడ్డి మొదలైనవారు విశేషంగా కృషిచేశారు. ఆ రోజుల్లో ప్రభుత్వ అనుమతిలేనిదే సభలు చేయటం చట్టవిరుద్ధంకాబట్టి ఈ సభలు చేయుటానికి ప్రభుత్వఅనుమతి పొందటమే గగనం అయ్యేది. ప్రతిజిల్లాలో గ్రంథాలయాలు నెలకొల్పటం, అస్పృశ్యతా నివారణ, తెలుగు భాషాభివృద్ధికి కృషిచేయుటయే కాక సాంస్కృతిక, కళారంగాలలోకూడా ఈ మహాసభ తెలంగాణాలో బాగా సేవచేసింది. 1938 లో స్టేటుకాంగ్రెసు అధ్వర్యంలో, ప్రభుత్వ బూటకపు రాజకీయ సంస్కరణలకు వ్యతిరేకంగా విస్తృత సత్యాగ్రహ సమరంజరిగింది. ఈ సత్యాగ్రహంలో ఆంధ్రమహాసభ ప్రముఖకార్యకర్తలు సర్వశ్రీ సర్దార్ జమలాపురం కేశవరావు, యం. కె. రావుగారు, శ్రీయుతులు మందుముల నరసింగరావు, రామచంద్రరావుగార్లు, శ్రీ రావి నారాయణరెడ్డి మొదలైన యువకులుపాల్గొని జైళ్ళకు పోయినారు. ఆ తరువాత 1940 సంవత్సరం తరువాత ఆంధ్రమహాసభ యువకనాయకుల చేతుల్లోకిపోయి రాజకీయ మహాసభగా రూపొందింది, తెలంగాణాప్రజల రాజకీయ హక్కులకు, పౌరసత్వాలకోసం పోరాటం చేసింది. అనేక రాజకీయ తీర్మానాలు, ప్రజాసమస్యలను చర్చించి, ప్రజలలో జాతీయతను పెంపొందించి తెలంగాణా జాతీయోద్యమంలో ఆంధ్రమహాసభ ప్రముఖపాత్ర వహిస్తూవచ్చిందని చెప్పవచ్చు.

1945 లో జరిగిన ఆంధ్రమహాసభలో అతివాదులకు, మితవాదులకు అభిప్రాయ భేదాలు ఎక్కువై, కమ్యూనిస్టు ప్రభావానికి లోనైన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పెదపల్లి వెంకట రమణయ్య మొదలైనవారు ఆంధ్రమహాసభను తమ హస్తగతం చేసుకున్నారు. దానితో తెలంగాణాలో రెండు ఆంధ్రమహాసభలు- ఒకటి జాతీయ ఆంధ్రమహాసభ, రెండవది కమ్యూనిస్టు ఆంధ్రమహాసభగా ఏర్పడి పనిచేసినవి. అప్పటి ప్రభుత్వం స్టేటు కాంగ్రెసును నిషేధించటంతో ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో వేరువేరుగా ప్రాంతీయ సంఘాలు నెలకొల్పబడినవి. 1946 సంవత్సరం నుంచి రాష్ట్ర రాజకీయాల లో ఆంధ్ర మహాసభ ప్రముఖపాత్ర వహిస్తూ వచ్చింది. 1946 లో మెదక్ జిల్లా కంది గ్రామంలో కీర్తిశేషులు సర్దార్ జమలాపురం కేశవరావు అధ్యక్షతన బ్రహ్మాండమైన మహాసభ జరిగింది. తెలంగాణా నలుమూలలనుంచి [illegible] కార్యకర్తలు, ఈ సభలో పాల్గొన్నారు. "[illegible]" [illegible] ఒకటి ఏర్పడి, నైజాం పరిపాలనను [illegible]

## మైనింగు రిజిస్టర్లు

1955 మైనింగురూల్సు ననుసరించి గనులలో నిర్వహించవలసిన రిజిస్టర్లు A నుండి J వరకు సెట్లుగాను, విడివిడిగాను దొరకును.

జమీన్ రైతు ప్రెస్
నెల్లూరు.


ప్రజలలో మతోన్మాదాన్ని రేకెత్తించటానికి ప్రయత్నం చేసింది. కంచిమహాసభ తరువాత ఆంధ్రమహాసభ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీగా రూపొందింది.

ఆగస్టు 1947 లో స్టేటు కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థ మొదలుకొని అనేకమంది కార్యకర్తలు తెలంగాణాలో సత్యాగ్రహం చేశారు. హైదరాబాదు సరిహద్దులపై క్యాంపులుపెట్టి నైజాం నిరంకుశపరిపాలనకు వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటం బయలుదేరింది. "ఆంధ్రరాష్ట్ర" కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జమలాపురం తనసహచరులతో మధిరలో సత్యాగ్రహంచేసి జైలుకుపోయాడు. శ్రీ॥ శ్రీ॥ మాడపాటి రామచంద్రరావు, శ్రీ బిందూ, మొదలైనవారితో ఒక కార్యాచరణ సమితి ఏర్పడి రాష్ట్రంలో పెద్దయెత్తున పోరాటం లేవదీయటం జరిగింది. 1948 లో భారత ప్రభుత్వ పోలీసుచర్యతో 250 సంవత్సరాల నైజాం ఆసఫ్‌జాహీవంశపు నిరంకుశ పరిపాలనకు స్వస్తి చెప్పబడి కోటిన్నర రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం లభించటం మనం చూసిన విషయమే. అయినా నిజాంనవాబు భారతరాజ్యాంగాన్ని అనుసరించి అప్పుడు ఐదారేళ్ళు నవాబు (నామకః) రాజప్రముఖ్ గా ఈ 5 సంవత్సరాలనుంచీవున్నాడు. కాని ఈనాటితో ఈరాజప్రముఖ్ గిరికి స్వస్తి జరగటమేకాక అనేక సంవత్సరాలనుంచి సామ్రాజ్యాధిపతులు, నిరంకుశ పరిపాలకులు ఏర్పరచిన కృత్రిమ సరిహద్దులు కుడిచిపెట్టుకపోయి కోటిమంది తెలుగు ప్రజలు తమతోటి రెండుకోట్లమంది సోదరులతో చేరిపోవటం గొప్పవిశేషం. "మూడుకోట్లుల నొక్కటే ముడిబిగించి పాడినాత మహాంధ్ర సౌభాగ్యగీతి" అన్న తెలుగు మహాకవి వాక్యాలు ఈనాటికి నిజం అవుతున్నందుకు ప్రతి ఆంధ్రుడు గర్వపడటం నిస్సందేహం.

విభజింపబడుతోన్న హైదరాబాదులో తెలంగాణా వైశాల్యం 43,252 చదరపుమైళ్లు, హైదరాబాదు సికింద్రాబాదు నగరాలుకాక, 9 జిల్లాలు, క్రొత్తగా కలుపబడ్డ తెలుగు తాలూకాలు ఆలంపూర్, గద్వాల, కొడంగల్లు, తాండూరు, జహీరాబాదు, నారాయణఖేడ్ మొదలైన వాటితోకలిసి జనాభా 1 కోటి 7 లక్షలు. యిందులో తెలుగు మాతృభాష గలవారు 80 లక్షలకుపైగా వుంటారు. నాలుగు వందల సంవత్సరాలక్రింద కాలప్రభావంవల్ల వేరుపడ్డ తెలుగుజాతి మళ్ళీ ఏకరాష్ట్రంగా నెలకొల్పబడుతోన్న ఈ శుభతరుణం ఆంధ్ర ప్రజలకు చిరస్మరణీయం, ఆంధ్రజాతి పర్వదినం. ఒక మహాకవి [illegible] మహోజ్జ్వలమైనది. [illegible] తెలుగు లక్ష్మీ పాదాలకు [illegible] "[illegible]" అన్నాడు. [illegible] కార్యరూపం ధరిస్తున్నది—.

— —


## అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్ పౌడర్ & స్నో



గగన కుసుమమువంటి ఈ అపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్సువారి సుదీర్ఘ పరిశోధనా ఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్సు వల్ల పరిశుద్ధద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటి ఉపయోగం వల్ల మీ సౌందర్యము ముఖవర్చస్సు ఇనుమడింపజేయును. ఉపయోగించిన అతిస్వల్పకాలంలోనే వీటి గుణములు మీరు గమనింతగలరు. నేడే ఉపయోగించుడు.

విజయా కెమికల్స్—మద్రాసు

# ★ నైజాం నవాబు ★

[4 పేజీ తరవ]

హార్డింజి ప్రభువును సన్మానించు సందర్భమున మాట్లాడుచూ "కష్టించి పనిచేయడం నాకెంతో ప్రీతి. ప్రభుత్వ వ్యవహారాలను స్వయంగా చూడడం ద్వారా నా ప్రజల సంక్షేమం, సౌభాగ్యం సమకూర్చడం నాకు గొప్ప సంతోషం" అన్నారు నైజాము.

సాధారణంగా రాజులు వేసవికాలమున పర్వతములమీదకు విహారం వెళ్ళుటవంటి సాంప్రదాయసిద్ధమైన భోగములను సౌఖ్యములను విడనాడి, రాత్రింబవళ్ళు ప్రభుత్వ వ్యవహార శైల్యను చూచుటలోనే, నైజాం నిమగ్నుడై యుండెడివాడు. తనతల్లి స్మారక చిహ్నంగా నిర్మించబడిన అజాఖ్వానా వద్దకు తన చిన్న బిడ్డలను వెంటబెట్టుకొని సాయం సమయమున కారులో వెళ్ళడమే – నైజాం విశ్రాంతి సమయం. రాజనగరుకు తిరిగివెళ్ళేలోగా, అక్కడాయన ప్రార్థనలు సల్పుచుండును.

## నిరాడంబరుడు

నైజాం ఎంత నిష్కపటియో, అంతనిరాడంబరుడు. ఆయన, నిరాడంబరతను ప్రేమించినంతగా మరెవ్వరూ వుండరంటే అతిశయోక్తి కాజాలదు. 1937లో తన రాజ్యపాలన రజతోత్సవం జరుపుతున్న సందర్భంలో వసూలైన నిధులను, శాశ్వత ప్రయోజనంగల ప్రజా సంస్థల నిర్మాణమునకు ఖర్చు చేయవలసినదిగా వుత్తరువుచేశాడు. సాంప్రదాయ సిద్ధమైన ఏనుగ అంబారీ ఉత్సవము, బాణసంచా కాల్పులు, తదితర వైభవము, ఆడంబరములను మానివేశాడు. ప్రజల విజ్ఞాపనములు స్వీకరించి, వారి కష్టసుఖాలను, తనపట్లవారి కృతజ్ఞతా ప్రకటలను విని సంతోషించాడు. తనరజతోత్సవ సందర్భపునాటి ఒకవిజ్ఞాపనమునకు సమాధానంగా "నా ప్రియమైన ప్రజల సౌభాగ్య సాధనకు నా జీవితాన్ని అంకితం చేశాను. ప్రజలసేవకుడుగావుండుట గర్వ కారణమేకాదు, నా కదొక ఘనతకూడా" నని నైజాముచెప్పడం, వారి నిష్కపట్య నిరాడంబరజీవితానికి ప్రబలతార్కాణమేకదా!

## మృదుల హృదయం

నైజాము ఎంత మనోనిశ్చలత, పట్టుదల గలవాడో, అంతకంటెమించి మృదుల హృదయం కలవాడు. నోరువాయిలేని జంతువుల పట్లగూడ అత్యంత శ్రద్ధాళువు. ఇటీవల కొన్నిఏండ్లక్రితం ఒకనాడు తన సాయంసమయపు మోటారుకారు విహారసందర్భంలో ఒక గొర్రెపిల్ల తన కారుక్రింద పడగా, తన కారును, తనవెంటవచ్చు కారుల సముదాయమును ఆపి, ఆ గొర్రెపిల్లను కారులో వేసుకొని, రాజనగరుకు గొంపోయి, ఆస్థాన వెటిర్నరీ సర్జనుచే చికిత్సచేయించాడు. ఆ గొర్రెపిల్ల కోలుకొనినపిమ్మట దాని యజమాని ఎవరైనదీ విచారణచేయించి, విఫలుడయి, ఆ గొర్రెపిల్లకు తానే గార్డియనునని నైజామే స్వయంగా ప్రకటించుకొని, దానిని అత్యంత ప్రేమతోపెంచి, అది చనిపోవు నంతవరకు దాని క్షేమసమాచారం చూచుచుండెడివాడట.

ఒకనాడు మతసంబంధమైన ఉత్సవానికి, నైజాము కారులో వెళ్లుచుండగా ఒక ఘాతకుడు నైజాముపై చేతిబాంబువిసరి, ఆయన ప్రాణానికి ఎసరుపెట్టగా, అక్కడ చేరిన కోపోద్రిక్తులైన జనసమూహం ఆ ఘాతకుని అక్కడికక్కడే పట్టుకొని, చంపబోతుండగా, ఆ ఘాతకుని చంపవద్దని ప్రజలను మందలించి అతనిని ప్రజల కోపాగ్ని నుండి నైజాము తప్పించాడు. తర్వాత అతనిని పోలీసులు పట్టుకున్నారు. నైజాము ఆ ఘాతకుని చర్యను గురించి కించిత్ ఆందోళన చెందలేదు సరికదా, యథావిధి తన కార్యక్రమాన్ని కొనసాగించాడు. తప్పుచేసినవారినికూడ మన్నించడమనేది, వారి వంశ సాంప్రదాయముగా ప్రజలు చెప్పుకొనెదరు. వారి తండ్రిగూడా, వేలఖరీదుచేసే నగలను ఒకడు దొంగిలించగా వానిని పోలీసులు పట్టుకొని వారివద్దకుతీసికొని పోగా, తా నానగలను అతనికి దానంచేశానని చెప్పి, అతడమాయకుడని, దొంగ కాదని విడిపించిన సాదృశ్య సంఘటనగూడా ఒకటి కలదు. ఈసంఘటనలు, నైజాముని మృదుల, దయార్ద్ర హృదయమని రుజువుచేయుచున్నవి.

## మతసహనం

మతారాధనాస్వేచ్ఛ, అందరికీ సమానావకాశాలు, దరిద్ర నారాయణులపట్ల సానుభూతి, హిందూ ముస్లిం పార్సి క్రైస్తవులకు చెందిన జ్ఞాపక చిహ్నములను భద్రపరచాలని నైజాము అనేకసార్లు నొక్కి వక్కాణించియున్నట్లు హైదరాబాదు ప్రభుత్వ రికార్డులే చెప్పుచున్నవి. ఎక్లెసియాస్టికల్ డిపార్టుమెంటు నొకదానిని స్థాపించి, దానిద్వారా రొక్కంగాను జాగీర్లరూపాన వేలకొలది మత సంస్థలకు పెద్దపెద్ద గ్రాంట్లను నైజాం మంజూరు చేయుచుండెను. ఈ గ్రాంట్లను పొందుచున్న సంస్థలలో మసీదులేకాక, దేవాలయములు, చర్చిలు అనేకంగలవు. ప్రభుత్వ విరాళాలనుపొందుచూ, హిందువుల యాజమాన్యం గల ముస్లింసంస్థలు-మసీదులు, గోరీలు ఎన్నో గ్రామాలలో వుండుట ఆశ్చర్యకరమైన విషయం.

ఈసందర్భంలో ప్రత్యేకంగా చెప్పతగిన విశేషమొకటుంది. నైజాముకు మతసహనమనేది లేకపోతే, అజంతాచిత్రముల శిల్ప సంపద ఏనాడో మట్టిపాలయ్యేది. మనప్రాచీన కళా శిల్పసంపదలు, వాస్తుశాస్త్రము నశించి పోయివుండేవి. దాదాపు 30 లక్షల రూపాయలు ఖర్చుచేసి ఇటలీనిపుణులను నియమించి వారిచేత అజంతా చిత్రములకన్నింటికి తిరుగా రంగువేయించింది నైజాముప్రభుత్వం. గోదావరి గట్టునవున్న, తన సంస్థానమునకు సంబంధంలేని, ఆంధ్రప్రాంతమునగల, భద్రాచల శ్రీరామాలయమునకు కూడ నైజాము ఏటా రు. 20 వేలు ఉచిత విరాళమొసంగుచున్నాడు. వీటన్నింటినిబట్టి, నైజాముయొక్క మతసహన మెట్టిదో సుబోధకం కాగలదు.

## దానపరుడు

నైజాము ఐశ్వర్యంగురించి విశేషంగా చెప్పనక్కరలేదు. ఆయన దానపరత దేశ పరిహద్దులను దాటిపోయింది. మంచి కార్యాలన్నింటికీ, నైజాం ఉదారంగా దానమిస్తుంటాడు. బ్రిటిష్ వారి యుద్ధనిర్వహణకు కోట్లకొలదిధనం నైజాం అప్పుఇచ్చియున్నాడు. అందువల్లనే, ఆయనకు "బ్రిటిష్ ప్రభుత్వ విశ్వసనీయ మిత్రుడు" అనే బిరుదంకలదు. బ్రిటిష్‌సామ్రాజ్య దేశాలలో ఎక్కడకెళ్ళినా, వారి ఆగమన గౌరవచిహ్నంగా 21 సార్లు తుపాకిగుండ్లు ప్రేల్చేగౌరవం పొందగలిగిన రాజు, నైజాముగారొక్కరే. నైజాం ఉపకారబుద్ధి ఫలితములు, దానపరతలోని అంశములే- మూడుకోట్లుఖర్చుతో కట్టబడిన సుందర భవనములలో అలరారు ఉస్మానియా యూనివర్శిటీ, అజంతా కళాశిల్పశోభనాలయమైన సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్స్, సర్వాంగ శోభితమైన ఉస్మానియా జనరల్ హాస్పిటల్, నిజాం సాగర్ వంటి ప్రాజెక్టులు, తదితర సేవసదనాలెన్నో.

## సాంసారిక జీవితం

నైజాము సాంసారికజీవితంగూడ చాల విచిత్రంగావుంటుంది. నిజాం వంశీయులలో ఒకతెగ ప్రభువుకుమార్తె దూల్హన్‌పాషా బేగంను వివాహం చేసుకున్నాడు. ఆమెకు ముగ్గురు సంతతికలిగెను. ఆయన నల్గురుభార్యలను వివాహంచేసుకున్నాడు. ఆగాఖాన్ మేనకోడలు అందులో ఒకర్తె.

## సుపరిపాలకుడు

నైజాము తన 25 ఏటనే పరిపాలనాదక్షునిగా ప్రఖ్యాతిగాంచెను. సర్ జార్జి వాకర్ వంటి ఆర్థికశాస్త్ర ప్రవీణుల, సర్ అక్బర్ హైదరీ, సర్ మీర్జా యిస్మాయిల్ వంటి పరిపాలనా దక్షుల సలహాలతో, చక్కని ఆర్థిక విధానాన్ని రూపొందించి, అనేక అభివృద్ధిపథకములను ప్రారంభించెను. 9 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ను రూపొందించెను. యుద్ధకాలంలోను, శాంతి కాలంలోను ఎప్పుడూ నైజాముపాలనలో మిగులుబడ్జెట్ వుండుట గొప్పవిశేషం. అన్ని రంగాలలోను తన సంస్థానానికి సౌభాగ్యం సమకూర్చుటకు నైజాం విశేషంగా కృషి చేశాడు. విద్యబాగావ్యాపించింది. సంస్థానం ఆర్థికంగా అభివృద్ధి అయింది. వాణిజ్యం, పరిశ్రమలకు ప్రోత్సాహం లభించింది. ఆరోగ్య సదుపాయము లేర్పరచబడినవి. రోడ్డులు తదితర రాకపోకల అభివృద్ధిగాంచబడినవి.

ఇవన్నీ, నైజాము నిర్మాణశక్తి సామర్థ్య ఫలితములంటే అతిశయోక్తి యేమీకాదు.


పెరాలిసిస్ క్యూర్

* * * *

పడిపోయిన కాళ్ళు-చేతులను బాగుపర్చును.
క్షయించిన అవయములను చక్కజేయును.
వాతములనెల్ల ధ్వంసమొనర్చును.
త్రక్షణమే గుణము నిచ్చును.
ముఖ్యమగు ఔషధమని మన్నిక పొందినది,
నయమొనర్చగలదిది యొక్కటే.
కుదరని వ్యాధుల సైతము కుదర్చగలదు.

డాక్టరు బొమ్మా జితేంద్ర,
పక్షవాత స్పెషలిస్టు.
సంతపేట — నెల్లూరు.





JAVANMULL'S
For Everything in Jewellery
Phone 59

మా అభిమానులు - కొతాదారులు
నూతన సంవత్సర దీపావళి అభినందనలతో పాటు, ఆంధ్రుల కానందదాయకమైన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ అభినందనలు కూడా గైకొనండి

తరతరాల సౌందర్యం....
* * * * * *
సౌందర్యాభివృద్ధి భారతస్త్రీల కెప్పుడూ ఒక లలితకళగా వుంటూవచ్చింది. వారెప్పుడు అనేక వస్త్రాలు గా అందమును పెంపొందించుటకు ఆభరణములే అమూల్య సాధనమని గుర్తించారు — అందుల కనుగుణముగ నవీన పద్ధతులతో నిపుణులైన పనివారిచేత నూతన డిజైనులను తయారు చేయించుటే మా ప్రత్యేకత.

గత ఇరువది సంవత్సరములుగా మీకు విశ్వాస పూరితమైన అమోఘసేవ చేయుచున్న వ్యాపార సంస్థ—

## ఆంధ్రప్రదేశ్ అవతరణ

శుభసమయమున అభివందనములు



యీ మహోత్సవ సమయమున మనందరకు శాంతి - సుహృద్భావములు కలుగుగాక!

**రాయపరపు శంకరయ్య అండ్ సన్సు**

(Experts in Silks)

ట్రంకురోడ్డు ::: నెల్లూరు



## ఆంధ్రప్రదేశ అవతరణ పర్వదినమున

మా అభిమానులకు – మిత్రులకు అభినందనలు

* * * * * *

**మారడుగు పెంచలయ్య అండ్ బ్రదర్సు**

(ఇనుము . ఆన్ బెస్టాస్ వ్యాపారులు)

సంతపేట (టెలిఫోన్ : 75) నెల్లూరు







# సందేశము

## శ్రీ అగస్త్యరాజు వేంకటసుబ్బయ్య

[ నెల్లూరు వర్తమాన కవులలో పేరుపొందిన శిరస్తదారు గానున్న శ్రీ కొలపల నారాయణ రావుగారొకరు. వీరు అభినవతిక్కన, కీర్తిశేషులు శ్రీ దువ్వూరి సుబ్రహ్మణ్యశర్మగారి శిష్యులు. ఆబాలకవితాలోలురైన వీరి లేఖినినుండి శేటివలలూరుబుసంహారము, మేఘసందేశము, వేంకటేశ సుప్రభాతము, భగవద్గీత (సంస్కృతశ్లోకముల ఆంధ్రీకరణము), కుమతీశతకము, కథామంజరి (గద్యరచన) మున్నగు గ్రంథములు వెలువడినవి. శ్రీ నారాయణ రావుగారికి శ్రీ అగస్త్యరాజు వేంకటసుబ్బయ్య గారు పంపిన ప్రశంసాపద్యములను దిగువ నిచ్చుచున్నాము. —సం. జ. రై.]

పరిపరిపామసంస్థిత వ
సంతపవనాగమనిష్టఁజేసి సుం
దరసుకుమారసూనవసు
దాయుగళీస్మకరందపానలం
ఘరిమ్మసురావసమ్మతిత
పాంథజనంబగు పుష్పవాటి యా
కరణిఁదలిర్చి హ్లాదమిడెఁ;
గావ్యము కీర్తిక్కవితాస్వరూపమై.

“పద్యమునందుఁజోరె రస
భావము లప్పుడిలన్ రచింపఁగా
గద్యమునందుఁగా”దని యొ
కానొకవాడు నరిత్రిసిల్య నీ
గద్యము రానిఁ జోనడఁజేఁ
గా! కవిపండిత తార్కికాళికిన్
హృద్యతగూర్చ మంటాలకవి!
యిటు మేఘము దిద్దనేయుటన్.

కవితానిర్మల వాఃప్రపూరిత ధవ
ళ్యాకాశక్తి గర్భంబులో
న వినిషిప్తములైన రత్నములఁగా
నట్ కళ్యమేఁ విశ్వసం
స్తవనీయుల్ గణకప్రవీణులు ప్రమ్య
ద్ధస్తావ మర్త్యల్పమే?
వివరింపన్, సుకుమార భావరసరా
డ్వైద్యచ్ఛిరోభూషణా!

మధుమాసవికసితమాధవీ సుమగళ
త్సారసంకీర్ణ సుశబ్దచయము,
శబ్దరత్నాంచిత సారస్వతపయోధి
భంగోపమస్ఫురద్భావచయము,
భావితాశ్రోతృ సంబంధార్థవిన్యాస
భాసితపరస సమాసచయము,
బటిలసమాససంసక్తముక్తావల
గ్రథితమ్ములౌ నలంకారచయము,

గలుగు గసవారితాంధ్రిమేఘమ్ము కవుల
చిత్తములరింప ముక్తసంపత్తినింప
సారకేదారవిస్తార సస్యతతికి
జీవములనింప నరసేంద్ర శిఖరమెక్కె.

పలుపలుకులఁ గప్పురంపుఁ బలుకు లాని
వ్యమలతేయు కోర మపృణాపకీడుకొంటు
విరియఁబలుకుమ పూని విశేషముల
మనముల హారింపఁజేసె మీ సామాన్యకవికి?

### ఆనందోపహారము

ద్విపద: కలి పృఱంచుచున్న కమ్మలగులఁ
గలిగిన మనముల కలకలింగ
లలితలతాంత మరందబిందువుల
భావమ్ము వలరించి పల్లవన్మూర్తి
పలుకులనింపి యింపలరింగఁ దీర్చి
ధీరాత్రిహృదయంబు పరవశమంద
కవికోకిలలు మెచ్చి గానమ్ము సేయఁ
గల వేంకటేశు మేల్కొలుపు గీతికల
కమ్మని రైతులోఁ గలిపి పాడితివి
దట్టమౌ పాపసంతమసంబు విరియ
మానవాళికి దివ్యమార్గంబు తోఁప
శేషాద్రిశేఖర శ్రీవిభు కరుణ
సుప్రభాతంబయి తోఁచెల్లునట్లు
ఇంతకంటెను యున్నె మింకేమిగలదు?
కవితకు సఫలత గల్పించినావు
జన్మకు ధన్యత సమకూర్చినావు
ప్రతిభ భాసింప నారాయణరావు
రేమొసంగెదనయ్య యింతకుమీరు?
అర్థమ్ము గొనుట మీయందు లేదునికి
అర్థప్రసక్తియే కలవదవట్టి
పద్దెమ్ములను వ్రాసి పంపితిః దీని
కధ్యంతరంబుండదని మది నెంచి
కవితావమత్కృతి గాఁ గాకున్నఁ
బుష్టిని తుష్టినిఁ బొసఁగింపకాని
నన్నుగానందోపహారమ్ము గొనుము.

ఎందరో సత్కవీశ్వరులె
యింతకుమున్నె శ్రీయ కావ్యల
క్ష్మిం దిలకించి రూపగుణ
శీలము నెంచి నుతించినారు నా
కందలుకన్న నెక్కుడుగ
వ్రాయఁగఁజాలమిఁ గేని నేను మీ
గ్రంథములం బఠించియును
వ్రాయఁగనైతి క్షమింపఁగాదగున్.


## ఆంధ్రజాతి జీవితంలో—

## ఆనందించదగిన విషయం.

* * * *

ఆంధ్రజాతిపరిపూర్ణమైన స్వాతంత్ర్యమును నేడుపొందినది. ఇదే ఆంధ్రులకు పండుగదినము. మీ ఆనందమును ప్రకటించండి.

హైదరాబాద్ హల్వా సేరు 1-0-0

ఔరంగాబాద్ బూందీ ,, 1-0-0

* * * *

**శ్రీ రమణ నేతిమిఠాయి స్టాల్**

ట్రంకురోడ్డు : . : నెల్లూరు.

# క్రొత్త మంత్రివర్గానికి సూచనలు

—శ్రీ రావిపాటి మహానంద

నవంబరు 1 తేదీ అధికారముల్లోకి శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్షతన రాబోవు నూతన మంత్రివర్గాన్ని అభినందించుచున్నాను. యీ క్రొత్తప్రభుత్వంపై సామాన్య ప్రజానీకము గంపెడు ఆశలు పెట్టుకొని, నవీనసంస్కరణలకు ఎదురు చూస్తున్నారు. లోగడ శ్రీ సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగావుండగా ఇచ్చిన ఉపన్యాసాలు, ప్రజలకు చెప్పినమాటలను ఆచరణలోకి తెస్తారని హెచ్చుమంది ప్రజలు విశ్వసించినారు.

ఆంధ్రదేశము ముఖ్యంగా వ్యవసాయిక దేశము. వ్యవసాయ సంస్కరణలు వెంటనే అమలు జరగాలి. గ్రామాలు అంటిపెట్టుకొని, వ్యవసాయమే ప్రధానవృత్తిగా గలిగిన లక్షలాది రైతాంగమునకు మేలుకలుగువిధంగా యీ సంస్కరణలు వుండాలి. వీటితోపాటు గ్రామాలప్రజలు బస్తీలకెగబ్రాకుటకు, పంచవర్ష ప్రణాళికలో సూచించినమాదిరి వ్యవసాయ వరుమానానికి ఒకహద్దు ఏర్పరచి, ఆదాయ లాభానికి హద్దుఏర్పరచక, వ్యత్యాసం చూపువిధంగాగాక, వ్యవసాయం లాభసాటిగా వుండునట్లుగా ధాన్యంధరల నిర్ణయము, పంటలభీమా, పశువుల భీమావసతులు, పరపతి సౌకర్యాలు రైతాంగానికి కలిగించాలి. యీ సందర్భములో కుమారప్పకమిటీ సిఫారసులు, సుబ్రహ్మణ్యం కమిటీరిపోర్టు సూచనల గమనించాలి. ప్రకాశంగారి హయాంలో వేసిన సుబ్బారావు కమిటీ రిపోర్టు ఏమాత్రం యిప్పటి కాలానుగుణ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానుగుణ్యంగా లేదు.

ఇక యిటీవల ప్యాసుచేయబడిన యినాం రద్దుబిల్లు ఇనాం రైతులకు మేలుచేయకపోగా కీడుకల్గించినది. నష్టపరిహారం హెచ్చు భరించవలసి వస్తుందనే నెపముతో చిన్నరైతులపై ఆధారం వేయుట అన్యాయం. ఎన్నాళ్ల నుండో సెక్షను 3 (2)డి. ని మార్పుచేయమని ఆందోళన జరుగుతుంటే సమస్య తెలియని రెవెన్యూమంత్రి చంద్రమౌళిగారిని చిచ్చుకొట్టి కళావారు చాణక్యంతో తాను లోగడ యిచ్చిన హామీలుకూడా త్రోసిపుచ్చి ఇప్పటి శాసనంతెచ్చి యినాం రైతుల నెత్తిపై బండ వేశాడు. వెంటనే యీ శాసనం లక్షలాదిగా వున్న ఇనాం రైతుల కోర్కెల కనుగుణ్యంగా సవరణ కావాలి.

స్వాధీనంకాబడిన జమీందారీప్రాంతాలలోని అనాధీనంలలో యిప్పటికీ కంచె పుల్లరులని వసూలు చేయుచున్నారు. రైత్వారీ ప్రాంతాల్లో సాముదాయిక బంజరులలో పశువుల వుచితంగా మేపుకొనుహక్కు ఆనాటి నుండివున్నది. పైగా జమీందారీప్రాంతాల్లో యీ కంచెలను ప్రదేశాలు పూర్తిగా యితరుల స్వాధీనంలోకి పోయినా, ఏ కొండలలో కోనలలో, వాగులలోతప్ప యితర ప్రదేశాలు ఖాళీగా లేకపోయినా యీ పుల్లరి బాధ తప్పుటలేదు. పైపెచ్చు కొన్ని గ్రామాల్లో ఆటు ఫారెస్టువారికి యిటు కంచె యిజారాదారుకు ఒకే పశువుకు పుల్లరి చెల్లించవలసి వస్తున్నది. ఇక రిజర్వు ఫారెస్టులైనటువంటి గ్రామాలసాపుకుతోటి ప్రజలు కింతో బాధలు కలిగించుచున్నారు. యీ విషయంలో శ్రీ పిడతల రెడ్డిగారు మంత్రిగా వుండగా స్వాధీన శాసనసభ్యుడు, ఫారెస్టు శాఖాధికారికి ఆహ్వానించి గ్రామాలకు దీటి యీ రైతుల పక్షపాతంగా ప్రజలకనుగుణంగా వెంటనే చేయుంచాలని ఆ శ్వాసించారు గనుక కంచె [illegible]

టనే యివ్వాలి. జాతీయ విస్తరణ ప్రణాళికలు అమలు జరుగు ప్రాంతాల్లో కాకుండా యితర వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజావసర పనులుసాగించుకొనుటకు లోకలు దేవలపుమెంటుస్కీమును కొనసాగిస్తూ హెచ్చుమొత్తాలు కేటాయించి ప్రతి గ్రామానికి కొకపనివుండు వసతులుకలిగించాలి.

నెల్లూరు, గుంటూరుజిల్లాల మెట్టప్రాంతాలకు భిక్షకె ట్టు నాగార్జునసాగరు కుడికాల్వకొల్లలు ఖోస్లాసూచనల కనుగుణ్యంగా వుంటూ హెచ్చుప్రాంతము సాగుక్రిందకు వచ్చునట్లుచేయాలి. లోగడ యీ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రభుత్వం సరిగా వ్యవహరించలేదనే భావం ప్రజల్లో వున్నది. యిప్పుడది తొలగించి కరువుకాటకాలతో కృశించిపోయే మార్కాపురం, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరువగైరా తాలూకాలకు హెచ్చు లాభము కల్గునట్లుగా యీ కాల్వమార్గము వుంటూ 24400 క్యూసెక్కులనిరు యీ కాల్వ ద్వారా ప్రవహించునట్లు చేయాలి. నెల్లూరు జిల్లా దక్షిణతాలూకాల అవసరాల తీర్చుటకు సోమశిల స్కీమును ఢిల్లీప్రభుత్వంచే ఆమోదింప చేయించాలి. తగ్గజీతాలుపొందు నౌకర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, జవానులు వగైరాలు తమకింతో మేలుకలుగునని ఆశించివున్నారు. వీరికి జీతాల పెంపకము, బత్తాల హెచ్చుచేయుట జరిగి వారికి కొంత సహాయం జరుగనిచో వారల అసంతృప్తికి మేరవుండదు.

యిలాంటివే ఎన్నో సమస్యలువున్నవి. ప్రజలు ఆశించిన విధంగా నూతన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు తాను లోగడచెప్పిన, చేసిన ప్రచారాన్ని ఒకసారి జ్ఞాపకంచేసుకొని పథకాన్ని వేసుకొని వెంటవెంటనే ప్రజానుకూల శాసనాలు తేవాలని ఆశించుచున్నాను.

---

# ~~ సావిత్రి ~~

శ్రీ కొలకుల నారాయణరావు

బి. ఏ., బి. యల్., యఫ్. ఆర్. ఈ. యస్. (లండను)

ఘనుఁడు సాళ్వావనినాథు తనయుకాదు,
సత్యవంతుని ముద్దుల సతియుఁగాదు,
ధవుని బ్రతికింపఁగ యమధర్మరాజు
వెంటనేగిన నాఁటి సావిత్రికాదు!

* * * *

సర్వసామాన్యమైన భాస్కరపురాన
చిన్నయింటిలోఁ బుట్టిన చెలువయామె;
సంజకెంజాయలం దేఁచు చంద్రరేఖ,
మినిమిముబ్బులపైఁ బర్వి మించుఁదీప.

అగ్గు రుదయించి నానాఁటి కాఁడుపిల్ల
లోగృహంబున- అనియెంచి యమ్మలక్క
'లేమిబిడి'యని చింతించి రింఛుకంత,
పురిటిలోనున్న పసికందు మోముగాంచి.

చాలుఁజాలును బుత్రికల్ చాలుచాలు
చాలు సావిత్రి! సిరితఁ జాలుదాలు
వనుచు నమ్మమ్మ దేవుని కర్థిగోలిచి,
మనుమరాలిని సావిత్రి యనుచుఁబిలిచె.

బిడ్డ యల్లారుముద్దుగాఁ బెరిగె నింట
ప్రకృతి రామణీయకములు పరిఢవిల్ల,
ముగ్ధ యౌవనవల్లికాపుంజమందు
పూర్వదోహదపుష్పముల్ స్ఫుటములయ్యె.

మ్రోఁకులను దూఁగుటుయ్యాల
మరలమరల

ఊఁగు క్రొన్ననఁ బసికందు లోకటమెచ్చు
లలిత సౌగంధ్యమెనయు గులాబిపూలు
కోయకే వానియందంపుఁ గులుకుఁబొగడు.

అభ్రగంగాలహరి నోలలాడునట్టి
శశిమరాళంబు దిలకించి సంతసిల్లు,
చదలుపందిటవెల్గు నక్షత్రసమితి
కాంతులనుజిమ్ము రసగుండ్లుగాఁ దలంచు

ఘోరసంసారవారాశి కూలమందు
సన్నిహితముగ సౌఖ్యసస్యములపెంపు
సొంపు గులికించు వాంఛ యా
సుదతికొండు

కలఁక మదిఁగూర్చె; నదియేమి కారణంబొ!

కాని సంస్కృతివార్ధిగర్భమందు
ఆమలశీలఖాండమునఁ బ్రేమామృతంబు
గలదటంచు నిరూపించు క్షేత్రమొండు
అతివ మృదులమధురహృద
యంబు గలఁచె.

స్వర్గమును నరకంబుగానల్పు మనము,
నరకమును స్వర్గమట్టులఁ గఱపుమనము
హృదయపరివర్తనమె దేనికేని మూల
మంచు నెంచెను మదినిఁ
గ్రమ్మించుఁబోఁడి.

ఇట్టి ప్రత్యాశకుం దోడువెట్టు మగఁడు
వెదకి సంతరించుట యొక్క పెద్దచిక్కు.
వికల బుద్ధిని స్వర్ణతౌలికల మాఁగు
సార్వభౌముండునిప్ర్పయోజకుఁడుగాఁదె!

లోకమును వీడి చిత్రవిలోకనములఁ
గుకి నింపంగ నింటింట బికిమెత్తి
దేవదేవుని నతముఁ బ్రార్థించునట్టి
యోగివర్యుఁడైనను నిష్ప్రయోజకుఁడు!

చిత్తచాపల్యమునఁ జూచు చిత్రములను
బటములందుచిత్రించి యుత్కటప్రబిచ్చి
వాని కణికంబులో సర్దుబాటు చేయు
చిత్రకారుఁడు దండుగ చేరి చూడ.

విరియఁబూచిన చెంగల్వ విరులమధ్య
కమ్మ తేనియలానెడు గండుఁదేటి,
పిల్లమబ్బులఁగని పురి విప్పియాడు
వనమయూరుఁడు, కవికుమారుని వరించె

* * * *

పండువెన్నెల కౌఁగిటం బరిఢవిల్లు
సాంద్రనీహారకరుఁడు కవీంద్రుఁడౌకఁడె;
హృదయ మాతని కర్పింప నెంచె సుదతి
మంచిదో చెడ్డదో విచారించుఁడయ్య.

---


## గూడూరులో
## టి. వి. యస్. లారీ
## బుకింగ్ ఆఫీసు

6-10-56 తేదిన గాన్లైన్లు మిగులు బుకు ప్రారంభం చేయబడినది అన్ని కొల్లబ పార్సెల్లు బుక్ చేయబడుచున్నవి. మీ క్షేత్రం బెజవాడవరకు - దక్షిణం అన్ని ప్రాంతా లకు సార్సెల్సు తీసికొనబడును.

వాగ్ను బుబరీ,

మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ కిర్మాని



## శుభవార్త

★★★

సంవత్సరముల కొలదిగా వైద్యములు చేసి విరాశ చెందినట్టి ఉన్మాదము, హిస్టీరియా, రక్తపు పోటు (బ్లడ్ ప్రెషర్) గుండె, చర్మము, మూత్ర వ్యాధులు, స్త్రీల గర్భాశయ వ్యాధులు నివారణకు సంప్రదించండి

శ్రీ సుభాస్

## హోమియోవైద్యమ్

డాక్టర్ కె. బి. లింగమ్

సుబేదారుపేటరోడ్డు–నెల్లూరు


## నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 240 of 50 E. P. 63 of 56.

The Premier Bank of India Ltd., Branch Nellore —వాది.

కాళహస్త్రి రామనాధం —ప్రతివాది.

వాదితరపు బి-షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరుటౌను కస్తూరిదేవినగర్‌లో వార్డు నె 16 గు, డోర్ నె 496/2 రు గల కాళహస్త్రి రామనాధం తాలూకు యిల్లు—ఖాళీస్థలమును హద్దులు:- [తూ-ర్పు] రాజవీధి [ద] మనుభూను కోదండరామిరెడ్డి స్థలము [ప] మల్లవరపు శ్రీనివాసరావు స్థలము. యీ హద్దులలోని 32 అంకణములు కట్టుబడి గల మిద్దెయిల్లున్నూ, సదరు యింటికి చుట్టువుండు యిటుకరాతి ప్రహరి గోడలున్నూ, మోటారుషెడ్డు 4 అంకణములున్నూ, యింటికి సంబంధించిన కావిస్నీ, సదరు యింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అలమారలు, పైకప్పసామానులు, అనుగస్థలం షుమారు 100 అంకణములు ఖాళీస్థలమున్నూ, యిందుకు సంబంధించిన యీజమెంటు హక్కు భాగ్యతలున్నూ Subject to mortgage Grant in B Schedule షర్కారుపాటు రూ. 5000/- లు.

Details of arrars of Tax

| | | |
|---|---|---|
| 1951—52 | I | 27—7—6 |
| 1951—52 | II | 215—8—0 |
| 1952—53 | I | 215—8—0 |
| 1952—53 | II | 215—8—0 |
| 1953—54 | I | 215—8—0 |
| | | 919—7—6 |
| 53—54 | II | 215—8—0 |
| 54—55 | I | 215—8—0 |
| 56—57 | I | 215—8—0 |
| | | 1508—8—0 |

(1) 16—3—46 Vol., 44 S. P. 14 P. నె 708/46 రు నెల్లూరు కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీకి కాళహస్త్రి రామనాధం వ్రాసి ఇచ్చిన రూ. 6000/- లకు సెక్యూరిటీ వడ్డితో ఆడమానంనిల్వలోయున్నదని తెలియుచున్నది.

(2) 24—5—48 Vol. 467 P. 307 నె 1253/48 రు రూ. 20,000/- లకు నెల 1.కి 100.కి రు. 0-8-0 లు వడ్డితో [illegible] కాళహస్త్రి [illegible] వ్రాసియిచ్చిన ఆడమానము - నిల్వలో యున్నదని తెలియుచున్నది. [illegible]

[illegible] 12-11-56 తేది [illegible]

—[illegible]

# నూతన సంవత్సరం దీపావళి సందర్భమున




* * * *

గత సంవత్సరమంతా మాకు ప్రోత్సాహ మిచ్చిన మా
అభిమానులకు – మిత్రులకు నూతన వత్సర
దీపావళి శుభోదయవేళ

పదివేల అభివందనాలు!

* * *

సరికొత్త మాదిరిలకు – పని నిపుణతకు – వెండి,
బంగారు నమ్మకమునకు మా ప్రత్యేకత.

* * *

మా కోరిక

2—11—56 తేది

రాత్రి మా షాపులో జరుగు లక్ష్మి - సరస్వతి పూజకు
యిదే మా స్వాగతము.

* * *

ఇట్లు

జైన్ జ్యూయలరి

నెల్లూరు

---

దీపావళికి

రంగు రంగుల దీపావళికి
నవ నవ లాడెడు యువదంపతులు
వన్నె వన్నెల సిల్కులగట్టి
అత్త మామల కందముజూపి
చందమామవలె చల్లని చూపుతో
ఒండొరులను వదలకుండగ
కోరుచుందురు

* * *

లక్ష్మీ స్టోర్సు

Specialists in Silks.

చిన్నబజారు .... నెల్లూరు

---

ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో

****** రైతాంగానికి ******

ఆంధ్ర బోన్‌మిల్ ఫెర్టిలైజర్

కంపెనీ (కొడవలూరు) వారి

శుభాభినందనలు

★ ★ ★ ★

మా ఎముకలపొడి - ఎముకలజవ - నాగలి మార్కు
స్పెషల్ మిక్చర్లను వాడి - అధికోత్పత్తి గావించి -
ఆంధ్రప్రదేశ్ భారతదేశ ధాన్యాగారమనే ప్రతిష్ఠను
నిల్పవలెనని కోరుతున్నాము

* * * *

——— మా ఏజంట్లు ———

నెల్లూరు కో-ఆపరేటివ్ హోల్‌సేల్ స్టోర్సు,

వారి అనుబంధ సంస్థలు


Edited, Printed and Publishedby N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170 Thippavajuvari St. Nellore.